REGISTERED No.1118 Post Box No. 212 Telephone No. 2544.

ఆంధ్రపత్రిక

313992

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

సంపుటము ౨౪ Vol. 24

చెన్నపట్టణము 1937-వ సం॥ డిసెంబరునెల 22-వ తేది బుధవారము
(ఈశ్వరనామ సంవత్సరము మార్గశిర మాసము బహుళ పంచమి)
MADRAS WEDNESDAY 22nd DECEMBER 1937

సంచిక ౨౨౦ No. 220

జాగరుకములాలు
దొరుకుచోటు
కె. ఆర్. పురుషోత్తమదాసు,
డైమండ్ మర్చంట్సు, జ్యూయలర్స్,
72, మింటు స్ట్రీటు, మదరాసు.

క్షయారిష్ట లేహ్యము
వాత దగ్గు, కఫము, ఊబ్బసము, అల్సు మొదలగువాటిని ఖండించును. డబ్బి 1 కి రు 1-0-0 వి. పి. 0-7-0. పి. శి. ఏ అండ్ కో,
(8) ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

కొక్కోకము
64 చిత్రపటములతో 280 పేజీలు గల పెద్ద పుస్తకము ధర 1-0-0. పోస్టు ఖర్చులు అ. 8. ఇందులో స్త్రీపురుష కృతార్థ రహస్యములు గలవు. మహాశాస్త్రి & కంపెనీ, 18 వీటు, జి. టి. మదరాసు.

కావలెను.
మంచి కమీషను పద్ధతిపైగాని లేక జీతము మీదగాని లేక రెండిటితోగాని పనిచేయుటకు ఆర్గనైజర్లు, చీఫ్ యేజంట్లు, యేజంట్లు కావలెను.
తమిళ జిల్లాలకు, మద్రాసు 24 సెంట్రల్ స్ట్రీటులో ఫీనిక్స్ ఆస్యూరెన్సుకంపెనీ లిమిటెడ్ సూపరింటెండెంటు పేరనున్నూ మద్రాసు సిటీ, చుట్టుప్రక్కల ప్రదేశములకు మద్రాసు, పేపేరి, 141 నెంబరు పరకువాకం హైరోడ్ అడ్రసుకున్నూ దరఖాస్తులు పంపుకొన్నను.

కావలెను.
ది మైసూర్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్.
హెడ్ ఆఫీసు — బెంగుళూరు
ఆంధ్రదేశమునకు చీఫ్ యేజెంటు వెంటనే కావలెను, బెజవాడలో ఆఫీసు యేర్పాటుచేయబడును. మరియు అన్ని జిల్లా హెడ్ క్వార్టర్సులోను పనిచేయుటకు ఆర్గనైజర్లు కావలెను వ్యాపారానుభవము, పలుకుబడి కలిగినవారు, వ్యాపారము పట్ల పూనీయివ్వగలిగినవారు ఈ దిగువ అడ్రెసునకు దరఖాస్తుల నంపుకొనగలరు.
జనరల్ మేనేజరు
ది మైసూర్ ఇన్సురెన్సు కంపెనీ. లిమిటెడ్.
(క్యాంపు) ది మాడరన్ హిందూహోటల్, 121 చిత్తరంజన్ యావెన్యూ, కలకత్తా

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు
వారి యపూర్వప్రచురణములు
వేమనయోగిని గురించి విశ్వకళాపరిషత్తువారి యాజమాన్యమున జరిగిన యుపన్యాసములు:— రా. ఆనంతకృష్ణ శర్మగారు, మహారాజావారి కళాశాల, మైసూరు. (వెల రూ 0-12-0)
వేమనమహాయోగిని గురించిన పరిశోధనముల ఫలమిందు రచింపబడియున్నది.
తంజావూరి రాజనగరులోని తెనుగు వ్రాతప్రతులవివరణ సహితమగు సూచి - సంపాదకులు: పి. పి. యన్. శాస్త్రిగారు, ప్రొఫెసరు, సంస్కృతము, రాజధాని కళాశాల, మద్రాసు.
తంజావూరి రాజనగరులోని గ్రంథాలయములో మనవారికి తెలియని యపూర్వములగు తెనుగు గ్రంథము లెన్నియేని కలవు. ఇది వానినామముల సూచి పరిశోధకులకు కరముపయోగించును.
ఈ గ్రంథములయొక్క ప్రతులను తదితర ప్రచురణములయొక్క పూర్తి వివరములను కలయుదురు: ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారు గారికి, అని వ్రాయవలెను (8)

సింకోనా సాన్
(గనేరియాకు)
ఇంజక్షనులు పిచ్చికారీలు లేవు
మూడేరోజులలో మరుకు నుండుటపోవును
సనా 15 రు. 2-0-0
పరాశరి
(రిజిస్టర్డు)
స్త్రీలశ్వేతప్రదరకుసుమవ్యాధులకు, ఋతుసూలలకుధివ్యౌషధము.
4 పౌన్సులసీసా రు 1-8-0 8 పౌన్సులసీసా 2-8-0
దుర్గామెడికల్ హాల్,
గాంధీనగరం, బెజవాడ.
మద్రాసు స్టాకిస్టులు:—
ఆల్బర్ట్ అండ్ కో,
కెమిస్టు అండ్ డ్రగిస్టు,
182 హంటురోడ్, మద్రాసు

శ్రీదుర్గా కళామందిరము.
బెజవాడ.
18-12-37 శనివారము
మొదలు
మహాలక్ష్మి స్టుడియోస్ లిమిటెడ్ వారి తెలుగుటాకీ ఫిల్ము
బాలయోగిని
BALAYOGINI
ముఖ్యపాత్రధారులు:
ప్రభాకర్ బి ఏ. ఆరణి సత్యనారాయణ, డా. వి. వి. రావు, కమలకుమారి, జేబి సరోజ, నాగరాజకుమారి, వగైరా.

ఆర్యరసాయనశాల
ముత్యాల
ఆయుర్వేదఔషధములకునిలయము

చంద్ర సీసా 1-కి రు. 2-0-0
స్త్రీల ఎఱ్ఱ, తెల్లకుసుమలు, మట్టుబొక్కి, ఋతుబద్ధము, రజోదోషములు మొదలగు గర్భాశయవ్యాధులనన్నిటిని కుదుర్చును. కేట్లాగుచిత్రం.
శీరపముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

ప్రకటన
20-1-1938 తేదినుండి రేపల్లె బ్రాంచ్ యెక్స్టెన్షన్ నందు గుంటూరుజిల్లాబోర్డు ప్రెసిడెంటు నిచే శవస్థలములను విక్రయింపదలచుచున్నాడు. స్థాట్ల విస్తీర్ణము, ప్లాను వివరములు అమ్మకము నిబంధనలు మున్నగునాటిని యల్. యఫ్. రేపల్లె శేంజి ఆఫీసునందు పనిచేయు గంటలలో అనగా ఉదయం గం 11 ల నుండి సాయంత్రం గం 5 ల వరకు వలయువారు చూచుకొనవచ్చును.
జిల్లాబోర్డు ఆఫీసు గుంటూరు 15-12-1937
(సం) పాతూరి సుబ్బయ్య ప్రెసిడెంటు గుంటూరుజిల్లాబోర్డు

పాణిసుధ
(REGD)
నరములబలహీనము నివారణ
దివ్యామృతము
మూడీకి రు 2-8-0
మహామహోపాధ్యాయ వైద్యరత్న పద్మశ్రీ మదరాసు

సర్వంతకసుమాకరము
అతిమూత్రము, మధుమేహము, తెల్లకుసుమము, జీర్ణసుఖవ్యాధులను, శుక్లనష్టమును, పోగొట్టును. వ్యాధులాగుదితము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
— ఏలూరు. —

అమృతాంజనము
నకలు మందులను చూచి మోసపోకుడు

"మందార మకరంద, మాధుర్యమునఁ దేలు, మధుపంబువోవునే, మదనములకు
నిర్మలమందాకి, నీవీచికలఁ దూఁగు, రాయంచసన్నునెత, రంగిణులకు
లలితకరసాలవ, ల్లవభూదియెచొక్కు, కోయిలనేరునే, కుటజములకుఁ
బూర్ణేందుచంద్రికా, స్ఫురితదకోరక, మరుగునే సాంద్రనీ; హారములకు
నంబుజోదర దివ్యపాదారవింద, చింతనామృతపానవి, శేషమత్త
చిత్తమేరీతి నితరంబు, జేరనేర్చు, విసుతగుణశీలవాటలు, వేయునేల."

లివర్ క్యూర్
బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు
అమోఘమైన ఔషధము
వ్యాధి పూర్తి వివరములను తెలియపరచి
లివర్, స్ప్లీన్ చికిత్స నిపుణులగు
డాక్టర్ జమ్మి వెంకటరమణయ్యగారి
సలహాను పొంది మీ బిడ్డలకు సౌఖ్యమును కలుగజేయుడు.
హెడ్ ఆఫీసు.—మైలాపూరు - మద్రాసు, తంతివిలాసము లివర్ క్యూర్, ఫోన్ నెం 8139

రావల్ వెంకులు
రావల్ టయిల్స్
నేలయందు పరిచినయెడల చలవరాళ్లవలె
ప్రకాశించును
రావల్ టయిల్స్ కంపెనీ.
2 పూనమల్లి హైరోడ్డు పి. టి. మద్రాసు.
ఉత్తరసర్కారులకు ఏజెంటు:-ఆలపాటి రామమూర్తిగారు, బెజవాడ.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్
యిన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
చార్టర్డ్ బ్యాంకు బిల్డింగ్సు, పో. బా. నెం. 182, మద్రాసు.
ప్రెసిడెంటు:—గౌ॥ వి. రామదాసు పంతులుగారు, బి. ఏ. బి. యల్.
ప్రభుత్వయాజమాన్యము, ఆడిటు, రాబడిపన్ను, స్టాంపుడ్యూటీ లేకపోవుట, మితవ్యయముతోగూడిన సమర్థనీయమగు పరిపాలనానిర్వహణము, బాల్యదశలోనున్న ఈ సంస్థయొక్క ఆర్థిక సుస్థిరత్వమునకు తోడ్పడుచున్నవి.
ఈ సొసైటీవారు యావజ్జీవితము పాలసీలకు రు 1000 లకు సాలుకు రు 15/- చొప్పునయున్నూ, యెండోమెంటు పాలిసీలమీద రు 10/-ల చొప్పునయున్నూ మొదటి వ్యాల్యుయేషన్ నందే బోనసులను డిక్లేరుచేసిరి. మరియు ఇండియా ప్రభుత్వమువారివద్ద ఉంచవలసిన 2 లక్షల రూపాయిల ధరావతును కట్టిరి.
తక్కువ ప్రీమియములు, హెచ్చుబోనసులు, పూర్తిరక్షణ మున్నగు సౌకర్యములను క్రమాభివృద్ధి గాంచుచున్న ఈ భీమాకంపెనీ ఒప్పుచున్నది
యే జెన్సీపద్ధతులు కడు ఆకర్షణీయమైనవి
వివరములకొరకు.— వి. వెంకటచలం,
యం. ఏ. బి. యల్., శెక్రటరి.

ఆంధ్రవాఙ్మయ సూచిక
(ముద్రితాముద్రితగ్రంథముల పట్టికలు)
ఈ పుస్తకమున ౧౯౨౭-వ సంవత్సరము చివరవరకు అచ్చయిన తెలుగుపుస్తకముల పట్టిక ఒకటి, ఆ పుస్తకములను వ్రాసినవారి పట్టిక ఒకటి, విషయమునుబట్టి విభజించి ఆయా విభాగములక్రింద వచ్చిన పుస్తకముల పట్టికలు, ఇంకా శాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు లైబ్రరిలోను, తంజావూరు సరస్వతీ లైబ్రరిలోను, చెన్నపురమున ఓరియంటల్ లైబ్రరిలోను ఉండే వ్రాతపుస్తకములలో ఇప్పటికి అచ్చుకాకుండ ఉన్న తెలుగుపుస్తకముల పట్టికలును, ప్రత్యేకము అకారాదిగా ఉన్నవి. ఆంధ్రవాఙ్మయవిమర్శనరూపమయిన ప్రకాశకులపీఠిక ౧౦౦ పుటల పరిమితి గలది యీ పుస్తకమున ఉన్నది.
తెలుగుభాషలో పుట్టిన పుస్తకములను, వానిలో ఈ పుస్తకము గలియునప్పటికి అచ్చయినవానిని, కానివానిని తెలిసికొనుటకు ఈ సూచిక చాల ఉపయోగకరము.
భారతిసైజు పుస్తకము, పుటలు ౬౨౦, మంచికాగితములు.
వెల రూ. ౧-౦-౦ మాత్రమే.
ఆంధ్రగ్రంథమాల,
నెం. 7, తంబుశెట్టివీధి, మదరాసు.

ఇండో కమర్షియల్ బ్యాంక్
లిమిటెడ్.
రిజిస్టర్డు ఆఫీసు: మాయవరం. సెంట్రల్ ఆఫీసు: మద్రాసు.

అనుమతి పొందిన మూలధనము	రు. 25,00,000—0—0
జారీచేసి, చందావేయబడినది	,, 14,37 500—0—0
చెల్లించిన మూలధనము, రిజర్వులు	,, 12,86,594—14—0
పెట్టుబడి సొమ్ము	,, 171,00,000—0—0

లోకల్ ఆఫీసులు:
ఆర్మీనియన్ వీధి, చైనాబజారు, మాంబలం, మైలాపూరు, ట్రిప్లికేను.
బ్రాంచీలు

అనకాపల్లి	కరైకుడి	శేలం	తిరుపూర్
అరుప్పుకోటై	కుంభకోణము	షియాలి	తిరువారూర్
అమదాలవలస (చికాకోల్	మధుర	షేవపేట	తిరుచునాపల్లి
చిదంబరము రోడ్)	పాలఘాటు	తాడేపల్లిగూడెం	నాగపట్టణము
కండీవరము	పాలకోల్	తంజావూరు	ట్యూటికోరన్
యేలూరు	పుదుకోట	తిరునల్వేలి	విరుధునగర్
యీరోడు	బరంపురం	తిరుపత్తూర్	విజయనగరము

వెల్లూరు (15-11 37 తేదీ తెరువబడినది)
భవాని, గోబిచెట్టి పాల్యం, పార్వతీపురం, సాలూరు
అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము నిర్వహింపబడును.
మదరాసు. 9-7-1937.
యస్. యన్. యన్. శంకరలింగఅయ్యర్,
మేనేజింగ్ డైరెక్టరు.

జ్యోతిషము.
జనన తేదీ, జననకాల ఘటియలుగాని ప్రస్తుతపు వయస్సుతో 2 అరచేతి ముద్రలుగాని పంపినచో, మీయొక్క రూపలక్షణములు, ఆయుర్భాగ్యములు, పితృ, మాతృ, సోదర, కళత్ర, సంతానభావములు, ఉద్యోగము, ధనసంపాదన, మొదలగు 24 ఫలములు, శాస్త్ర ప్రమాణములతో వ్రాసి రు 2-4-0 లకు వి. పి గా పంపబడును మూడవవారి,1 పంచాంగ ఫలములకు రు 1-4-0 5 ప్రశ్నలకు 1-4-0. కేటలాగు ఉచితము.
ఆకెళ్ల వెంకటశాస్త్రి, గోపాలపురము కొత్తపేట పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
No. 1

రు. 2-15-0 లకు లీవరు రిస్టువాచి

సాటిలేని మెకానిజం. మిక్కిలి నాణ్యమైనది. సరియైన టైము జూపును. అందమైనది. బాగా పనిచేయుటయే దాని ప్రత్యేక గుణములు. 5 సం॥ గ్యారంటీ యిచ్చబడును రిస్టువాచి పట్టాతో సహా వెల రు. 2-15-0. నాణ్యమైనది రు 4-4-0 లేడీ యం డయల్ రు 5/- రోల్డు గోల్డు రు 4-8-0 ప్రత్యేకమైనది రు 5 8-0. లెక్టాంగులర్ రు. 7-8-0 జేబువాచి రు. 1-15-0 టైంపీస్ రు 1-11-0 తపాలఖర్చులు ప్యాకింగు ప్రత్యేకముగా 9 అణాలు. ఒకేసారి 3 వాచీలు కొనువారికి తపాలఖర్చులు ఉచితము.
NATIONAL TRADING Co (A. P.)
P. O. Beadon Street, Calcutta.

బాలబాలికలకు విజ్ఞానము, వృత్తి, పరిశ్రమలు బోధించవలెను

ప్రతి పాఠశాలకు కర్మాగార మొకటి అనుబంధముగ నుండవలెను

నూతన పఠనీయగ్రంథములు వ్రాయించవలెను

డాక్టరు జెకర్ హుసేన్ గారి నివేదిక

(16 వ తేదీ సంచికతరువాయి)

అ ఉదు సెక్షను-పరిపాలన

1. పైన అనగా రెండవ సెక్షనులో తెలుపబడిన విద్యావిషయకము లకు ఉద్దేశములు నెరవేరుటకు విద్యార్థులు ఏడేళ్లు పాఠశాలలో నుండవలెను. కావున బాలురకును బాలికలకును ఏడవయేడు మొదలు నిర్బంధముగాను ఉచితముగాను విద్యను సేర్పవలెను. బిడ్డలకు 7-14 యేళ్ల మధ్యనిదే నిర్బంధపరచవలెను. అందరికిని ప్రారంభవిద్య ఒక్కరీతిగానే యుండవలెను. బాలికల శిక్షణ పిల్లల కోరు నెడల బాలికలకు 12-వ యేడు పూర్తి కాగానే వారు తమబాలికలకు పనులు మానిపించవచ్చును.

2. బిడ్డలకు 7-14 యేళ్లమధ్య సేర్పబడిన విషయములనువారు మిక్కిలి బాగుగా గ్రహింపగలుగుదురు. వాటిని వారు మరల నెన్నటికిని మరచిపోరు ఇవుడు గ్రామములలో ఆర్థికదుస్థితి చాల అధికముగానుండుటచేతను తలిదండ్రులలో చాల మంది చదువు నివారించుటచేతను విద్య యొక్క ఆవశ్యకతవారికి తెలియనందున వారు అశ్రద్ధగానుండుటవలనను యిపుడు కేవలము అనుకూలము గు పరిస్థితులలోనే బిడ్డలు పెంచబడుచున్నారు. బిడ్డలను బడులకు పంపుటకు పూర్వము అనగా 3-7 యేళ్ల మధ్యయనులో ప్రభుత్వము వారి వలనగాని ప్రభుత్వసహాయముతో గాని, ఈ చిన్న బిడ్డలకు కొన్ని విషయముల నేర్పుటకుగూడ యేర్పాటులు జరుగవలెను. కాని ప్రస్తుతస్థితిని ముఖ్యముగా ఆర్థికపరిస్థితిని మేము బాగుగా గుర్తించియుండుటచే యీ చిన్నబిడ్డల విద్యను గూర్చి మేము సూచింపజాలకున్నాము. ఈ విషయమున కడపటిబాధ్యత తిమిదే యను విషయమును ప్రభుత్వమువారు మరచి రేమోయని మేము చాల భయపడుచున్నాము. ఇల్లలో మిక్కిలి చిన్నబిడ్డలకు విద్యనేర్పుపద్ధతి స్థిరపడినయెడల అట్టి చిన్నవయసులో యిపుడట్టి శిక్షణము యిల్లలో లభించునంతి శిక్షణకంటె చాల అధికమగు శిక్షయే లభింపగలదను గట్టి నమ్మకము మాకు కలదు. దీనితోపాటు మైనారిటీ వదలినవారికంటె రిని (ఆడబిడ్డల) విద్యనేర్పుపద్ధతినిగూడ వంటనే యేర్పరుపవలెను మిక్కిలి చిన్నబిడ్డల గృహశిక్షణ నిందులకధికముగా తోడ్పడగలదు.

3. నేర్పబడవలసిన వివిధ విద్యలలో దేనిని ఒకొక్కరోజున యెంతసేపు బోధించునెడల ఏడు యేండ్లలోను అనుకున్నియును పూర్తియగునో దాని అంచనా నుగూడ మేము యేర్పరచితిమి.

ప్రాథమిక గృహపరిశ్రమ	8 గం॥	20 ని॥
గానము, చిత్రలేఖనము, గణితము	,,	40 ,,
మాతృభాష	,,	40 ,,
సాంఘికవిద్య, జనరలుసయిన్సు	,,	30 ,,
శరీరవ్యాయామము	,,	10 ,,
విశ్రాంతి	,,	10 ,,
మొత్తము	5 గం॥	30 ని॥

మూలు వడుసుట నేయుట మున్నగు పనులను మేము ప్రాథమిక గృహపరిశ్రమలలో చేర్చితిమి. ఈ శిక్షకక్రింద నేర్పబడవలసిన వివిధములు చేతిపనులనుబట్టి కాలము హెచ్చుతక్కువను నిర్ణయించదగును. కాని మొత్తము యీ చేతిపనును నేర్పుటకు ఒకదినమున గం. 3 20 ని॥ కంటె హెచ్చుగా వినియోగింపగూడదు.

దామాసాను ఒకసెలకు 24 రోజులును ఒకే సంవత్సరమునకు 288 రోజులును బడులలో విద్య నేర్పవలెను.

4. బిడ్డలఆసక్తు లభిన్నముగా నుండునుగాన వారికి అనేకరకములు చేతిపనులను నేర్పవలెను. కనీసము కడపటి రెండుసంవత్సరములలోనైనను వీటిని నేర్పవలెను.

5. ప్రతిబడికిని చేరి కొంత భూస్థలము నుండవలెను. దానిలో కొంతిభాగములో తోటలు వేయవలెను. కొంతి భాగమును బిడ్డలాడుకొనుటకు ప్రత్యేకింపవలెను.

6. పాఠశాలలలో చదువుబిడ్డలలో పరిపూర్ణ పుష్టిలేనివారికి వెనుకటివలె దురిని పరిశోధకులు నిర్ధారణచేసిరి. గ్రామములో ఉదాపుగా బిడ్డలందరికిని పుష్టి చాల తక్కువగానే యుండును. కావున బడివేళలలో వారికి పుష్టికరమగు లఘు ఆహారము నిచ్చుటకుదవలెను. ఇది నెరవేరుటకు కాదలసినదినము లభించుటకు దొంతినమువారు ప్రజలసహకారమును బడెయగలుగుదురని మేము నమ్ముచున్నాము.

7. "ఉపాధ్యాయులకు నెలజీతము 25 రూపాయలు యుండవలెను. ఎన్నడును 20 రూపాయలకు తగ్గగూడదు" అని మహాత్ముడు చేసిన సూచనను మేము ఆమోదించుచున్నాము పెద్దతరగతులలో చదువు చెప్పవలసిన వారికి ఎక్కువ అర్హతలుండవలెను కాని వారికి జీతము గూడ కొంచెము హెచ్చుగా నుండవలెనని గూడ మేము సూచించుచున్నాము.

8. ఈ విధానము అమలులోనికి వచ్చినపిమ్మట మొదటి రెండు మూడేళ్లవరకును హెచ్చు జీతములనిచ్చియైనను ప్రభుత్వము ఉపాధ్యాయులను నియమింపవలెను ఆటుల చేసినచో కొన్ని ప్రత్యేక పాఠశాలలలో ప్రభుత్వము నుపాధ్యాయుల నూతనబోధనాపద్ధతి నినుపరించి బోధింపబడవలసిన విషయములను పద్ధతిని ఆచరణలోనికి తీసుకొనిరాగలుగుదురు. మొదట నీపని సరిగా జరిగినచో అటుపిమ్మట సామాన్య అర్హతలు గల ఉపాధ్యాయులుగూడ మూడేళ్లపాటు ట్రెయినింగులను బడసినచో సరిగా పనిచేయగలుగుదురు.

9. ఒక తరగతిలో నెన్నడును విద్యార్థుల సంఖ్య ముప్పదికంటె హెచ్చుగా నుండగూడదు. అంతకంటె హెచ్చుగానున్నచో ఉపాధ్యాయులకు బాధ్యతతోకూడిన కర్తవ్యములు చాల హెచ్చుగా నుండును గాన వారు వాటిని సరిగా నెరవేర్చజాలరు.

10. ఒక పాఠశాల యేప్రాంతమున నున్నదో ఆ ప్రాంతమువారినే ఆ పాఠశాలలో నుపాధ్యాయులుగ నియమించుట ఉత్తమమైన పద్ధతి.

11. స్త్రీలు చాలమంది ఉపాధ్యాయ వృత్తి నవలంబింప గలుగునట్లు చేయుటకు వారికి ట్రెయినింగు నిచ్చుటకు అన్ని సౌకర్యములను యేర్పాటు చేయవలెను.

12. ట్రెయినింగును బడయుగోరి దరఖాస్తులను పంపినవారిలో తగినవారిని ఎన్నుకొనుటకు పరియైన యేర్పాటులను చేయవలెను. ఇది చాల ముఖ్యమును కఠినమునను ప్రమాదకరమైయున్నది. ఇది సరిగా జరుగనిచో యీవిధానము నెరవేరుట కష్టము. బిడ్డలకు విద్యనేర్పుటకు సాంఘికముగను నైతికముగను ప్రత్యేక భావములను గుణములను గూడ నుండవలెను దరఖాస్తు పంపినవారందరును అర్హులే యగుదురని తలంపగూడదు. కావున యీపరీక్ష చాల జాగ్రత్తగా జరుగవలెను. సోమలు పైపు అని పైకాలజీస్టులనగా పిలవబడువారినే ట్రెయినింగుకు ఎన్నుకొనుచుండదగును.

13. ఈ ట్రెయినింగుపాఠశాలలలో ట్రెయినింగుబడయుటకు వచ్చినవారు నివసించుటకు గూడ యేర్పాటు లుండవలెను. అన్ని జాతులవారిని అన్ని మతములవారిని గూడ చేర్చుకొనదగును. ఈపాఠశాలలలో అస్పృశ్యత యుండగూడదు. అందరును కలసి యేకపంక్తిని భుజించుటకెట్టి ఆర్థ్యంతరము నుండగూడదు.

14. ఈ ట్రెయినింగుపాఠశాలలలో గృహపరిశ్రమల వృత్తివిద్యలు చేతిపనులు మున్నగువాటిని నేర్పుటకుఖ ఏమర్థులను వారినే నియమించవలెను. అవసరమైనచో యిట్టి ఉపాధ్యాయులకు సహాయము చేయుటకు పాఠశాలయున్న గ్రామములలో నివసించుచుండు వృత్తివిద్యల పనివాండ్రను గూడ నియమింపదగును. విద్యార్థులు తయారుచేయునట్టి వస్తువులను విక్రయించుటలో గూడను పనివాండ్రు తోడ్పడుచుండవలెను.

15. విజ్ఞానము వృత్తిపరిశ్రమలు వీటిని ఉపాధ్యాయులు బిడ్డలకు మిక్కిలి బాగుగా బోధించుటకు సమర్థులను సమర్థులకి జ్ఞానాభివృద్ధినిలిగించునట్టి విషయములనుగూడ ట్రెయినింగు పాఠశాలలలో నేర్పుచుండవలెను.

16. ఈరీతిగా ఉపాధ్యాయులకు నూతనపద్ధతులను బోధించుటకు ప్రతిపాఠశాలకును అనుబంధముగ నొక కర్మాగారముగూడ నుండవలెను. ఈవృత్తి పాఠశాలలు ఆదర్శప్రాయములుగా నుండవలెను. ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు గూడవచ్చి దీనిని చూచుటకు అవకాశములుండవలెను. వారువచ్చి పనిజరుగుచుండగా చూడవలెను. పనిచేయుపద్ధతిని విధానమును ఉపాధ్యాయులవలన వినవలెను

17. ఈ క్రొత్తవిధానములో ఒక వృత్తి ప్రవేశపెట్టుట, పనిముట్టులు మున్నగు పరస్పర సహాయకములుగా నుండుట, మానవుల నిత్యశిక్షణమునకు బాగుగా సంబంధించియుండవలెను. పనిచేయు పద్ధతిని పనిచేయుచుండగా చూచియు తాను చేసియును తెలుసుకొనుట వ్యక్తికిని సంఘమునకుగల బాధ్యతలు అనునవి ముఖ్యాంగములు. ఇవి నెరవేరుటకు ముఖ్యముగా నుండవలసిన గ్రంథములను ఉపకరణములను ఉపాధ్యాయులకును, విద్యార్థులకును కనీసము ఉపాధ్యాయులకైనను సమకూర్చవచో యీపని కొనసాగును. అందుటకు పవిత్రవస్తువిచయము, గ్రంథములు కార్యక్రమపట్టికలు మున్నగువాటిని తయారుచేయించవలెను. కేవలము నూతన భావములతో మాత్రమేకూడినను నూతన పఠనీయ గ్రంథములను గూడ వ్రాయించవలెను. అఖిలభారత జాతీయవిద్యాసంఘమును రాష్ట్రీయ విద్యాసంఘములను యేర్పఱచుటను గూర్చి యీదినమున వివరింపబడెను ఈ సంఘమున యీసంఘములు చాల సహాయము చేయగలవు ఈరీతిగా క్రొత్తపద్ధతిని పాఠశాల నేర్పరుపగోరు జిల్లాలవారు పైని తెలుపబడినవాటి నన్నిటిని సాధ్యమైనంతిత్వరలో సిద్ధపఱచుటకు తగిన యేర్పాటులను చేయవలెను.

18 ఒకరాష్ట్రము పరీక్షలఅధికారి ప్రతిపాఠశాలలను జరిగినపనిని సమీపంగా తెలుసుకొనవలెను. ప్రతిజిల్లాలోను ఎడ్యుకేషనుబోర్డువారు పలువురును విద్యాప్రవీణులసహాయమును బడయుచుండవలెను. పాఠశాలలలో బోధింపబడునట్టి విషయములు విద్యార్థుల బ్రతుకు తెరువుకు సహాయకముగా నుండవలెను, గాన యీప్రవీణులీ విషయమున పరిశోధనలు జరుపవలెను. తరువాత వాటిఫలితములను ఉపాధ్యాయులకు బోధించి వారిచేత అనుష్ఠింపజేయవలెను. నూతన ప్రాగ్రేసు విధానములు వీటిని ఆచరణలో పెట్టవలెను. ఇండియాలోను, యితర దేశములలోను జరుగుచున్న పరిశోధనల ఫలితములను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు, తెలియజేయుచుండవలెను ఉపాధ్యాయులకును నూతనరీతుల జదువులకును సరియైన ట్రెయినింగు యివ్వవలెను.

19 ఇట్టి అధికారసంఘముల నేర్పఱచుటయే గాక అధికారులసంబంధములేని విద్యాప్రవీణుల భారతి సంఘమునుగూడ యేర్పడవలెను. ఈ సంఘమువారు పరివాలనతో నెట్టి సంబంధము నుండగూడదు. వివిధశాఖలలో ప్రవీణులగువారందరును దీనిలో సభ్యులుగా నుండవలెను.

ఈ సంఘమువారి ఉద్దేశములు

1. విద్యావిషయక పద్ధతిని అనుష్ఠానమును గూర్చి సలహానిచ్చుట.

2. ఇండియాలోను యితర దేశములలోను విద్యావిషయమున జరుగుచున్న ప్రయత్నములన్నిటిని తెలుసుకొని వాటిని అందరికిని తెలియజేయుచుండుట.

3. ఇండియాలో బ్రిటిషు రాష్ట్రములలోను సంస్థానములలోను విదేశములలోను విద్యావిషయమున జరుగుచున్న కార్యములను శ్రద్ధగా తెలుసుకొని భద్రపరచుట.

4 విద్యకు సంబంధించిన సమస్యలను గూర్చి పరిశోధనలను జరిపించుట.

5. ఈసందర్భమున పత్రికలను వ్యాసములను ప్రకటించుచుండవలెను.

20. ఇండియాలో భావి పౌరుల అభివృద్ధికొరకు శ్రద్ధబూనుట వివిధప్రభుత్వశాఖల ముఖ్య కర్తవ్యమైయున్నది గాన యీ శాఖల వారిలో నిపుడు పరస్పర సహకార మగపడుటలేదు. ఆరోగ్య వ్యవసాయిక, సహకార, స్థానిక స్వపరిపాలన, పబ్లికువర్కు, విద్యాశాఖలకు పరస్పర సహకార ముండవలెను" అని యీ నివేదికలో నున్నది. (హరిజన)

* * * *

సాల్టరు డేవిసుగారి అభిప్రాయము

(లక్నో మెయిలువ్యాఖ్య)

న్యూయిండియను ఎడ్యుకేషను ఫెలోషిపుకు చేరిన మేము యిండియాకు వచ్చినపిమ్మట యీ దేశమునందు సంచారమును చేసితిమి అపుడు దేశభాషలలో విద్యను నేర్పుచున్న చాల ప్రయిమరీ పాఠశాలలను, సెకండరీపాఠశాలలను, కళాశాలలను విశ్వవిద్యాలయములుగూడ చూచితిమి. కొన్ని సెకండరీపాఠశాలలు యిండియాలో నున్నంత బాగుగా మరేదేశమునందును లేవు. కాని ప్రయిమరీపాఠశాలలకు చాల అభివృద్ధి కలుగవలెను. ఈపాఠశాలలు విద్యార్థులను ఆకర్షించుటకు తగినవిగా నుండవలెను. ఈ పాఠశాలలలో చదువుచెప్పుపద్ధతి నిరుత్సాహకరముగ నున్నది. ఉపాధ్యాయులకు సానుభూతి లేనందున విద్యార్థులకు విసుగు కలుగుచున్నది. ఈపాఠశాలలలో బోధింపవలసిన పఠనీయగ్రంథములు గూడ మార్చవలెను అవిషయములను ఆసక్తితో విద్యార్థులు చదువుటకు అవి తగినవిగా నుండవలెను.

1. గాంధిమహాత్ముని విద్యావిధానములో సూచింపబడినరీతిని చదువుచెప్పుటకు ఉపాధ్యాయులు మిక్కిలి సమర్థులయినవారుగా నుండవలెను. ప్రస్తుతము ఇండియాలో వీరిసంఖ్య చాల తక్కువగా నున్నది ఉపాధ్యాయులకు సరియైన ట్రెయినింగు నిచ్చుటకు ట్రెయినింగు పాఠశాలలను యేర్పరుపవలెను

2 ఒకపాఠశాల విద్యార్థులు తయారుచేయునట్టి వస్తువుల నమ్ముటవలన లభించెడు ధనము ఆ పాఠశాలల వ్యయములకు సరిపోవలెనని నిర్ణయించినచో దృష్టి మంతియును వస్తునిర్మాణమునందే లగ్నమగును గాని విద్యనేర్పుటకు భంగముకలుగును. మోహనుగా ట్రెయినింగు స్కూలులను ఆలీఘరులో ట్రెయినింగుశాఖను నేను చూచితిని. ఈరెండు సంస్థలలోను పనిచాల బాగుగానే జరుగుచున్నదికాని ఆహోన్ముని విధానమంతియును ఫలించుటకు మిక్కిలి గట్టిప్రయత్నము జరుగవలెను. మిషిలు సెకండరీ పాఠశాలలలో వ్యవసాయి విద్యను బోధించుచుండుట మిక్కిలి ప్రశంసనీయము, ఒక కళాశాలను మేము చూచితిమి. దానికి చెరి 50 యకరముల వ్యవసాయపు భూమియును ఆదర్శప్రాయమగు దుగ్ధశాలయును నున్నవి వీటిలో బాలురు నవీనోపకరణములతో పనిచేయు పద్ధతులను నేర్చుచు వారిచేత పనిచేయించుచున్నారు. దేశభాషలలో విద్యను నేర్పుచున్న మిడిలుస్కూలులో గూడ వ్యవసాయాది విషయములను నేర్పుచున్నారు. అయినను విద్యావిధానమునంతను పూర్తిగా మార్చవలసియేయున్నది. మా ఫెల్లోషిపు సిద్ధాంతములను ఇండియాలో చాల సంస్థలవారు రుసరించుచున్నారు. ఒక ముస్లిము పాఠశాలవారు ఈసిద్ధాంతముల ననుసరించుచుండుటను మేము చూచితిమి. మధ్యరాష్ట్రములలో నపుడు యేర్పరుపబడిన పఠనీయవిషయములు చాల ప్రశంసనీయముగా నున్నవి. దీనివల చాల మేలుకలుగదని భారతీయులు అతిశయోక్తిగా నమ్మితి మిక్కిలి ప్రశంసనీయము ఆ గ్రామమున్నగు స్థలములలోని మహోన్నతిభవనములను నేను చూచితిని. వాటిని చూచినంతిమాత్రమునే అనేక నూతనవిషయములు తెలియగలవు అని న్యూ ఎడ్యుకేషను ఫెల్లోషిపు ప్రతినిధులలో నొకరును ఇంగ్లాండులో హయ్యరు ఎడ్యుకేషనలు కమిటీ యిన్స్పెక్టరులో నొకరును సాల్టరు డేవిసుగారనిరి. (ఆ ప్రె)

౪ వ వార్షిక హిందీ ప్రచారకుల సమావేశము

దక్షిణదేశ హిందీ ప్రచారక అష్టమ వార్షిక సమావేశము యీనెల 28, 29 తేదీలం త్యాగరాయనగరు యందలి క్షీణభారతి హిందీ ప్రభావనమున జరుగును. గౌ. బి. గోపాలరెడ్డిగారు సమావేశ ప్రారంభోత్సవమును జరిపెదరు. శ్రీమతి యస్. అంబుజమ్మాళ్ గారు అధ్యక్షతను వహించెదరు. ప్రతినిధి రుసుము 2 రూ

కావలెను: — సిల్కు, జలన్ సుడ్డల అమ్మకమునకు ఏజెంటు కావలెను జీతము రు 150/- సంవత్సరబోనసు రు. 500/- రొకము. మాదిరిలకొరకు, యికర వివరములకొరకు.

గిర్నన్ నిట్టింగ్ వర్క్సు,
పర్సు ఎంటు 82, కలకత్తా.

యం. అండ్ యస్. యం. రైల్వే

(ఇంగ్లండులో ఇన్ కార్పొరేటు కాబడినది)

1937 డిసెంబరు 20 వ తేదినుండి 1938 జనవరి 5-వ తేది వరకు, రెండు దినములుచేరి నార్త్ ఈస్టులైను మీద ట్రెయిను సర్వీసునందు ఈ దిగువ మార్పుదలలు జరుగును.

(1) వాల్తేరునుండి గూడూరువరకు పోవు నెం 10 యెగువ ప్యాసెంజరు మద్రాసువరకుపోవును. గూడూరునుండి మద్రాసువరకు ఈ దిగువ టైముల ప్రకారము సదరు ప్యాసెంజరు పోవును.

		Rs॥			Rs॥
గూడూరు	వచ్చువేళ	సా॥ 1-35	కవరపేట	పోవువేళ	సా॥ 4-50
	పోవువేళ	,, 1-50	పొన్నేరి	వచ్చువేళ	,, 4-59
ఓడూరు	,,	,, 2-03		పోవువేళ	,, 5-07
పెదపెరియ	,,	,, 2-15	ఆనుపంబట్టు	,,	,, 5-14
నాయుడుపేట	,,	,, 2-31	మీంజూరు	,,	,, 5 21
ధోరవారి సత్రం	,,	,, 2-46	అత్తిపట్టు	,,	,, 5-28
పోలిరెడ్డిపాలెం	,,	,, 3-28	యెన్నూరు	,,	,, 5-37
సూళూరుపేట	వచ్చువేళ	,, 3-37	తిరువత్తియూర్	,,	,, 5-47
	పోవువేళ	,, 3-49	తండియార్పేట	,,	,, 5-58
తడ	,,	,, 4-06	కొరుకుపేట	,,	,, 5-59
ఆరంబాకం	,,	,, 4-18	బేసిన్ బ్రిడ్జి	,,	,, 6-07
యెలవూరు	,,	,, 4-31	మద్రాసు సెంట్రల్	వచ్చువేళ	,, 6-18
గుమ్మిడిపుండి	,,	,, 4-41			

(2) గూడూరునుండి వాల్తేరువరకు పోవు నెం 31 ప్యాసెంజరు మద్రాసునుండి ఈ దిగువ టైముల ప్రకారము ప్రయాణము చేయును.

		Rs॥			Rs॥
మద్రాసు సెంట్రల్	పోవువేళ	ఉ॥ 9-12	యేలవూరు	పోవువేళ	ఉ॥ 11-11
బేసిన్ బ్రిడ్జి	,,	,, 9-19	ఆరంబాకం	,,	,, 11-[illegible]
కొరుకుపేట	,,	,, 9-25	తడ	,,	,, 11-36
తండియార్పేట	,,	,, 9-30	సూళూరుపేట	వచ్చువేళ	,, 11-51
తిరువత్తియూరు	,,	,, 9-38		పోవువేళ	,, 12- 6
యెన్నూరు	,,	,, 9-50	పోలిరెడ్డిపాలెం	,,	,, 12-18
అత్తిపట్టు	,,	,, 10- 0	ధోరవారి సత్రం	,,	,, 12-29
మీంజూరు	,,	,, 10-12	నాయుడుపేట	,,	,, 12-44
ఆనుపంబట్టు	,,	,, 10-19	పెదపరియా	పోవువేళ	మ॥ 1- 2
పొన్నేరి	వచ్చువేళ	,, 10-25	ఓడూరు	,,	,, 1-11
	పోవువేళ	,, 10-40	గూడూరు	వచ్చువేళ	,, 1-21
కవరిపేట	,,	,, 10-51		పోవువేళ	,, 2-10
గుమ్మిడిపుండి	,,	,, 11- 1			

గూడూరునుండి రైలు యిప్పుడు ప్రకటింపబడిన టైముల ప్రకారము పోవును.

(3) మద్రాసునుండి కావలివరకు పోవు నెం 29 దిగువ ప్యాసెంజరు సూళూరుపేట - గూడూరుల నడుమ నవరణచేయబడిన ఈ దిగువ టైముల ప్రకారము పోవును.

		Rs॥			Rs॥
సూళూరుపేట	వచ్చువేళ	సా॥ 3-20	పెదపెరియ	,,	సా॥ 4-36
	పోవువేళ	,, 3-40	ఓడూరు	,,	,, 4-45
పోలిరెడ్డిపాలెం	,,	,, 3-52	గూడూరు	వచ్చువేళ	,, 4-55
ధోరవారి సత్రం	,,	,, 4- 3		పోవువేళ	,, 5-16
నాయుడుపేట	,,	,, 4-18			

గూడూరునుండి ట్రెయిను యిప్పుడు ప్రకటింపబడిన టైముల ప్రకారము పోవును.

(4) మద్రాసునుండి ఉదయం గం 9-12 లకు బయలుదేరి పొన్నేరికిపోవు లోకల్ ట్రెయిను, పొన్నేరినుండి సాయంత్రం గం 4-45 లకు బయలుదేరి మద్రాసునకు పోవు నెం 156 లోకల్ ట్రెయిను రద్దుచేయబడును.

బ్లాక్ స్టోన్ ఆయిల్ యింజన్లు
సింగల్ సిలెండరు హారిజాంటిల్ టైపు.



VOLKART BROS
ENGINEERS

వాల్కార్టు బ్రదర్సు,
ఇంజనీర్లు
మదరాసు అండ్ కొచ్చిన్.

నెం. 22. అన్నిజిల్లాలలోను, డీలర్లు, కాన్వాసర్లు కావలెను.

సర్వామృతము
రిజిష్టర్డు

మధుమేహము, అతిమూత్రము, పాండువు, పక్షవాతము, గుండెవ్యాధులు, ఉన్మాదము. అజీర్ణము, నరముల బలహీనత, నరజు మొదలగు మహావ్యాధులను గూడ శీఘ్రకాలములోనే శాంతింపజేయును. బలవర్ధకౌషధములలో అద్వితీయమైనది. 1 సెలకు 1 తులం రు 4-0-0 లు.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి,
బెజవాడ.

2

దీర్ఘకాలము యెక్కువకాంతి నొసగునట్లు అవి తయారుచేయబడినవి.
తయారు చేయువారు
జాస్కో కెమికల్స్ అండ్ ఏ. ఐ. కంపెనీ
బొంబాయి 10.

ఆంధ్రదేశవార్తలు

తిరుపతి

విద్యపన్ను విధింపబడుట

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, డిశంబరు 20:—

మదరాసు గవర్నమెంటువారు మూడు సంవత్సరములప్పుడు మునిసిపాలిటీ జిల్లాబోర్డులలోని టీచర్లకు రెండు విధముల జీతములు నిర్ణయించి, ఆయాసంఘముల శక్తి ననుసరించి, టీచర్లకు జీతములను ఏర్పాటుచేయవచ్చునని సూచ్తరున ఒక వుత్తర్వును పంపియుండిరి. తిరుపతి మునిసిపాలిటీవారు గవర్నమెంటువారు సూచించిన రేట్లపైకి హెచ్చు రేట్లను టీచర్లకు జీతములుగాయివ్వవలసినదని తీర్మానించిరి. యిటీవల ఎడుకేషనల్ బడ్జెట్టులో లోటుకలిగినందుపై పంచవర్ష ప్రతిపంచవర్షము యివ్వవలసిన ఇంక్రిమెంట్లు అనగా హెచ్చు జీతములు టీచర్లకు యివ్వబడలేదు. గవర్నమెంటువారు విద్యపన్ను విధించవలసినదని వుత్తర్వు జారీచేసిరి. తిరుపతి మునిసిపల్ కౌన్సిలువారు, డెపుటేషన్‌గా వచ్చి, స్వయముగా వివరించెదము- అని గవర్నమెంటుకు వ్రాసుకొన్నందులకు, గవర్నమెంటు నిరాకరించి, 1-10-37 మొదలు ఆస్తిపన్నుపై రూ 1-0-0 ఒక్కణాచొప్పున విద్యపన్నును విధించవలసినదని మరల వుత్తర్వుపంపిరి. తిరుపతి మునిసిపల్ కౌన్సిలువారు, ఈ వుత్తర్వును ప్లీడరుకు సలహాకొరకు పంపగా, విద్యపన్ను విధించుట గవర్నమెంటువారుసూచించిన రేట్లను అనుసరించి 1-10-37 తేదీనుండి వసూలుకు లెచ్చుట న్యాయముకాదనిరి.

మునిసిపల్ కౌన్సిలువారు 26-10-37 తేదీన సమావేశమై అడ్వొకేటుగారి సలహాను గవర్నమెంటువారికి పంపిరి. మద్రాసు గవర్నమెంటువారు 9-12-37 తేదీన కడపటి వుత్తర్వును కమీషనరుగారికి పంపిరి. విద్యపన్నును 1-10-37 తేదీనుండి ఆస్తిపన్నుపై రూ 1-0-0కి ఒక్కణా చొప్పున విధించ వలసినదనిన్నీ విధించుటకు పూర్వము చట్టప్రకారము ప్రచురించి, వసూలుకు తేవలసినదని తెలిపిన వుత్తర్వును తిరుపతి మునిసిపల్ కౌన్సిలువారు మొన్నటిరోజున జరిగిన స్పెషలు మీటింగులో ఆమోదించిరి. విద్యపన్నును విధించవలసినదని తీర్మానించిరి:—

సీతాకల్యాణ కాలక్షేపము

బెజవాడవాస్తవ్యులగు టాకీ ఆక్టరునగు శ్రీ వి. వి. ఆంజనేయులుగారు, తిరుపతి దేవస్థానం ఆసోసియేషన్‌వారి కార్యాలయమున, మొన్నటిరాత్రి "సీతాకల్యాణ" కాలక్షేపమును తెనుగు భాషలో జరిపిరి. పీఠికారీరమునకు పాటలకు కథలోని విషయములకు అనేకులు సంతసమును తెలిపిరి.

శ్రీకపిలేశ్వరస్వామివారికి బ్రహ్మోత్సవము

తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారికి శ్రీకపిల తీర్థమున తెప్పోత్సవము, అతివైభవముగ మూడు రోజులు జరిగినవి. ఈ తెప్పోత్సవము శనివారము రాత్రి పూర్తిఅయినది. దేవస్థానం కమీషనరుగారు కడపటిరోజున ఈవుత్సవమునకు హాజరైయుండిరి. చలిగానుండినను భక్తులు విశేషముగ వచ్చియుండిరి.

కడప

అభివృద్ధిశాఖామంత్రి రాక

18 వ తేదిని రాత్రి 9 గంటలకు గౌ॥ యాకూబ్ హుసేన్ అభివృద్ధిశాఖామంత్రి, కార్యదర్శి కరంతుగార్లు విచ్చేసిరి. మహమ్మదీయప్రముఖులు ఏర్పాటుజేసినట్టి సభలో మంత్రిగారు కాంగ్రెసు కార్యక్రమమునుగురించియు మహమ్మదీయులు కాంగ్రెసులో జేరి చేయవలసిన కృషిని గురించియు దీర్ఘోపన్యాసము గావించిరి. సభయందు మంత్రులబలపరచుచు, శ్రీమతి పాలేటి భవనకుమారమ్మగారు ఉర్దూభాషయందు ఉపన్యసించిరి. మంత్రిగారు ఉర్దూభాషయందు శ్రీ భవనకుమారమ్మ ఉపన్యసించి నేటివవతులకై చేసినపలహారకు తమసంతోషమును వెలిబుచ్చుచు జిల్లాకాంగ్రెసు మహమ్మదీయ సంఘములవారి అడ్రసులకు జవాబుచెప్పుచు, సభవిరమింపబడెను. మున్సిపాల్టీవారు సన్మానము మున్సిపాల్టీభవనమున యిచ్చిరి. అధికారవర్గమువారును జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎం. ఎల్. ఏ. లు, యితర కాంగ్రెసువాయకులు అందరువిచ్చేసిరి. రాత్రి 11 గంటల మెయిల్లో మద్రాసునకు వెడలిపోయిరి. (స్వ. వి)

గుంటూరు

జాతీయజెండా ప్రతిష్ఠాపన

గుంటూరు, డిసెంబరు 21:—

గుంటూరు హిందూకాలేజి హాస్టలు భవనముపై నిన్నటిరోజు సాయంత్రము శ్రీయుత దేశరాజు హనుమంతరావు పంతులు - అడ్వకేటుగారు జాతీయజెండాను ప్రతిష్ఠించిరి ఏలత్ సుందరభూషణ పలువురు ప్రముఖులు, విద్యార్థులు వచ్చిరి. వారి కందరికి ఆల్పాహారమిందు ఒసంగబడెను. (బ. వి)

రేణిగుంట

నలుగురుహరిజనులు శిక్షింపబడుట

(స్వకీయవిలేఖరి)

రేణిగుంట, డిసెంబరు 19:—

రేణిగుంట రైల్వేపోలీసువారు రేణిగుంట హరిజనులు (ఆదిద్రావిడులు) మామిడూరు రేణిగుంట స్టేషనుల మధ్య రైల్వే లైనులపమీపమున నుండిన నిరుపయోగములైన ఇనుముసామానులను దొంగలించిరనియు ఇండియన్ పీనలు కోడ్ 379 సెక్షన్ ప్రకారం నేరము చేసిరని తిరుపతి సబ్‌మాజిస్ట్రేటు కోర్టులో ఫిర్యాదు దాఖలుచేసిరి. ఉభయవారులపరం సాక్షులు విచారింపబడిరి. ముద్దాయిలు తాము నేరము చేయలేదనియు, దొంగలించలేదనియు, తమరిని మరొక సాహెబుగారు కూలిపనికి పిలిచి అచ్చోటికి పిలుచుకొనిపోయి, ఇనుపతునుకలను ఏర్పరచిబస్తాలలో వేయమని తెలిపినట్లున్నూ, అట్లుచేయుటకు నిరాకరించుచుండగా రైల్వే గాంగుమేస్త్రి తమపైన దోషము కల్పించినట్లున్నూ కూలికి ఏర్పాటుచేసిన, సాహెబుగారిని పిలిపెట్టి రనియు కూలికి ఏర్పాటు చేసుకొన్న సాహెబుగారే జవాబుదారియనియు తాము నిర్దోషులమనియు తెలుపుకొనిరి. తిరుపతి సబ్ మేజిస్ట్రేటుగారు మరాత్రియన్. కుప్పుసామయ్యంగార్ ముద్దాయిలకు ఇనపతునకలబలన లాభము చేకూర దనువాదము నిజము గావచ్చునుగాని, రైల్వేకంపెనీవారకు సొత్తులు చోరీజరిగినవనియు ముద్దాయిలు కూలికి పోయినది తప్పనియు, చెరి రెండు మాసములు శిక్ష విధించిరి మొదటి ముద్దాయి వయస్సు 18 లేక 19 యగుటచే జామీను మీద వదలబడిరి. ఈ మొదటిముద్దాయి ఒక్క సంవత్సరకాలములోగా ఏదైనా నెపములు ఏర్పడేపట్లు మరల కోర్టుకు హాజరై శిక్షను పొందవలెననియు గూడా తీర్పు చెప్పిరి.

బెజవాడ

"బాలయోగిని" ప్రదర్శనము

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, డిశంబరు 19:—

బెజవాడ శ్రీదుర్గాకళామందిరమందు నూతన ఫక్కీలతో తయారుచేయబడిన సాంఘికనాటకము ఫిల్మ్ ప్రదర్శించబడెను. అందు యాక్టు చేయువారు, ప్రాముఖ్యపాత్రధారులు ప్లీడే. అందు బేబి పరోజిని చాలా చిన్నపిల్ల. ఆ పిల్ల యాక్టుచేయునపుడు, చూపు హావభావములు పెద్దలు ఆరితేరిన యాక్టరు కూడా చూపలేరనిన అతిశయోక్తికాదు. బాలయోగినిపాత్రధారి యసకమలకుమారియున్నూ చాలా బాగా నటించి ప్రేక్షకులను ఆకర్షించుచున్నారు. మిగతా నేపథారులందరు వారివారి పాత్రలను సక్రమముగా నటించిరి. ఈఫిలము లవకుశ ఫిల్ముకన్న మించియున్నదని చెప్పిన అతిశయోక్తి కానేరదు.

మెడికల్ సంఘము

బెజవాడ అల్లోపతిమెడికల్ ఆసోసియేషను వారు డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తిగారి యింటియందు సమావేశమై, బెజవాడలో గల గవర్నమెంటు ఆసుపత్రియందు గవర్నమెంటువారు ఎక్సురేపరీక్ష కూడా పెట్టవలెననియు అంతవరకు ఎక్సురేపని చేయు ఇతర డాక్టర్లచేత ఎక్సురేతీయించి దాని ఖర్చులు గవర్నమెంటు భరించవలెననియు డాక్టరు దక్షిణామూర్తిగారు తెచ్చిన తీర్మానము ఏకగ్రీవముగా అంగీకరించబడెను. తరువాత ఇంకను కొన్ని తీర్మానములు చేయబడెను.

బహుమతి

వేదశాస్త్రసభయందు ఆయుర్వేదపరీక్షచేయబడి అందు జయమును పొందిన "ఆయుర్వేదరత్న" కోరుమల్లి పార్థసారథిగారికి కాతా సూర్యనారాయణరావుగారు ఒక బంగారుపతకమున్నూ ఏబది రూపాయిలున్ను ఇచ్చి సత్కరించిరి.

ఆంధ్రపార్లమెంటుసభ

ఆంధ్రపార్లమెంటుసభవారు సమావేశమై 19-12-37 తేదీన ఈసంఘముయొక్క ప్రారంభోత్సవము జరుప నిర్ణయింపబడిన ప్రకారం ప్రారంభోత్సవము జరుపు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాపీలు లేనందున ఆ తేదీన ఆపివేయబడి వారు వచ్చుటకు అనుకూలము గాయుండు 9-1-38 తేదీకి వాయిదా వేయబడినది. ఈసంఘయాజమాన్యమున పుస్తకభాండాగారము ఒకటి స్థాపించబడెను. దానికి మహబూబు అలీబేగ్ సాహెబుగారు శాసనసభ సంబంధమైన పైల్సు కొన్ని యిచ్చియున్నారనియు, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించినవి చెన్నరాజధానికి సంబంధించిన విషయములు అన్ని డిపార్టుమెంటులని పస్లయిచేయవలసినదిగా మంత్రులను కోరిరి.

మరియు, అచ్చట నే స్టూడెంట్సు డిబేటింగ్ సంఘమువారి మీటింగు జరిగెను. అందు మునిసిపల్ హైస్కూల్ హెడ్‌మాష్టరు అతిథి గురుమూర్తిగారు దైవప్రార్థనమనుసరించి విపులముగా ముచ్చటించి ఈసంఘమునకు వారిచేతనయిన సహాయము చేయవాగ్దానమొసగిరి.

రాజమండ్రి

లలితగానకళాశాల

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, డిసెంబరు 20: —

శ్రీ లలితగానకళాశాల తృతీయ వార్షికోత్సవము, యీనెల 18 వ తేది శనివారం కాంగ్రెసు భవనములో జరిగెను.

ఈసభకు మ-రా-రా సాలస బాపనయ్యగారు అధ్యక్షతవహించిరి.

ప్రార్థనతో సభ ప్రారంభమయ్యెను. కళాశాల స్థాపకురాలగు శ్రీమతి బొల్లాప్రగడ వెంకటచలమమ్మగారు సాంవత్సరనివేదికను చదివిరి. కళాశాలలో 40 మంది చదువుచున్నారనియు, పిల్లలదగ్గరనుంచి జీతములను తీసికొనుటలేదనియు, ప్రస్తుతము సంగీతములోనే ఎక్కువశిక్షి జరుగుచున్నదనియు, రాట్నపరిశ్రమ, కుట్టుపని, బుట్టలు, వివిధకళలు మొదలగు అల్లికపనులు, ఈత, నృత్యము నేర్పబడుచున్నదనియు, కొద్దిగా వైద్యము కూడ నేర్పబడుచున్నదనియు నివేదికలో చెప్పబడెను.

గాత్రపాటతో, తరంగాలతో, వీణపాటతో, కోలాటముతో, సాధుదర్శనం, పతిభక్తి, పంకివేషం మొదలయిన ప్రహసనములతో, నృత్యములతో సభముగిసెను. ఆంబోతుల అబ్బాయమ్మ, నడింపల్లి వెంకటరమణమ్మ, వేదాంతం వేదావతి, జోస్యుల రామలక్ష్మమ్మ, కొండూరి శాంతమ్మ, గాడిచర్ల జనాబాయి, రాచకొండ జానకమ్మ గార్లు పాటలలోను, ప్రహసనములలోను, నాటకములలోను పాల్గొనిరి.

మున్నంగిశర్మస్మారకసభ

పండితులును, దేశభక్తులునగు శ్రీయుత మున్నంగిశర్మగారి అకాలమరణమునకు రాజమండ్రిపౌరులువిషాదమును - వెలిబుచ్చుటకుగాను నిన్న సాయంకాలము శ్రీయుత నాళంకృష్ణారావుగారింట్లో సభ జరిగెను.

ఈ సభకు మ. రా. రా. శ్రీ నండూరి బంగారయ్యగారధ్యక్షత వహించిరి.

ఏలూరు కాపురస్థులగు శ్రీయుత బొడ్డు బాపయ్యగారు కీ. శే. శర్మగారి మరణమునకు విలపించుచు కొన్ని పద్యములను చదివిరి.

ఉభయభాషాప్రవీణ ఊ. లక్ష్మీకాంతమ్మగారు మాట్లాడుచు తిక్కనహృదయమును బాగుగా నెరిగినవారు శర్మగారివంటివారు కొద్దిమందియే యనిరి.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు మాట్లాడుచు కీ. శే శర్మగారును, నాళం కృష్ణారావుగారింట సభ జరుగుట చాలా సమంజసముగా నున్నదనియు నుడివిరి. కీ. శే. శర్మగారు తమ ఆస్తిని, గ్రంథములను ట్రస్టీలకప్పగించిరనిరి. శ్రీయుత నాళం కృష్ణారావుగారు మున్నంగి శర్మగారి చాయాపటమును తమ స్వంత సొమ్ముతో తయారుచేయించి గౌతమీగ్రంథాలయములో బహిర్గతము గావించుటకు ఏర్పాటులు చేయుచున్నారనిరి. తమ పత్రికలద్వారా నిరంకుశత్వమును, దుర్మార్గమును చాలావరకు అడ్డుతగుల గలిగిరనిరి. వారివ్రాతలలో భయము ఎక్కడ లేదనిరి,

తమ "గాండీవము"తో పశ్చిమగోదావరిజిల్లా లశర్మగారు గడగడ లాడించి రనియు, వివయములను తెలిపినవారే మన్యవారిని చాలామంది విడనాడి రనియు దెల్పిరి.

డాక్టరు పాలశోజేటి గురుమూర్తిగారు మాట్లాడుచు కీ. శే. శర్మగారి రచనలు నీతిబోధకముగా నుండెడి వనిరి.

శ్రీయుతులగు ఏలూరపుల సూర్యప్రకాశశర్మగారు, బాలదారి నారాయణదేవుగారు, బోడపాటి శివరామయ్యగారు, దంగేటి నారాయణస్వామిగారు కీ॥ శే॥ శర్మగారిని స్తుతించుచు ముచ్చటించిరి.

శ్రీయుత జటావల్లభపురుషోత్తంగారు మాట్లాడుచు కీ॥ శే॥ శర్మగారు తమపత్రికారచనను గ్రామభాషలో సాగించినను అందు జీవకళయుండెడి దనిరి.

శ్రీయుత వేమూరి విశ్వనాథశర్మగారు మాట్లాడుచు ఆంధ్రభారతమును కీ॥ శే॥ మున్నంగిశర్మగారు కొంతవరకు పరిష్కరించిరనియు, మిగిలిన భాగములను శ్రీయుత నండూరి బంగారయ్యగారిని పరిష్కరించమని కోరిరనియు నుడివిరి.

అధ్యక్షులచే ప్రతిపాదింపబడిన సానుభూతి తీర్మానమును సభవారు ఏకగ్రీవముగా ఆమోదించిరి.

వందనములర్పించుచు వ్యక్తులను మాటలద్వారా చిత్రించుటలో కీ॥ శే॥ శర్మగారితో పరిపోయినవారు లేరనియు, భారతిలోపడిన "భావశబలత"ను అచ్చువేయించుటకు నాళం కృష్ణారావుగారు నిశ్చయించుకొని రనియు, ఇందులకు ట్రస్టీలు తోడ్పడవలె ననియు నుడివిరి.

సైన్సు ఎగ్జిబిషను

రాజమండ్రి ఆర్ట్సు కాలేజిలో 17, 18, 19 తేదీలలో ఎగ్జిబిషను జరిగెను. ప్రిన్సిపాల్ డి. యస్. శర్మగారు ప్రారంభోత్సవమునుజరిపిరి. శ్రీయుత వేమూరి విశ్వనాథశర్మగారి యాజమాన్యమున తయారైన వారింజజెల్లి, మరబత్తు, రాగినుండి, చోళ్ళనుండి తయారయిన చోకలెట్టులు, కొబ్బరినుండి, పేరుశనగనుండి శాస్త్రప్రకారము తయారుకాబడిన నెయ్యి, వాపన నూనెలు, సబ్బులు, మనదేశములో దొరుకు సామానుతో వారు తయారుచేసినరంగులు, యితర వస్తువులు ఎగ్జిబిషనులో ప్రదర్శింపబడెను.

ఈ ఎగ్జిబిషనునుచూచుటకు సుమారు వెయ్యిమందికిపైగా విచ్చేసిరి.

పాలకొల్లు

ఆచార్య రంగాగారి రాక

(స్వకీయవిలేఖరి)

పాలకొల్లు, డిశంబరు 20: —

గోగినేని రంగనాయకులుగారున్న, పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘాధ్యక్షులనను, హరిపూర్ కాంగ్రెసుప్రతినిధుల ఎన్నికలకు ప. గో. జిల్లాలో ఎన్నికోద్యోగి అగు అల్లూరి సత్యనారాయణగారితో నిన్న సాయింత్రం 6-0 గంటలకు యిక్కడకు విచ్చేసిరి. ఎదురుగా జిల్లా సన్మానించిరి.

పశువులసంతబజారువద్ద బహిరంగసభ జరుపబడెను. అల్లూరి సత్యనారాయణగారు అధ్యక్షతవహించిరి. ప్రారంభంలో సత్యనారాయణగారు ఆచార్య రంగాగారిని సభవారి కెరుకపరచుచు రైతులపక్షమున వారు చేసినకు చేయుచున్న సేవను క్రోడీకరించి ఉపన్యాస మివ్వవలసినదిగా రంగాగారిని కోరిరి.

ఆచార్య రంగాగారు లేచి కాంగ్రెసుచరిత్రను క్లుప్తముగా విశదపరచుచు, జనబాహుళ్యమును అంతగా ఆకర్షింపలేకపోయినదని వాయకులు గ్రహించిరనిన్ని, మహాత్ముడు మన గ్రామములకు జని ప్రజలలో నూతనశక్తిని ప్రజ్వలింపజేసి దాస్యవిముక్తికి పాటుపడవలసిన ఆవశ్యకతను విశదీకరించినప్పటికి, అంతగా పని జరగలేదు. ప్రతిమారుమూలకు కాంగ్రెసుసందేశము వ్యాప్తికావలసివున్నది. వర్గాబర్గీ పోరాటములన్నను ఎక్కువపని జరుగును. ప్రతివారును కాంగ్రెసు సభ్యులుగాచేరి కాంగ్రెసును బలకరముగా చేయవలెను. తరువాత బుణవిమోచన బిల్లునుగూర్చి మాట్లాడుచు రైతు బుణవిముక్తుడైనగాని దేశమునకు పాటుపడుటకు అవకాశ మండదు, రైతులు, రయితాంగకూలీలకు చేయుచున్న అన్యాయములు మాని మంచిహృదయముతో చూడవలెనని హెచ్చరించిరి.

దేశమునకు నిజముగా పాటుపడువారికే ఓట్లనొసగుడనిన్ని, పెద్దవారికిన్ని, స్వలాభపక్షులకు యిచ్చుటవలన ఉపయోగ మండదనిన్ని హెచ్చరించిరి. రైతుక్షేమమునకును, కూలీలయోగక్షేమమునకు పాటుపడవారే నిజమైన దేశసేవాపరాయణు లనిరి.

సభానంతరము, ఎలమంచిలిలో జరుగనున్న జమీన్ రైతుసభ కధ్యక్షతవహించుటకు ఆచార్య రంగాగారును, అనుచరులున్ను వెళ్లిరి.

హరిపూరు కాంగ్రెసు ప్రతినిధులు

కటకము, డిసంబరు 20:—

శ్రీమతి మాలతిచౌదరి, షీచందురాయిగార్లు కటకమునుండి హరిపూరు కాంగ్రెసు ప్రతినిధులుగా ఎన్నుకొనబడిరి. శ్రీమతి మాలతిగారికే అత్యధిక ఓట్లు వచ్చినవి. (అ. ప్రె)

సంయుక్తరాష్ట్ర రాజకీయ సమావేశము ఈనెల 30, 31, తేదిలందు జరుగును.

ప్రిన్సిపాలు, డీన్‌లకు ఇకముందు ఆలెనెస్ యొసంగకపోవుట లక్నో విశ్వవిద్యాలయమువారు నిశ్చయించిరి:—





ముద్దులు

మూటగట్టు నవ్వు

పండ్లకు సొగసు

తెల్లగా తళతళలాడు దంతములు మీ నవ్వుకు యే విధముగా అందము గూర్చునో యిచట తెలుపబడినది.

త్వరగా శుభ్రపర్చును

ఉదయము రాత్రియు కోల్‌గేట్ వారి డెంటల్ క్రీంతో పైపండ్లను చిగుళ్ల వైపునుండి క్రిందికి, క్రిందిపండ్లను చిగుళ్ల వైపునుండి పైకి తోముడు. దంతములను ముందు పండ్లను వలయాకారముగా శుభ్రపరచుము.

చిగుళ్లు దృఢపడును

అపుడు కోల్‌గేట్ డెంటల్ క్రీంను కొంచెము నాలుకమీద వేసికొని నీటిని పుక్కిలించుము. బాగా పుక్కిలించి పండ్లద్వారా ఉమ్మివేయుము.

దుర్వాసన లుండవు

మరల మంచి నీటిని పుక్కిలించి ఉమ్మివేయుము. అంతే. ఈ కోల్‌గేట్ పద్ధతివలన మీకు కలుగు సర్ఫలితములు యిచట పటములో చూపబడినవి.



సువాసన



నా బిడ్డ

రక్షింపబడినది

జిల్లాపాపయ్య పాత్రుడుగారి "బాల సంజీవిని" అను ఔషధమును నాలుగు నెలలు మాత్రమే వాడుటచే నా బిడ్డకు పూర్తిగ గుణమిచ్చి నందులకు సంతసించుచున్నాను, లివర్ జబ్బును కుదర్చగల మందును కోరు వారికి నేను ఈ ఔషధమును గట్టిగ సిఫార్సు చేయుచున్నాను.

(సం.) పి. వి. రామన్,
నాగపట్నం.
27 అక్టోబరు 1937

బాలసంజీవిని

రిజిస్టర్డు

లివర్, స్ప్లీన్ జబ్బులన్నిటిని కుదుర్చును

డాక్టర్ పిల్లా పి. పాత్రుడు అండ్ బ్రదర్సు

98-99, బ్రాడీస్‌రోడ్, మైలాపూర్. మదరాసు.

ఏజంట్లు:
సీతారాము జనరల్ స్టోర్సు,
బెజవాడ.

వసంతకుసుమాకరము

అతిమూత్రము, మధుమేహము రాచకురుపులకు దివ్యౌషధము

తులం రు. 2000 కేటలాగు ఉచితము

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

చింతలూరు ఆలమూరు పోస్టు తూ. గో.

శిస్తులు యింకను తగ్గింపవలెను

ప్రొఫెసర్ రంగాగారి విజ్ఞాపనము

భూమిపిస్తు రెమిషనులకు సంతసము

సంటకల్, డిశంబరు 18:—

మదరాసు ప్రభుత్వమువారు ప్రకటించిన భూమిపిస్తు రెమిషనులనుగూర్చి ప్రొఫెసర్ ఎన్. జి. రంగా ఎం. ఎల్. ఏ. గారు ఈక్రింది ప్రకటనము గావించుచున్నారు:—

జరగుచున్న వరదికి భూమిపిస్తులను తగ్గించుచు మదరాసు ప్రభుత్వమువారు కట్టకడపట జారీ చేసిన ఉత్తరువు నాకు చాలసంతోషము కలిగించుచున్నది. 1937 సం॥ జులైమాసములో నేర్పరుపబడియుండిన లాండ్ రెవెన్యూ కమిటీసిఫారసులలో కొంతభాగము మాత్రమే ఉత్తరువులకముగా అమలుపరుపబడుచున్నది ఈసంవత్సరమునకు 75 లక్షల రూపాయలు మాత్రము రెమిషనుయియ్యబడుచున్నది. పూర్వప్రభుత్వమువారు కొన్ని జిల్లాలలో అన్యాయముగా 100 కి 18¾ వంతులు పిస్తు హెచ్చించియుండిరి. కొన్నిజిల్లాల మాగాణిభూములపై 100 కి 12½ వంతులు హెచ్చించియుండిరి. హెచ్చింపబడిన శిస్తును తగ్గించుట ప్రజలకు సంపూర్ణముగా న్యాయము చేయుటగాదని ప్రభుత్వమువారు స్పష్టముగా నంగీకరించుట చాలసంతోష ప్రదము.

తగ్గించుట యొకతగ్గించుట గాదనియు, ఇంకా కొంత తగ్గించినను తగ్గింపవచ్చుననియు ప్రభుత్వము వారు అంగీకరించుటచే రాబోవు బడ్జెటులో సైనను రయితులకు న్యాయము చేయబడునను తలంపున వారి కోర్కెలను నేను యిచ్చట తెలుపుచున్నాను. 1. సెటిల్‌మెంటులో 5-0-0 రూపాయిలనుండి శిస్తును 6-4-0 వరకు హెచ్చించిరి. ఇప్పుడు ప్రభుత్వము వారు దానిని 5-12-0 కు తగ్గించిరి. మిగిలిన 0-8-0 గూడ ప్రభుత్వమువారు తగ్గింపవలెను. 2. మెట్టపొలములపై శిస్తులుగూడ తగ్గింపబడవలెను. తగ్గింపకుండుటకు ప్రభుత్వమువారు నిర్ణయించుట లిష్టకష్టముల పడుచున్న మెట్టతాలూకాల ప్రజలకు అన్యాయము కలుగజేయుచున్నది. 3. 25 ఎకరములకంటె తక్కువ పొలముగల వారిపై క్రొత్తమాగాణికి విధింపబడిన 25 రూపాయిల నజరానా రద్దుచేయవలెను. 4. ప్రస్తుత భూమిశిస్తు విధానమును సంపూర్ణముగా మార్చవలెను. ఒకవర్షము పెట్టుకొని ఆవర్షమునకు మించిన వ్యవసాయరాబడులపై పన్ను విధింపవలెను. పంజాబు, బొంబాయి, మధ్యరాష్ట్రముల ప్రభుత్వమువారు తమవిచారణ సంఘముల నిదివరకే నియమించియుండిరి. మన మద్రాసు ప్రభుత్వమువారుగూడ నిట్లేచేయరా?

(యు, ప్రె)

ఢిల్లీ మహిళాసమాజము

వార్షికోత్సవము

ఢిల్లీ, డిశంబరు 16:—

నేడు గౌరవనీయులగు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గారి ఆధిపత్యముక్రింద ఢిల్లీ మహిళా సమాజ్ వార్షికోత్సవము దరియాగంజి సరస్వతీ భవనమునందు మధ్యాహ్నము 2 గంటలనుండి సాయంత్రము 6 గంటలవరకు కడు జయప్రదముగ జరుపబడును. ప్రప్రథమమున అధ్యక్షురాలు పుష్పమాలాంకృతులు గావింపబడి ఆహ్వానింపబడెను. పురస్త్రీలు చాలామంది విచ్చేసిరి. జాతీయగీతములతో సభ ప్రారంభింపబడెను. ఈ క్రింది తీర్మానములు వారివారి ఉపన్యాసములతో బలపరుపబడి నాగపురమునందు జరుగనున్న అఖిలభారత మహిళాసభవారికి బంపుటకు ఆమోదింపబడెను.

(1) శ్రీమతి సుశీలా, చంద్ దేవిగార్లు:— జపానుచే పలుపబడుచున్న అన్యాయయుద్ధముచే నష్ట, కష్టపడుచున్న చైనా సోదరీమణులతో సానుభూతియున్ను, జపాను రాజ్యాధికారులను యుద్ధమాపు చేయుడని ప్రార్థించుటకు జపాను సోదరీమణులకు విన్నవమున్ను.

(2) శ్రీమతి శర్మాగారి సతీమణిగారు:— ప్రస్తుత హిందూదేశపు ఆర్థికస్థితి గురించియున్ను

(3) మిసెస్ గడోడియా గారు:— రాష్ట్ర భాష హిందీ యుండవలెననియున్ను.

(4) శ్రీమతి ప్రేమవతీగారు:—పాఠశాలలో హిందూస్థానీ ప్రచారము బాగుగా నుండవలె ననియున్ను.

(5) గఫూర్ సుల్తాన్ బేగమ్‌గారు:— స్త్రీ స్వాతంత్ర్యము గురించియున్ను.

(6) మిసెస్ సోహన్‌లాల్‌గారు:— మద్యపాననిషేధము గురించియున్ను, ఉపన్యసించిరి.

రావోవు జనవరిసెల 18-వ తేదీని జరుగనున్న అఖిలభారత మహిళా మహాసభకు, శ్రీమతి అరుణా ఆసఫ్‌అలీ డాక్టరు నటరాజన్ మిసెస్ గడోడియా, శ్రీమతి సి. శేషాబాయి రావు మొదలయినవారలు ఢిల్లీ మహిళాసమాజ్ తరపున ప్రతినిధులగ వెళ్లుటకు నియమింపబడిరి. అంతేమన అధ్యక్షురాలి గంభీరోపన్యాసము ఖద్దరుధారణవిషయమై రాష్ట్రభాషగురించియు శ్రోతలను ఆకర్షింపగలుగజేసెను. (ఒ. వి.)

శ్రీకాకుళం జిల్లాబోర్డు

బారుప పంచాయతీబోర్డు రద్దు

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, డిశంబరు 20:—

మద్రాసు లోకల్ బోర్డ్సు యిన్‌స్పెక్టరుగారు బారుప పంచాయితీబోర్డును ఒక సంవత్సరము వరకు ఏలరద్దుచేయకూడదను నోటీసుపైని శ్రీకాకుళం జిల్లాబోర్డువారు తే 17 దీ సమావేశమునందు సదరు పంచాయతీబోర్డు అభివృద్ధికై 6 నెలలు గడువొసంగుటకు నిర్ణయించిరి.

పలాసామార్కెటులో పన్నులద్వారా వచ్చు మొత్తముతో 100 కి 51 చొప్పున పలాసాపంచాయితీబోర్డునకు ఈ సం॥ రము ఇచ్చుటకు తీర్మానించిరి.

మిలిటూపుట్టివద్ద వారధిని నిర్మించుటకై రు 3876 లు శాంక్షను కాబడెను.

నరసన్నపేట హైస్కూలుకు చేరువగా యున్న స్మశానమును క్రొత్తగా నిర్ణయింపబడు స్థలమునకు 2-2-38 నుండి మార్చుటకు తీర్మానించబడెను.

పాతిమ్మాంలో రూరల్ ఆలోపతిక్ డిస్పెన్సరీ, ఇచ్ఛాపురములో ఆయుర్వేద వైద్యాలయమును లెట్టు కు శాంక్షను చేయబడెను,

జిల్లాబోర్డు స్త్రీసభ్యురాలు శ్రీమతి సింహాద్రి విజయమ్మగారు గత రెండు మీటింగులకు రానందున తొలగింపబడిన సభ్యత్వమును బోర్డుసభ్యులు లేకిరి రెస్టోరుచేసిరి.

ఈ బోర్డులు వివిధప్రాంతములందు షుమారు 601 గ్రామములకు మంచినీటి సదుపాయములు బోరింగునూతులు తదితరమార్గములద్వారా జరుపుకు శాంక్షన్ కాబడెను.

పర్వములు, ఉత్సవములలో జిల్లాపంతులు, ఉత్సవములు క్లాసిపైచేయు నిమిత్తము గేదెల చంద్రయ్యనాయుడు, హెచ్. సూర్యారావు నాయుడు, గిడుగు సీతాపతిరావుపంతులు, బి. అప్పలస్వామినాయుడుగార్లతో కమిటీ యేర్పడెను,

నాపడాలో మలేరియా జ్వరముచే బాధితులగు నున్న బీదప్రజల ఆశ్రమమునకై బోర్డువారు రు 200 లు సాంక్షను చేసిరి.

చర్చిలో బ్రహ్మమతోపన్యాసము

బరంపురం, బ్రహ్మమతప్రచారకులును సుప్రసిద్ధ దేశభక్తులగు, శ్రీయుత జయంతి వెంకట నారాయణపంతులుగారి దినము ఉదయం అమెరికన్ బాప్టిస్టుక్రిస్టియన్ చర్చిలో బ్రహ్మమతము-జాని ఆదర్శములనుగూర్చి యుపన్యసించిరి.

రాజమండ్రి

ప్రాథమికోపాధ్యాయ సమితి

రాజమండ్రి, డిసెంబరు 20:—

రాజమండ్రి ప్రాథమికోపాధ్యాయ సమితి యాజమాన్యమున 19-12-1937 రాత్రి 8 ఘంటలకు రాజమండ్రి జామిపేట మ్యునిసిపల్ హైయరు ఎలిమెంటరీస్కూలు ఆవరణలో మహారాజశ్రీ దెందులూరి రామమూర్తిగారి (డిప్యూటి ఇన్‌స్పెక్టరు) అధిపత్యమున మహాజనసభ జరుపబడినది. సుమారు 100 మంది హాజరైరి. క్రొవ్విడి లింగరాజుగారు, వార్షికపద్దును గురించి, మద్దూరి అన్నపూర్ణయ్యగారు - యితరదేశముల ప్రాథమికవిద్యను గురించి, ఉపాధ్యాయుల కర్తవ్యమునుగురించి గాడేపల్లి సూర్యనారాయణ శర్మగారు- వార్షికపద్దును, మద్యపాననిషేధమును గురించి ఉపన్యసించిరి.

నర్సాపురంలో స్త్రీపునర్వివాహము

నర్సాపురం, డిశంబరు 21:—

ఈనెల 7 తేది మంగళవారం రాత్రి 7-30 లకు స్త్రీపునర్వివాహ సహాయ సంఘంవారి యాజమాన్యమున వీరి భవనమందు బ్రహ్మశ్రీ యస్. నారాయణాచార్యులు గారికిన్ని విశాఖపట్నం రాజమ్మ అనువధువునకున్ను అతివైభవముగా శాస్త్రసమ్మతముగా హిందూ లాప్రకారం వివాహం జరపబడినది. (ఒ. వి.)

కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నిక : అభ్యర్థులకు హెచ్చరిక

ఏలూరు, డిసెంబరు 21:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారి తీర్మానము ననుసరించి హరిపూరు కాంగ్రెసు ప్రతినిధుల స్థానములకు పోటీచేయదలచిన అభ్యర్థులు ఒక్కొక్కరు 2 రు. వంతున అభ్యర్థి రుసుము చెల్లించవలసియుండునని పశ్చిమగోదావరి కాంగ్రెసు ఎలెక్షన్ ఆఫీసరు తెలియజేసిరి.

ఎమ్మిగనూరులో కలవు

ఎమ్మిగనూరు, డిశంబరు 20:—

బళ్లారిజిల్లా ఎమ్మిగనూరు డివిజనులో కలవు ఎక్కువగ నున్నదనియు అందు ముఖ్యముగ నందవరం ఫిర్కాయందు పశువులు మేత లేక మాడిపోవుచున్నదనియు జనులు కలవుబాధనుండి తప్పించుకొనుటకు వేరే స్థలములకు కూడా వెళ్లుచున్నారనియు, కలవువలన బాధితులగువారికి సహాయమొనర్చుటకు ప్రభుత్వ రెవిన్యూబోర్డు అధికారులు డివిజనుకు స్వయముగా వచ్చి పరిస్థితులను తెలిసికొనే కార్యాలోచన మొనర్పవలెననియు ఎమ్మిగనూరు కలవు బాధితుల సహాయ కమిటీవారు లేఖ వ్రాసిరి.

గౌ॥ టి. ప్రకాశంగారి పర్యటనము

కడపజిల్లా కాంగ్రెసుఅధ్యక్షుని ప్రకటన

గౌ. రెవిన్యూమంత్రిగారు టి. ప్రకాశం పంతులు ఈనెల 25-26 తేదులందు ఈక్రిందిప్రదేశములందు పర్యటనము గావించెదరు.

25—12—37

కోయిలగుంటకు	ఉ 8-30	
జమ్మలమడుగు	,, 10-30	
ప్రొద్దుటూరు	,, 11-45	
కడపటవున్	సా. 3	
నందలూరు	,, 4-30	
రాజంపేట	,, 5	రాత్రివిశ్రాంతి

26—12—37

కోడూరు	ఉ 8-30	
ఎల్లంపేట	,, 11	
సిద్ధవటం	సా. 3	
బద్వేలి	,, 5	రాత్రివిశ్రాంతి

27 తేది ఉదయం నెల్లూరుజిల్లా

టి పేరంనాయుడు
అధ్యక్షుడు

శేకూరులో జాతీయపతాకప్రతిష్ఠాపన

శేకూరు గ్రామపంచాయతీబోర్డు భవనమునిదను, శ్రీబాలసరస్వతీ గ్రంథాలయభవనమునిదను, లోకలుఫండు ఆయుర్వేద డిస్పెన్సరీ భవనమునిదను కత్రి 17 తేది సాయంత్రము 4 గంటల వేళ గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులు మ. రా. రా. శ్రీ పాతూరు సుబ్బయ్యగారిచే జాతీయపతాకములు నెలకొలుపబడినవి. (ఒ. వి)

ఆంధ్రదేశ ఋణదాతల సభ

బందరు, డిశంబరు 20:—

ఆంధ్రదేశ ఋణదాతలమహాసభ ఈనెల 23వ తేది గురువారము మధ్యాహ్నము 2 గంటలకు మచిలీపట్టణములో జరుగును. శ్రీయుత కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారు మహాసభాధ్యక్షులుగను శ్రీయుత మెర్ల రామన్నచౌదరిగారు మహాసభా ప్రారంభకులుగను నుండెదరు. (ఒ. వి)

దక్షిణవిశాఖపట్నం రైతుసంఘము

తెర్లాం, డిశంబరు 19:—

ఈనెల 27 తేదీని మధ్యాహ్నం 4 గం.లకు సాలూరుతాలూకా రామభద్రపురములో దక్షిణ విశాఖజిల్లా రయితుసంఘ కార్యనిర్వాహకులు సమావేశమగుదురు. జమీందారీ విచారణ సంఘము వారియెదుటసాక్ష్యమిచ్చుటనుగూర్చి చర్చింతురు.

యన్. నరసింహమూర్తి
ప్రధానకార్యదర్శి

లేఖలు

ఆంధ్రరాష్ట్రం మద్రాసు ప్రధాని

(ఆంధ్రపత్రికానంపాదకులకు)

ఆర్యా! ఆంధ్రా యూనివర్సిటీ కాన్వకేషన్ అడ్రెసు యివ్వటానికి యీ మధ్య ప్రధానిగారు విశాఖపట్నం రావలసివచ్చింది. ఎంత చెవులు మూసుకున్నా, మధ్యస్థేమనులలోను, విశాఖపట్నంలోను ఆంధ్రరాష్ట్రంపేరు వినక తప్పింది కాదు. మనప్రధానామాత్యులకు విశాఖపట్నంలో ఆంధ్రమహాశయులు కొందరు ఆంధ్రరాష్ట్రాన్ని గురించి మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నిస్తే వారిట్లా సెలవిచ్చారట:

"ప్రధానమంత్రిగా నాకేటువంటి ఉద్దేశాలు లేవు, ఫక్తు రాజగోపాలాచారిగారు ఆంధ్రరాష్ట్రానికి నేను సుముఖుడనే! అయితే ... ... ప్రస్తుతం మద్రాసు రాజధానిని భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించడ మంతమంచిది కాదేమో నని నా నమ్మకం."

ఈ అసోసియేటెడ్ ప్రెస్ వార్త 'హిందూ' పత్రికలో చూచినట్లు నాకు జ్ఞాపకంలేదు; నేను 'లీడరు' (అలహాబాదు) పత్రికలో చూశాను.

ఇంతకు నేను చెప్పేదేమంటే, రాజగోపాలాచార్లుగారు ఆంధ్రరాష్ట్రాన్ని గురించి వారికున్న అభిప్రాయాల్ని ఎంతవరకు మార్చులేదని, అఖిలభారత కాంగ్రెసుకమిటీ ఆంధ్రరాష్ట్రనిర్మాణానికి తగు ప్రయత్నం చేయవలసిందని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ప్యాసుచేసినా, రాజగోపాలాచార్లుగారింకా వెనకటిధోరణిలోనే మాట్లాడుతున్నారు. వారివ్యక్తిగతమైన నిష్పక్షపాతాభిప్రాయాలు, ప్రధానమంత్రిగా ఆచార్లుగారుంచుకోవలసినపదభిప్రాయాలకు చాల ప్రతిబంధకంగా ఉన్నాయి. సక్రమంగా యింతంతలు జరిగినా రాజగోపాలాచార్లుగారింకా యిట్లా మాట్లాడటం కేవలం అఖిలభారత కాంగ్రెసు కమిటీ తాఖీదు ధిక్కరించడంగాక మరేమిటి? వారివ్యక్తిగతమైనఉద్దేశాలు ఆంధ్రరాష్ట్రతీర్మానానికి అడ్డురాకుండా ఉండేందుకు ఏదైనా మార్గముందా? దానికి కచ్చితమైన భావివ్యవస్థ సమర్థులొక్క పట్టాభిగారుమాత్రమే కనబడుతున్నారు.

యం. వి. కృష్ణారావు.

ముస్తాబాదలో అగ్నిప్రమాదము

ముస్తాబాద, డిశంబరు 18:—

గన్నవరం తాలూకా ముస్తాబాద గ్రామము పెదమాలపల్లిలో 19-12-37 తారీఖున సాయంత్రం 3 ఘంటలకు అగ్నిచెలరేగి 80 యిండ్లు దహనమైనవి. ఆ సమయమున యిండ్లలోపల యెవరు లేనందువల్ల ధాన్యం, పేరుసెనగ సామాను వగైరాలున్నూ 2, 3 పశువులు, కోళ్లు దహనమైనవి. అర్ధరాత్రి చలిగాలిలో పసిపిల్లలతో చెట్లనీడ గడపవలసివచ్చెను. సుమారు నష్టము రు 10 వేలుండునని అంచనా వేయబడెను. ఆ బీదజనుల విచారముచూడలేక మా గ్రామ తాణాదారగు శ్రీ దామెర వెంకటరావుగారు భోజనము పెట్టించిరి. గ్రామస్థులు తగుసహాయము చేయుచున్నారు. జిల్లా హరిజన సేవాసంఘమువారు సహాయము చేయగలందులకై మనవిచేయుచున్నాను. (ఒ.వి.)

గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘం

తెనాలి

కాంగ్రెస్ సభ్యత్వ (బి) ఫారము సర్టిఫికేట్లు కొంతమంది సభ్యులకు చేర్చు బాధ్యతనహించి తీసుకొనిపోయి గ్రామాదులయందు యివ్వనట్లు కార్యాలయమునకు తెలియవచ్చినది. సదరు సభ్యులు (బి) ఫారము సర్టిఫికెట్లు పొందకపోయినను కాంగ్రెస్ ప్రతినిధుల యెన్నికలసమయమునందు జాబితాలో పేరు ఉన్నయెడల ఓటుయిచ్చుటకు అర్హులుగాన కాంగ్రెస్ సభ్యులు యీ సమాచారము తమ స్నేహితులకు తెలియజేయ ప్రార్థన.

వి. వి. కృష్ణయ్య
కార్యదర్శి



క్లెముల శీఘ్ర పరిష్కారము

స్టార్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మేనేజింగు డైరెక్టరుగారికి మద్రాసు.

ఆర్యా,

నా భర్తగారైన కర్నూలు కాపురస్తులు గజ్జల తిమ్మయ్యగారు మీ కంపెనీలో తనజీవితమును సె 1741 రు పట్టాక్రింద వెయ్యి రూపాయిలకు భీమాచేసి చనిపోయిరందున సదరు భీమా ధనము క్రింద మీరు మీ బళ్లారి సూపరింటెండెంటు కె. వేణుగోపాల చెట్టిగారిద్వారా మద్రాసు ఇండియన్ బ్యాంకికైకి రు 998-4-0 లకు యిచ్చిన చెక్కును సంతోష పూర్వకముగ స్వీకరించితిని.

నేను క్లయిము కాగితములు వారసత్వపు సర్టిఫికెట్టు పంపిన మరుసటి క్షణమే మీరు నా క్లయిము పరిష్కరించినందున నేను కృతజ్ఞురాలను. నేను స్త్రీ నైనప్పటికిని భీమా ధనమును మీవల్ల పొందుటకు ఎట్టి కష్టమును పడలేదు. నాకున్నూ, నా మైనరు పిల్లలకున్నూ కష్టకాలములో మీరుచేసిన సహాయమును నేను మిమ్ములను అభినందించుచూ ఒక వెయ్యిరూపాయిలకు నేను నా జీవితమును మీ కంపెనీలో భీమాచేయుటకు దరఖాస్తును ఈరోజున యిచ్చితిని.

ఇట్లు
శ్రేయోభిలాషి
సం॥ గజ్జల సుభద్రమ్మ.

కర్నూలు
12—12—1937

పైన ఉదహరింపబడిన యోగ్యతాపత్రము మేము జేయు ఆహార సేవకు తార్కాణము. మీరు భీమాచేయునపుడు మాతో సంప్రదింపుడు. అభివృద్ధి సూచకమైన యీ దిసువ అంకెలను పరికింపుడు.

ఇప్పటికి చేరిన భీమా దరఖాస్తులు	రు	45 లక్షలు
జారీచేయబడిన పట్టాలు	,,	33 లక్షలు
కిస్తీల ఆదాయము	,,	145000
చెల్లించిన క్లెములు	,,	380000
గవర్నమెంటు ధరావతులు	,,	182900
మొత్తం ఆస్థులు	,,	300000

ఆంధ్ర జిల్లాలలోను నైజాం రాష్ట్రములోను ఏజంట్లు కావలెను

వివరములకు

కె. వేణుగోపాలచెట్టిగారు B. A. B. L.
సూపరింటెండెంటు, బళ్లారి.
యస్. సుబ్రహ్మణ్యంగారు B. A.
బ్రాంచి శిక్షకుడు, హనుమకొండ,
(నైజాం రాష్ట్రములు)
గంగరాజు మల్లిఖార్జునరావుగారు
చీఫ్ ఏజెంటు బెజవాడ,
చొదిమెల్ల అన్నపూర్ణేశ్వరరావుగారు
చీఫ్ ఏజంటు విశాఖపట్టణము,
దొంతరాజు రామకృష్ణయ్యగారు
బ్రాంచిమేనేజరు. గుంటూరు.

నండూరు రామకృష్ణారావుగారు
ఆర్గనైజింగు కార్యదర్శి. ఏలూరు.
డి. సూర్యనారాయణగారు B.A.B.E.D
బ్రాంచిమేనేజరు, రాజమండ్రి
గోవిందలూరి సూర్యప్రకాశ్‌గారు
బ్రాంచిమేనేజరు. భోజ్జిల్లిపేట బందరు
కోటమర్తి సూరమ్మగారు
చీఫ్ ఏజెంటు; భీమవరం.

మురళీ అండ్ కంపెని
చీఫ్ ఏజెంట్సు. తెనాలి.

చెరుకుగడల గానుగమిషను చెరుకుగడల గానుగమిషను

73 సం॥ నుండి వేరుగాంచినది.

హిందూదేశము సందే కాక దక్షిణ ఆఫ్రికాలో గూడ వాడబడుచున్నవి



కోరినవారికి కేటలాగు ఉచితముగా పంపబడును.

FAKIR CHAND DASS MISTRY & SONS,
143/144, Belilious Road, Howrah, Calcutta.
Phone 238, Horah.

"ఆలస్యాత్ అమృతం విషం"

"నిర్బంధముగ ఈసమస్యను పరిష్కరింపక తప్పదు"

"ఈచట్టము శాసనమైనయెడల ఋణపరిష్కారబోర్డులు
సజీవములు సంస్థలగును"

మద్రాసు చట్టసభలో ప్రధానిరాజాజీ ప్రసంగము

సెలెక్టుకమిటీ సభ్యులు ఎన్నుకొనబడుట

చర్చావివరములు

మదరాసు, డిసెంబరు 22:—

ఋణపరిష్కార చట్టమును పరిశీలించుటకుగాను, నిన్న సాయంత్రము మద్రాసు చట్టసభవారును (కౌన్సిలు) అసంబ్లీవారును జాయింటు సెలెక్టుకమిటీని నియమించిరి.

చట్టసభ తరఫున గల ఏడు స్థానములకును ఈ క్రింది సభ్యులు ఎన్నుకొనబడిరి.

(1) సర్ మహమ్మదు ఉస్మాన్, (2) డా॥ పి. జె. థామస్, (3) టి ఎ. రామలింగం చెట్టియార్. (4) బి. భీమారావు, (5) కె. వి. శ్రీనివాస అయ్యంగారు, (6) కె. మాధవమీనన్, (7) లక్కరాజు సుబ్బారావుగార్లు.

(అసెంబ్లీ) ఈ క్రిందివారి నెన్నుకొనిరి:—(1) అప్పాదురై పిళ్లై, (2) అబ్దుల్ హమీద్ ఖాన్, (3) జి. కృష్ణారావు, (4) కె. ఆర్. కరంతు, (5) టి. ఎన్. రామకృష్ణారెడ్డి, (6) గౌ॥ వి. ఐ. మునుస్వామిపిళ్లై, (7) గౌ. సి. రాజగోపాలాచారిగార్లు.

జాయింటు సెలెక్టుకమిటీవారు ఈ నెల 27 తేదీన సమావేశమై చట్టమును పరిశీలించుటకు ప్రారంభించెదరు,

చట్టసభ తిరిగి జనవరి 31 తేదీనను, అసెంబ్లీ జనవరి 27 తేదీనను సమావేశమగును.

మదరాసు, డిశంబరు 22:—

మద్రాసు చట్టసభవారు నిన్న మధ్యాహ్నము పలహారానంతరము 2-45గంటలకు సమావేశమైనపుడు, ఋణపరిష్కారచట్టమును పరిశీలించుటకు జాయింటుసెలక్టు కమిటీని నియమింపవలెనను ప్రతిపాదనమును గురించి ఇంకను చర్చజరిగెను. మంజయ్యహెగ్డేగారు ప్రతిపాదనను బలపరచిరి.

రా. బ. ఎం. రామకృష్ణారెడ్డిగారు ప్రతిపాదనను బలపరచుచు, ఎంతయోకాలమునుండి, దిక్కులేక అల్లాడుచున్న వ్యవసాయకుల కష్టములను కాంగ్రెసు పక్షమువారు. ఇవుకు అధికారము నకువచ్చి, ఆలించి నివారింప బూనుకొనినందులకు హృదయపూర్వకముగ సంతోషమును ప్రకటించిరి. ఈచట్టము చాలగొప్పదియ్యు నొనర్చుచున్నదను విషయము నిజమే. ఈచట్టమువలన కొందరికిపుడు తాత్కాలికముగ కష్టములకలుగవచ్చును. కాని కాలక్రమమున నీకష్టములే వారికి శుభదాయకములగ పరిణమించును. ఈచట్టమునందు ప్రభుత్వము వారింతవరకును నిలువయున్నవడ్డీ బాకీనంతను రద్దుచేసిరి. చెల్లింపలేని రైతుల సందర్భమున నిది న్యాయమే కాని చెల్లింపగలరైతుల సందర్భమున గూడ రద్దు చేయుట న్యాయముగాదు. అందు ముఖ్యముగ ఋణదాతగూడ వ్యవసాయకుడే యైనపుడు ఆతనిస్థితి మరింత కష్టమగును. ప్రభుత్వమువారు వడ్డీబాకీలను రద్దుచేసిరి. బాగుగనేయున్నది. కాని మిగిలిన అసలుబాకీలను చెల్లించుటకు అవసరమగు ఆర్థికసౌకర్యములగూడ నొసగవలెను అట్టి సౌకర్యములున్నయెడల, ఋణదాతలుగూడ, వడ్డీని వదలుకొనుట కెక్కువ ఆక్షేపింపరు. చాలమంది సంతోషముతో అంగీకరింపవచ్చును. అటులగాక, మిగిలిన 'అసలు'ను రాబట్టుకొనుటకుగూడ ఋణదాత కోర్టునకు పోయి ఆస్తిజేలము జేయింపవలసి వచ్చుచో ఆతని స్థితి చాల కష్టమగును. తీసుకొనినదానికంటె రెట్టింపు చెల్లించియున్నయెడల బాకీ రద్దుగావలెను సిద్ధాంతమున కెక్కువ ఆక్షేపణ యుండరాదు. రామలింగారెడ్డిగారు ముగించుచు జమీందారీశిస్తు బాకీలనురద్దుచేయుటవలన, జమీందారులకు చాల నష్టములగుననియు, ఒక్క తిరుపతి దేవస్థానమే జమీందారీలో రు 40 లక్షలవరకు శిస్తుబాకీల కోలుపోవుననియు, అందుచే, పేమ్కుసులోనైన కొంతభాగమును ప్రభుత్వమువారు జమీందారులకు మంజూరుచేయవలెననియు నుడివిరి.

బి. నారాయణస్వామినాయుడుగారు (జస్టిసు) చట్టమును పూర్తిగ బలపరచి దానినింకను విశాలమొనర్పవలెనని దెలుపుచు ప్రతికూల విమర్శలను ఖండించిరి. వ్యవసాయ పరిశ్రమపై ఋణభారము దుర్భరముగ నున్నదనియు, దానిని తొలగించినగాని పరిశ్రమ కోలుకొనజాలదనియు ప్రతివారును అంగీకరింపక తప్పదు. 1930 సంవత్సర ప్రాంతమున రెండుయుద్ధములు భూమిని విక్రయించిన తీరు ఋణ మిపుడు, రెట్టింపు విస్తీర్ణమును విక్రయించినదే గాని తీరకున్నది. అందుచే ఋణభారమును వెనుకటిస్థితికి, తీసుకొని రావలెన్నను, ఋణ మొత్తముల చాలవరకు తగ్గించవలసియున్నది రాష్ట్రీయ ప్రభుత్వమువారి ఆదాయము ఇంచుమించు పూర్తిగ వ్యవసాయ పరిశ్రమపై నాధారపడియున్నది. ఆపరిశ్రమ క్షీణించిన యెడల, ప్రభుత్వ ఆర్థికస్థితిగూడ శిథిలమైపోవును. కనుక, అట్టి పరిస్థితులు సంభవించుచుండ ఏప్రభుత్వమును చూచుచు నూరకొనజాలదు. చిన్నరైతులకు ఋణభారమును నివారించుట సరియే. పెద్దరైతులు ఋణములను ఎందుకు తగ్గింపవలెనని కొందరాక్షేపించిరి. కాని ఈసందర్భమున చూడవలసినది రైతు ఎట్టివాడను విషయము గాదు. వ్యవసాయపరిశ్రమ ఈఋణభారమును భరింపగలదా లేదాయను విషయమును మాత్రమే గమనింపవలెను. భరింపలేదను విషయము నిర్వివాదము.

నారాయణస్వామిగారికను ప్రసంగించుచు, చాల పంచాయితీలు కేవలము గ్రామములే యనియు, అందు నివసించువారు వ్యవసాయకులే ననియు, అందుచే స్థానికసంస్థలకు పన్నుచెల్లించు మాత్రమున చట్టము ఒసగు సౌకర్యములను రైతులు నిరాకరింపరాదనియు, అట్టి పంచాయితీలలోనున్న రైతుల ఆస్తిని చట్టమునుండి మినహాయింపరాదనియునుడివిరి. చట్టమునందు రైతులకొసగబడినసౌకర్యములనింకను విశాలమొనర్పవలెననియు, ఇర్వదేలిన ఋణములత్రీర్మానమునకు ప్రభుత్వమువారు మరియొక చట్టమువలన నైనను, పరపతిసౌకర్యములనొసగవలెననియు నుడివిరి. సహకారసంఘములకు అప్పులకుగూడ చట్టమును వర్తింపజేయవలెననిరి.

నారాయణస్వామినాయుడుగారు ముగించుచు చట్టమునందు, సామ్యవాద సిద్ధాంతములు ఏమాత్రమును తనకు కన్పించుటలేదనియు మంత్రివర్గమువారు భూమిధరలతో పరిపమానముగ అసలు బాకీలనుగూడ తగ్గించుటకు యత్నించినయెడల అందు సామ్యవాదముండవచ్చుననియు, అట్టి దేదియు జరుగలేదనిరి. జమీశిస్తు బాకీలను రద్దుచేయుటకు మరతు లేర్పడుపబడెననియు ఇంకవలన జమీందారుల శిస్తువసూళ్లు సులభ మెనర్పబడెననియు, జమీందారులందరు హర్షింప దగునేగాని ఆక్షేపింపరాదనియు నుడివిరి. కాంగ్రెసు మంత్రివర్గమువారధికారమున నున్నప్రస్తుత స్థితి నుపయోగించుకొని, జమీందారులు, రైతులతో అన్యోన్యభావము నేర్పరుచుకొనుటకు ప్రయత్నింపవలెననిరి. (హర్షధ్వనులు)

జె. ఎ. సాల్డానాగారు (క్రైస్తవ-స్వతంత్ర) ప్రతిపాదనను బలపరచుచు, మంత్రివర్గమువారు రైతుల కొనర్చు సౌకర్యములలో నిది మొదటిది మాత్రమేయని తాను భావించుచుంటి ననియు, దీని తరువాత నింకను మరికొన్ని సౌకర్యముల నొసగవలెననియు నుడివిరి.

ఋణభార నివారణమునకు చట్టమున గావింపబడిన సూచనలు చాల మితముగ నున్నవనియు, ఈ మాత్రమైన లేనియెడల ప్రజలలో కాంగ్రెసు వారికి గూడ పలుకుబడి తగ్గి, పరిస్థితులు మరింత తీవ్రములై సామ్యవాదము ప్రబలుటయు కమ్యూనిస్టులు అధికారమునకు వత్తురనియు అపుడు విప్లవకరమగు చట్ట నిర్మాణము జరుగు పరిస్థితులేర్పడుననియు హెచ్చరించి అట్టినిమ పరిస్థితులు సంభవింపకుండ కాంగ్రెసు మంత్రివర్గము వారిచట్టమువలన నివారించుచుండిరనిరి. అపలుకు రెండు రెట్లు ముట్టినచో బాకీపూర్తిగ రద్దగుట న్యాయము. బొంబాయి మొదలగు ఇతర రాష్ట్రములందు చాల కాలముగ అమలు నందున్నదనియు ఈరాష్ట్రమునగూడ నాసిద్ధాంతమును ప్రవేశపెట్టుట మంచిదనియు నుడివిరి. ఈచట్టమువలన ఒడంబడికల పవిత్రత భంగపరచబడెనను వాదము నిరాధారమైనదనియు, వడ్డీని తగ్గించునట్టి శాసనము నిదివరకెన్నియో గావింపబడెననియు, ఈ చట్టము క్రొత్తగాదనియు పల్కిరి. టి. ఏ. రామలింగంచెట్టిగారు, యీ బిల్లును సమర్థించుచు, ఋణభారమున మునిగియున్నరైతులను కాపాడుటకు యేదోవొక బిల్లు రావలసిన అవసరమున్నదని చెప్పి, యీబిల్లు అభిప్రాయములను వివరించుచు, యీ బిల్లును అస్యుపయోగకరముగ చేయుటకు సెలెక్టు కమిటీవారే పరిశీలించి సవరణలను చేయవలయు నని చెప్పిరి

తరువాత సర్. మహమ్మద్ ఉస్మాన్‌గారు యీబిల్లు ప్రకటనపట తాముకూడ అంగీకరిస్తున్నామని చెపుతూ, వివిధతరగతుల ప్రజలకు సౌకర్యాన్ని కలగజెయ్యడానికి సెలెక్టు కమిటీవారు తగిన ప్రయత్నములను చేయవలయునని కోరిరి.

ప్రధానమంత్రి

ప్రధానమంత్రిగారు తరువాత యిట్లుపన్యసించిరి.

చాలమంది చేసిన సహాయకరములగు వ్యాఖ్యానములకు నేను కృతజ్ఞత తెలుపుచున్నాను అవసరములను, ముఖ్యులను అగు విషయములను గురించి సెలెక్టు కమిటీవారు విచారణ చలిపెదరు. ఈ చట్టమును ప్యాసు చేయించుటే మా ప్రధానాశయము కాదు. ఈ చట్టము వలన అందరికిని సహాయము కలుగవలయు ననునది మా ప్రధానాశయము, ఎలక్షను సమయములలో గ్రామీణ ఋణభారమును తొలగించెదమని మేము ప్రజలకు చేసిన వాగ్దానమును తప్ప మరొకదానిని యిప్పుడు మనసున పెట్టుకొనవలసిన కర్తవ్యము లేదు. ఈ బిల్లు కాని, యింకొక బిల్లును కాని ప్యాసు చేయించెదమని మేము మెప్పుడును ప్రజలకు వాగ్దానము చేయలేదు.

ఈ బిల్లువలన కొంతమందికి లాభము కలిగినను కొంతమందికి నష్టము కలుగునని సర్ కె. వి. రెడ్డిగారు చెప్పినారు. తమ చేతినుండి ఖర్చుపెట్టుటకు ప్రభుత్వమువద్ద ధన భాండారము లేదు. ఒకరి దగ్గర తీసుకొని మరొకరికి యివ్వవలసిన ధర్మకర్తవంటివారము మేము. ఈ బిల్లును ప్యాసు చేయించుటకు, అంగీకరించవలసినదని ప్రజాప్రతినిధుల నందరను మేము అడుగుచున్నాము కాన, యీబిల్లును ప్యాసు చేయించుటలో బందిపోటుతన మేమియును లేదు

వితర్కవాదములను, కష్టములను యీ బిల్లురానవచ్చునను సంగతిని మే మెరుగక పోలేదు. ప్రస్తుత పరిస్థితులలో మేము చేయగలిగినంత చేసితిమి—

ఊహాపాత్రము లగు కష్టములను వర్ణించుట చాల సులభము కాని నిజమగు కష్టములను గమనించినచో పరిస్థితులు వేరుగానుండును

గవర్నరులును, గవర్నరు జనరలును యిట్టి బిల్లులకు సమ్మతించరేమో యను సందేహములను ఈసభలో కొందరు వెలిబుచ్చిరి. తమ తమ విషయములలో జాగ్రత్తగా నుండుట గవర్నరులు ఎరుగుదురు. వారికి మరొకరు సలహా యివ్వవలసిన అవసరములేదు.

నిర్బంధవిధానములను, పిచ్చికవిధానములను యిప్పుడు చర్చించవలసిన అవసరము లేదు. కొన్ని సంవత్సరములకు పూర్వము ఆచరణ సాధ్యమైనది, నేడు ఆచరణసాధ్యము కాకపోవచ్చును. ఈ బిల్లు ప్యాసయి, శాసనమైనచో ఋణపరిష్కార సంఘములకు గూడ చాల పత్తువ కలుగవచ్చును.

ఈబిల్లును ప్యాసుచేయించుటకు మే చాల త్వరపడుచున్నామని కొందరు సభ్యులు పలుకుచున్నారు. ఇంతకాలము ఊరకనే ఉన్నాము. ఇప్పుడు త్వరపడవలసినదే. లేనియెడ చాల నష్టము కలుగును. క్లారోఫాను నిచ్చినతరువాత ఆపరేమను చేయవలయునే గాని, ఆలసించరాదు నేను ఆనుకొన్నంతకన్న ఎక్కువగానే, యీ బిల్లుయెడల ఆమోదము కనబరచిన ఈ సభవారికి నేను కృతజ్ఞుడను

ఉపన్యాసము అయినతరువాత, సర్ మహమ్మద్ ఉస్మాన్, డాక్టర్ పి జె థామస్, టి. ఏ. రామలింగచెట్టియార్, బి భీమారావు, వి. శ్రీనివాస అయ్యంగార్, కె. మాధవమీనన్, ఎల్. సుబ్బారావుగార్లను సెలెక్టుకమిటీ సభ్యులుగా నామినేషను చేయుచు ప్రధానమంత్రిగారు ప్రతిపాదించిరి పతిపాదన ఆమోదింపబడెను.

ఈకౌన్సిలు 1938 జనవరి 31 తేదీన సమావేశమగునని అధ్యక్షులు ప్రకటించిరి.

నాగపూరు మునిసిపలుఎన్నికలు

కాంగ్రెసుపార్టీకి మెజారిటీ వచ్చుట

నాగపూరు, డిసెంబరు 21:—

నాగపూరు మునిసిపాలిటీ 40 స్థానములలోను 38 స్థానముల ఎన్నికఫలితములు తెలిసినవి. కాంగ్రెసుపార్టీ 36 స్థానములకు పోటీసలిపెను. ఇంతవరకు 26 స్థానములు కాంగ్రెసుపార్టీకి వచ్చినవి. మిగతాస్థానములు స్వతంత్రపార్టీకి వచ్చినవి. కాంగ్రెసువారు నిలువబెట్టిన నాలుగు ముస్లిం స్థానములలో ఒకస్థానమున అఖండవిజయము కలిగెను. ఈవార్డులో హిందూవులసంఖ్య ఎక్కువగా ఉన్నను కాంగ్రెసు ముస్లింఅభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చినవి.

స్త్రీలలో కుమారి అవిగారొక్కరే విజయము గాంచిరి. ఈమె స్వతంత్రపార్టీకి చెందినది. జనరలువార్డులో ఈమెతో పోటీచేసిన నలుగురు ఓడిపోయిరి. (ఆ. ప్రె.)

మద్రాసు అసెంబ్లీలో కొరానుప్రార్థన

ఋణపరిష్కారచట్టపరిశీలనకు
సెలక్టుకమిటీ నియామకము

అసెంబ్లీ మరల జనవరి 27 వ తేదీని
సమావేశ మగును

మదరాసు, డిశంబరు 22:—

మదరాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ నిన్న సాయంత్రము 5 గంటలకు గౌ॥ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను సమావేశమైనది.

అధ్యక్షులు సభకు వచ్చుటతోడనే బషీరు అహమద్ సయ్యద్‌గారిని కొరానునుండి ప్రార్థన చదువవలసినదని కోరిరి. సభ్యులందరును లేచి నిలుచుండగా బషీరు అహమద్ సయ్యద్‌గారు కొరానునుండి ప్రార్థనచేసిరి. అనంతరము శ్రీమతి లక్ష్మీశంకరయ్యగుగారిని 'వందేమాతరం' గీతమును పాడవలసినదని అధ్యక్షులుకోరగా శ్రీమతి లక్ష్మీశంకరయ్యరుగారు వందేమాతరం గీతమును పాడిరి. లాల్ జానుగారు, వందేమాతరం ప్రార్థన జరుగునప్పుడు హాజరుండిరి.

ఒకసభ్యుడు ఆ విషయమును స్పీకరుగారికి తెలియపరచిరి.

స్పీకరు:— ఈవిషయములో నేనింకనురూలింగు యివ్వలేదు. ఈ విషయమును చర్చించుటకు లేపు కౌన్సరెన్సు జరుగును.

లాల్ జానుగారు లేచి, తమకు అర్థము కాని భాషలో చదివిన ప్రార్థనలకును, తమ మతమునకు సంబంధించిన ప్రార్థనలకును తాము లేచినిలుచుండ దలచలేదని పలికిరి.

ప్రార్థనలకు లేచి నిలుచుండవలసినఅవసరము సభ్యులెవరికిని లేదనియు, లేపు కౌన్సరెన్సు జరిగిన తరువాత తమాభ్యర్థనమును శాసనసభలో కరిగింతుమనియు, అప్పుడు సభవారు యీ విషయమై చర్చించవచ్చుననియు గౌ. సాంబమూర్తిగారు పలికిరి.

అబ్దుల్ హమీద్ ఖాన్‌గారు లేచుబోగా, యీవిషయమై ప్రస్తుత మేమియును చర్చించనక్కర లేద స్వీకరుగారు తెలిపిరి.

ప్రశ్నోత్తరములు

తరువాత ప్రశ్నోత్తరములు జరిగినవి. పోలీసు వారు దీపావళి పండుగ, శాంతి మొదలగు పండుగలకును, పోలీసు వ్యాయామక్రీడలకును ప్రజలనుండి చందా లు వసూలు చేయుచున్నారను సంగతి ప్రభుత్వమువారు ఎరుగుదురా అనియు, అట్టి అచారములను మాన్పించుటకు ప్రభుత్వమువారు శ్రద్ధతీసుకొనెదరా అనియు వి. ఎస్. ఆర్. ఎం. వల్లియప్పచెట్టిగారు అడిగిన ప్రశ్నకు, అట్టి ఇబ్బందులను ప్రజలు అనుభవించుచున్నట్లు తమకేమియును తెలియరాలేదని ప్రధానమంత్రిగారు సమాధానము చెప్పిరి.

కె. వి. ఆర్ స్వామిగారి ప్రశ్నకు స్థానికశాఖామంత్రిగారు సమాధానము చెప్పుచు, యిదివరకు విభజించబడిన 14 జిల్లాబోర్డులను మరల కలిపివేయు విషయమై ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని తెలిపిరి.

గద్దె రంగయ్యనాయుడుగారు అడిగినప్రశ్నకు సమాధానముచెప్పుచు, లోకల్ బోర్డులలో ఉద్యోగముచేయుచున్నవారిందరను ప్రభుత్వ పరిధిలనలోనికి తీసుకొను విషయమై ఆలోచించుచున్నామని, స్థానికశాఖామంత్రి గౌ॥ గోపాలరెడ్డిగారు పలికిరి.

ఆల్బర్టు జేసుదాసన్ అనువారిని డిప్యూటీ శానిటరీ ఇంజనీరుగా నియమించిరా అనియు, యీజేసుదాసన్‌గారే బాయిలర్సు ఇన్‌స్పెక్టరుగాను, తిరుచిరాపల్లి మ్యునిసిపలీ ఇంజనీరుగాను నియమింపబడిరా అనియు టి. టి. కృష్ణమాచారిగారు అడిగిన ప్రశ్నకు ఆరోగ్యశాఖామంత్రి తరఫున పార్లమెంటరీ సెక్రటరీ ఏ. బి. షెట్టిగారు ప్రత్యుత్తరము చెప్పుచు, ఆ పుద్యోగనియామకము యింకను కాయపడలేదు గావున ఆ విషయమై యిపుడు చర్చించ వీలులే దనిరి.

ఆపుద్యోగనియామకము విషయమై నిలిపియుంచవలసిన అవసర మేమని కృష్ణమాచారిగారడిగిరి.

షెట్టిగారు:—ఆవిషయమై ప్రభుత్వమువారు యింకను విచారణ చేయుచున్నారు కావున యిపుడు దానిని గురించి చర్చించుట మంచిది కాదు.

ఈ విషయము ప్రజాప్రాముఖ్యము కలదిగానదీనిని గురించి ఒక అరగంట సేపు చర్చచేయుటకు అనుమతి నివ్వవలసినదని కృష్ణమాచారిగారు కోరిరి.

ఈ విషయము ప్రజాప్రాముఖ్యము కలదికాదని తాను భావించుచున్నానని యనియు, అంగుళమున చర్చకు అనుమతి నివ్వనక్కరలేదనియు స్పీకరుగారు తెలిపిరి

రూలు 14 ప్రకారము అనుమతి నివ్వవలసిన దని కృష్ణమాచారిగారు కోరగా యీ విషయమున ప్రభుత్వమువారింకను విచారణ చేయుచున్నారు. కాబట్టి దీనిగురించి చర్చించవలసిన అవసరము లేదని స్పీకరుగారు పలికిరి.

ఈఉద్యోగనియామకమును నిలిపియుంచవలసి కారణ మేమని బషీ అహమద్ సయ్యద్‌గారు అడిగిరి

ప్రభుత్వమువారు యీఉద్యోగ నియామకమునుగురించి విచారణగావించుచున్నారనియు, అంగుళమున తిరుచునాపుల్లి ఆసియంచబడినవనియు ప్రతిఉద్యోగమునుగురించియు సభ్యులు చర్చించుచుండినచో, పరిపాలనయందు అలజడికలుగనియు ప్రధానమంత్రిగారు లేచిచెప్పిరి.

సెలక్టుకమిటీ

ప్రశ్నోత్తరములు అయి తరువాతి, మదరాసు వ్యవసాయదార్ల ఋణపరిష్కారచట్టమును గురించి ఆలోచించుటకు దివాన్ బహదూరు అప్పాదురైపిళ్లై, అబ్దులహమీద్ ఖాన్, జి కృష్ణారావు, కె ఆర్, కరంత్, టి ఎన్. రామకృష్ణారెడ్డి, గౌ॥ ము॥ మునిపిళ్లై, గౌ॥ రాజగోపాలాచారి గార్లనాలెక్టుకమిటీ సభ్యులుగా నియమించవలయునని ప్రధానమంత్రి రాజగోపాలాచారిగారు ప్రతిపాదించిరి ప్రతిపాదన ఆమోదింపబడెను.

మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిలు నుండి ఎన్నికొనబడిన సభ్యులు, పై సభ్యులను, డిసెంబరు 27 తేదీ మధ్యాహ్నము 12 గంటల, ము॥ కార్యస్థానములో సమావేశమగుచున్నారని అధ్యక్షులు తెలియపరిచిరి. సభికులందరును అంగీకరించిరి

మదరాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ 1938 జనవరి 27 తేదీ ఉదయము 11 గంటలకు తిరిగి సమావేశమగునని అధ్యక్షులు ప్రకటించిరి

లేబూరి సుబ్బరామరెడ్డి నిన్నను ఎల్. సుబ్బారావుగారు అని ప్రచురి పబడు పాఠము.

"పురాతనవిజ్ఞాన పరిశోధనలకు సంస్కృతము దివ్యసాధనము"

దక్షిణదేశభాషలు: హిందీప్రచారము

అఖిలభారత ప్రాచ్యవిజ్ఞాన సభ

(o)

తిరువాన్కూరు మహారాజాగారి ప్రారంభోపన్యాసము

:o:

జట్లండుప్రభువు లిన్‌లిత్‌గోప్రభువు పంపిన సందేశములు

తిరువనంతపురం, డిశంబరు 20:—

అఖిలభారత ప్రాచ్యవిజ్ఞాన మహాసభ నేడు తిరువనంతపురమునందు సమావేశమయ్యెను. డాక్టరు యఫ్. డబ్లియు ధామసుగారు సభాధ్యక్షత వహించిరి. తిరువాన్కూరు మహారాజాగారు సభ ప్రారంభోపన్యాస మొసంగిరి. సభకు మహారాణీ నేతుపార్వతీబాయిగారు, రెసిడెంటు సి. పి స్క్రిన్‌గారు, సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు (దివాన్)మున్నగు ప్రముఖులందరు హాజరుచేసిరి.

సభ జయప్రదముగా జరుగవలెనని ఆశీర్వదించుచు ఇండియా కార్యదర్శి జట్లండు ప్రభువుగారును, వైస్రాయి లిన్‌లిత్‌గో ప్రభువుగారును మద్రాసు-గవర్నరు ఎర్స్కిన్ ప్రభువుగారును సి. రాజగోపాలాచారిగారును, మైసూరు దివాను సర్. మీర్జా ఇస్మాయేలుగారును, బెంగాల్ ఏషియాటిక్కు సొసైటీ వారును, యీస్టు ఇండియా ప్రభుత్వమువారును ఉస్మానియా విశ్వవిద్యాలయముల కులపతులు, మైసూరు విశ్వవిద్యాలయము వారును ఇతర పండిత పరిషత్తులను సందేశముల నంపిరి.

తిరువాన్కూరు మహారాజాగారి యుపన్యాసము

భారతదేశములోని విజ్ఞానవికాసము చాలా క్లిష్టముగానున్నది. భారతదేశములో భిన్న పక్షములు భిన్నతత్వములు భిన్నత్వము ఎక్కువగ కల్పించుచుండును. జాతి మత భాషా విభేదములను కులాచార భేదములను ఎక్కువగానున్నది. ఈ విభేదములతో గూడిన భిన్నత్వమున కంతకును అతీతమైన ఏకత్వమొకటి ఈ భారతజాతియందు కలదు. అట్టి ఏకత్వమును మరింత విశుద్ధమొనర్చుటకై మరింత వృద్ధిచేయుటకై యీమహాసభ పని చేయవలసి యున్నది.

అదికాలమునుండియు, తిరువాన్కూరు సంస్థానము విద్యావ్యాపంగములలో పశ్చాత్పదగాంచినది. తిరువాన్కూరుప్రజలు లౌకికరంగమునందు మాత్రమేగాక, శాస్త్రపాండిత్యమునందును, ఆత్మతేజోవికాసమునందును సమర్థులై పదార్థపరిశీలనయందిరి పాశ్చాత్యనాగరకతా సంపర్కము అనేకశతాబ్దముల నుండియు కలిగియుండియును యీ తిరువాన్కూరు సంస్థానము తన స్వమతవిజ్ఞాన సంస్కారమును పీడిక సర్వవిజ్ఞానసమన్వయదృష్టితో వ్యవహరించుచుండెను. అట్టి విశాలభావముల ఫలితముగా నేడు మారిజనులకందరికిని ఈ సంస్థానాలయములో ప్రవేశార్హత యొసంగబడినది.

భారతదేశము తన సంస్కృతి జ్ఞానమును విస్మరించుచుండినదినములలో పాశ్చాత్యపండితులు భారతీయులను నిద్రపేల్కొల్పిరి. కాని, భారతీయుల పురాతనశాస్త్రజ్ఞానమును కళాప్రావీణ్యమును పూర్తిగా పరిశోధించి పునరుద్ధరింపవలసియున్నది. నవీన విద్యాజ్ఞానమును పురాతనవిద్యలను సమన్వయించి, ప్రాచీన సంప్రదాయములను, ప్రాతివాండిత్యమును శిథిలముకాకుండ కాపాడవలసియున్నది. మన వేదాంతి విద్యాప్రభావమును పాశ్చాత్యులు పూర్తిగా గ్రహించలేరు. ఇటీవల మన వేదాంతవిద్యను గౌరవించుటకై ప్రొఫెసరు రాధాకృష్ణనుగారికి ఆంగ్లేయులు తమదేశములో ఆచార్యపీఠము నొసంగి బహూకరించిరి. తిరువాన్కూరుసంస్థానములో సిరియను క్రైస్తవులు ఇతర క్రైస్తవులు, మహమ్మదీయులు హిందువులతో సఖ్యముగ కలిసి తమ మతవిద్యలయెడ అభిమానముకలిగి స్వమతవిజ్ఞానమును వృద్ధిచేసికొనుచున్నారు. తిరువాన్కూరుసంస్థానము భారతదేశములోని అంతర్భాగముగానే యుండియున్నప్పటికిని కొన్ని విశిష్టాచారపద్ధతులను సంప్రదాయములను కలిగియున్నది. ఇట్టి సంస్థానవిశేషములను ఇచటి ప్రాచ్యకళావిశేషములను యీసభకు విచ్చేసినవారు పరిశీలింపగోరెదను. మనము పురాతన సంస్కృతగ్రంథములను సేకరించి ముద్రించుటయేగాక, మన పూర్వీకుల విద్యావిశేషములను కళాప్రావీణ్యమును ప్రజలకు పరిచయముగా బోధచేయవలెను. పాశ్చాత్యదేశాలలోని పురాతన గ్రంథములు ప్రజలకందరికిని సులభమైన వెలకు లాభమును పట్టుగా చేయుచున్నారు. ఆరీతిగా మనపురాతన గ్రంథములనుకూడ జనులకు లభింపజేయవలెను. ఇటి కృషిప్రయత్నములను తిరువాన్కూరు విశ్వవిద్యాలయము చేయగలదని నాఆశయము.

పైరీతిగా తిరువాన్కూరు మహారాజాగారు తమ ఉపన్యాసమును ముగించివేసిమ్మట ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయములో సంస్కృత పండితుడగు డా॥ యఫ్. డబ్లియు. ధామసుగారు తమ అధ్యక్షోపన్యాసమును యీ క్రింది రీతిగా చెప్పిరి:—

అధ్యక్షోపన్యాసము

భారతదేశమంతటను తిరిగి సంస్కృతమే వ్యావహారిక భాషగా నుండెనదే ఆశ్చర్యకరమగు అడియాపదియై యున్నది ఆరీతిగా అది పునరుద్ధరింపబడవలెనని నేను వాదించుటలేదు. ఇంగ్లీషుభాష పర్వతోముఖమైనది కాదనియు అనేకవిధములుగా అది లోకభాషయైనదని ధనియు భారతీయులను పండితులు మతిమాలియున్నది. ఏదైన నొక్క మాతృభాష యీ దేశమున కంతకును సామాన్యభాష యగుననుట కూడ అసంభవము.

కాని, పురాతన విజ్ఞాన విశేషములనుగూర్చి పరిశోధనలను చేయుటకు సంస్కృత భాషాజ్ఞానమే దివ్యమైన సాధనముగానున్నది శబ్దవిచారణకుగాని, పురాతనేతిహాసములను చరిత్రలను పరిశోధనచేయుటకుగాని సంస్కృతమే దివ్యసాధనము. బౌద్ధమతసంఘముల యందొక నూతన ప్రబోధసంచలనము నేడు కలిగినది. ఈ ఆత్మప్రబోధమువల్ల బౌద్ధమత సంబంధమైన పూర్వగ్రంథములను పరిశోధించుట కారంభించిరి ఇందుచు సంస్కృతిసాహిత్యజ్ఞానము లేనిచో పని నెరవేరదు. ఈనూతన బౌద్ధజాగ్రయ పరిశోధన తూర్పు ఆసియా ఖండమునందంతటను నూతన జ్ఞానపిపాసను కల్పించుచున్నది

ఆత్మానందకరమైన వికాసము కలుగుటకు భారతీయులకు సంస్కృత సాహిత్యమే కల్పతరువు. అందువల్ల భారతీయులకు ఉన్నతవిద్యాశిక్షణమందు సంస్కృతిభాషాధ్యయనము అత్యావశ్యకమైయున్నది. ఇది అందరును అంగీకరించెదరు. ఆంగ్లభాషాజ్ఞానము కలిగియుండుటవల్ల అఖిల ప్రపంచ విషయములను గ్రహింపవచ్చును. రాజకీయ సాంఘిక వ్యవహారరంగములలోను, వినోదకళాభిరుచులలోను ఇంగ్లీషు పాండిత్యము చాలగా అక్కరకువచ్చును కాని, విజ్ఞానములలోని విద్యావిశేషములను ఇంగ్లీషు భాషద్వారా గ్రహించుటవల్ల భారతీయులకది పరాజ్ఞానాండిత్యమగా రక్తగతము కాజాలదు అది వారికి తెల్పిపెటుకొన్న జ్ఞానసంపదగానే యుండునుగాని, స్వభావములో పుట్టిపెరిగిన పదజాలముతోకూడిన స్వజాతీయ విజ్ఞానముగా నేరు పొరియుండజాలదు. కనుక భారతజాతికి ఇంగ్లీషులో నేర్చుబడినవిద్య లోతు మక్కువ ఏర్పడజాలదు ఆత్మాభిమానము కలుగజాలదు కనుక, కొలదికాలములోనే భారతీయులు పాశ్చాత్యలోకమునుండి దిగుమతిచేసికొనిన పాండిత్యమును స్వభావములోని సిద్ధపరచుకొని, తమకు కావలసిన విజ్ఞానమును తమ భాషలద్వారా గ్రహింపవలెనే గాని లేదు.

అయినే భారతదేశమున కంతకును ఒక్కటే సామాన్యవ్యావహారిక భాషయుండుట సాధ్యమా? సాధ్యముకాదు ఒక్కొక్క ప్రాంతములో ఒక్కొక్క వ్యావహారభాషకలదు. దానితోడుగా మరొ అఖిలభారతభాష యుండవలెను కనుక జనులు రెండు భాషలను నేర్చుకొనవలసినవారగుదురు. అయితే అఖిలభారతి సామాన్యభాషగా సంస్కృతము ఉపయోగపడగలదా యనుట సందేహాస్పదము.

కాని దేశములోఉన్నభాషలలో ఏదైన నొకటి ప్రాధాన్యమువహించి భారతీయ భాషగా వ్యాపించవచ్చును కాని, వ్యావహారికప్రయోగములో లేనిదై అదృశ్యమైన సంస్కృతభాషనే భారతజాతీయభాషగా పునరుద్ధరింపవీలగునా? ఆగు

(8 పేజి చూడుడు)

ఆంధ్రపత్రిక

1937-వ సం॥ డిశంబరు నెల 22-వ తేదీ

బుధవారము

ప్రాచ్యవిజ్ఞానసంపద

అఖిలభారత ప్రాచ్యవిజ్ఞాన ఖను లందరును యీ సంవత్సరము తిరువనంతపురములో సమావేశమైరి. తిరువాంకూరు మహారాజుగారి తొమ్మిదవ అఖిలభారత ప్రాచ్యవిద్వన్మహాసభ నచట జరుపుట కాహ్వానించిరి. ఈ యాహ్వాన సముచితిని ఆహ్వానసంఘాధ్యక్షులగు సి. వి. చంద్రశేఖరన్ గారును, అధ్యక్షులగు డాక్టరు యస్. డబ్ల్యు. తామసుగారును చాలదూరము తమ యుపన్యాసములందు చర్చించిరి. ఆసంస్థానమున ప్రాచ్యవిజ్ఞానము సంప్రదాయము సురక్షితముగ నున్నదని చెప్పుట కెట్టి సందియమును లేదు. ఆ సంస్థాన యాజమాన్యమున నీసభ జరుగుట కవకాశ మేర్పడినందులకు తదధీశుల నభినందించుచున్నాము.

ఈ మహాసభాధ్యక్షులు డాక్టరు తామసుగారు ఆక్స్ఫర్డు విశ్వవిద్యాలయమున ప్రాచ్యవిజ్ఞానపండితులు. వారి పాండిత్య ప్రకర్షయు, విజ్ఞానమును, విమర్శయు వారి యుపన్యాసమున వెల్లివిరియుచున్నవి. పండితునకు దేశభేదము జాతిభేదము మతభేదము లేదనుటకు వారి యుపన్యాస వాక్యములే తార్కాణములు. భారతదేశమున పరిశోధనలచేసిన పండితుల గొప్పదనమును వారు ప్రశంసించి యుండిరి. భారతీయులును పాశ్చాత్యదేశమునందలి పండితులు చేసిన పరిశోధనలయెడ కృతజ్ఞతను దెల్పుచున్నందులకు సంతసము దెల్పిరి. ఈసమావేశమునకు పాశ్చాత్య పండితునిఅధ్యక్షునిగనాహ్వానించుటయే యిందుకు గొప్ప నిదర్శనము. ప్రొఫెసర్ రాధాకృష్ణన్‌గారిని ఆక్స్ఫర్డు విశ్వవిద్యాలయమున స్పాల్డింగు ప్రొఫెసరుగ నాహ్వానించుటయు పాండిత్యము నారాధించు ధర్మమునే విశదము చేయుచున్నది. "విద్వాన్ సర్వత్ర పూజ్యతే" యను వాక్యము సర్వకాలములకును సత్యముగ వెలయుచుండును.

ఈ మహాసభయందు పదునాల్గు విభాగములున్నవి. ఒక్కొక్క శాఖ కొక్కరు అధ్యక్షులుగ నుండి నిర్వహించుచున్నారు. వారలాయా శాఖల ప్రాదుర్భావమును గూర్చి వివరించెదరు. అయినను యీ శాఖలన్నింటియందును సంస్కృతము యొక్క ప్రాముఖ్యమును యెవరును తీసివేయజాలరు దానితో బాటు యితరభాషలకును ప్రాధాన్యముండవచ్చును. ఆ విషయమును మరువగూడదన్నటుల అధ్యక్షులు హెచ్చరించుచు సవిమర్శకముగ పరిశోధనము జేయవలెనన్న, పురాతన వాఙ్మయ పఠనావసరమును చర్చించిరి. ఈ విషయమును కాదనజాలము. కాని, సంస్కృతముయొక్క ప్రాముఖ్యమును మాత్రము యిదివరలో నీ సభలయందుపన్యసించినవారివలెనే యెక్కువగ చెప్పవలసి యుండునని మా నమ్మకము. ఇపు డీ సభయందే పండితపరిషత్తు జరుగుటయు అందు పండితు లందరును సంస్కృతములో సారస్వత విజ్ఞాన విషయముల చర్చించుటయు నొక విశేషముగ అసోసియేషెడువార్త తెల్పుచున్నది. వారి చర్చల నానందింప నందరకు సాధ్యము కాదు. ఆ పరిశ్రమను అందరును ప్రశంసింపలేరు. కాని భారత విజ్ఞాన సంప్రదాయము లర్థము కావలెనన్న సంస్కృతమును ముఖ్యముగ నేర్చుకొనవలెను. పాశ్చాత్య పండితులు యీభాషయందు పండితులై పిదప నితర భాషలను నేర్చుకొని పరిశోధనల ప్రారంభించిరనిన నతిశయోక్తి కాదు. భారతవిజ్ఞానమంతయును ఆ భాషలోనే యున్నది. శాస్త్రములన్నియు నందే కలవు. వానిని దెలుసుకొనకుండ నేపరిశోధనయు జరుగజాలదు. అందరును పెద్దపండితులు కాకపోయినను భారతదేశమునగలఇతరభాషల సమన్వయము చేసుకొనుటకు నైనను సంస్కృతమును పాఠశాలలందు నిర్బంధము చేయవలెనను వాదమును మేము సమర్థించుచున్నాము. 'మాఘములో నొక శ్లోకమునుగాని, కుమారిళవాక్యము నొక దానిని కాని, శంకర భాష్యమును గాని, తత్వచింతామణిని గాని ఒక్కసారి చదువగానే భావమును సంపూర్ణముగ గ్రహింపగలవారు కొద్దిమంది యుందురు' అని డాక్టరు తామసుగారు చెప్పుటకు నితర కారణము లున్నను ప్రతి భారతీయుడును వానినర్థము చేసుకొనగలంత పరిజ్ఞానమును సంపాదింపవలెననియే మా కోరిక. డాక్టరు తామసుగారి సారస్వత క్లిష్టత్వమునకు కారణములను చారిత్రకముగ నున్నటుల విమర్శించిరి. భారతవిజ్ఞానము నాగరకత యేవిధముగ నవినాభావసంబంధము కల్గియున్నవో తదనుకూలముగనే పూర్వగ్రంథములు క్లిష్టత్వమును బూనినవో వారు చర్చించిరి. ఈ విషయము లన్నింటిని గ్రహించుటకు మన పురాతన గ్రంథములను మూలమును జదువుకొనుటకు శక్తి యేర్పడుట అవసరమనిమాత్రము చెప్పగోరెదము. ఈమహాసభ ప్రతి సంవత్సరమును జరుగుచున్నను విశ్వవిద్యాలయ ప్రతినిధులీసభలకు వచ్చుచున్నను సంస్కృతముయొక్క ప్రాముఖ్యము నందరును గుర్తించినను ఆచరణయందు తత్ప్రబోధమునకు దగిన పని లేమియును జరుగుటలేదు. అందు శ్రద్ధ వహింపవలసి యుండును.

అధ్యక్షులు దమ యుపన్యాసమున యేలపాటలు, వీథి నాటకములు, తత్సంబంధమగు చిత్రకళా విశేషముల సంపాదించుటయందలి యవసరమును సూచించిరి. పురాతనులవియే యని తెలుసుకొన్నపుడు వానిని సేకరించి భద్రపరచుట యవసరమనియు తెలియగలదు. ఈపనికి ప్రత్యేముగ ఉపసంఘములను నియమింపవలెనని వారు చేసినసూచన చాల యుక్తముగ నున్నది. తెలుగుదేశమున నీపని చేయుటకు బూనవలయును. ప్రాచ్య లిఖిత గ్రంథాలయమున గొన్ని చేరియుండవచ్చును. యక్షగానములను యేలపాటలను కొంద రచ్చువేసి యుండవచ్చును. కాని డాక్టరు తామసుగారు చెప్పినటుల ఒకరినొట నొకరు నేర్చుకొని పాడునపుడు ఆ భాషాసంపర్కము యెటువంటిదో తెలుసుకొని గుర్తించి వ్రాయగలవారును అవసరము. ఆంధ్ర వాఙ్మయచరిత్రను వ్రాయబూనినవారీ పరిశోధన చేయక తప్పదు. అది మన మద్రాసు విశ్వవిద్యాలయ ప్రాచ్య భాషా పరిశోధకసంస్థయందలి తెలుగువారి ద్వారా జరుగునని నమ్ముచున్నాము.

బ్రిటిషు వైఖరి

చీనా - జపాను యుద్ధము అత్యంత ప్రాచ్య పరిస్థితులను గూర్చి కామన్సు సభలో విదేశ వ్యవహారముల చర్చ సందర్భమున విదేశాంగమంత్రి ఈడెను గారును ప్రధానమంత్రి నెవిలు చేంబర్లేను గారును ప్రకటనల గావించిరి. ఉభయులు చెప్పినమాటలును ఒకటే. వారికి మూడు ముఖ్యవిషయములు గాన్పించుచున్నవి. "శాంతిని స్థాపించుటకు గౌరవపురస్సరముగ చేయగల్గిన దంతయు చేయవలెను. వివిధ దేశముల మధ్య గల బాధ్యతలను నిర్వర్తించుటలో చేయగల్గిన దంతయు చేయవలెను. ఏవిధమైన నష్టములు గలుగకుండ బ్రిటిషు ప్రదేశములను రక్షించుకొనవలెను." తొందరగా యేదైన చేసి చైనా జపాను యుద్ధమును ఆపరాదా యను ప్రశ్న కిట్టి సమాధానములు వచ్చుచున్నవి. ఈడెనుగారు చెప్పిన మాటలన్నియును జూడ తొందరపడకుండ అన్ని దేశములతో బాటు నడుచుకొనునటుల గాన్పించును. అమెరికాతో నీ విషయమున నేకముగ నడుచుచున్నటుల జెప్పిరి. అమెరికా అధ్యక్షుడు రూజువెల్టుగారు సైతము శాంతిస్థాపనమునే ప్రధానముగ జూచుచున్నారు. వారును అనవసరముగ తాటస్థ్యభావమును విడువజాలరు. కాని అమెరికా జాతిసమితియందు లేకుండ పని చేయుచున్నది. జాతిసమితి యందున్న చైనాకు రక్షణ లేకపోయెను. అట్లే అబిసీనియా రక్షణను బొందలేదు. జాతిసమితిలో బ్రిటను ఫ్రాంసు దేశములు మాత్రమే నౌకాబలము గల దేశములనియు, అత్యంతమగు బలము లేదనియు ఈడెనుగారు సూచించిరి. అందుచేత నేమి చేయగలమను భావము యేర్పడుట సహజమే. అమెరికా, జపాను, ఇటలీ, జర్మనీ దేశములు నౌకాబలము గల్గి జాతిసమితి నుండి విడిపోయిన విషయమును ఈడెనుగారు లెక్కగొనుచున్నారు. జాతిసమితి యీ విధముగ నిర్వీర్యమై యుండ యితర దేశములు చిన్నన్నవి తమకేమి భద్రముండునని తలంచుటలో తప్పేమియును లేదు. ఇంకను జాతిసమితిని బలపరచు నుద్దేశమును గనుపరచుటలో నర్థము లేదు. కాని జాతిసమితితో సంబంధము కలపోయినను బ్రిటను ఫ్రాంసులీ పరిస్థితులలో గట్టిగ నుండవలెనని చెప్పవలసి యున్నది. అమెరికా పానే ఓడవిషయమును తీవ్రముగనే భావించుచున్నది. రష్యా చైనాకు సహాయము చేయునటుల గాన్పించుచున్నది. ఇట్టి పరిస్థితులలో బ్రిటను జాతిసమితి ధర్మమును గ్రహించి యైనను చైనాకు సహాయము చేయక తప్పని స్థితి రాగలదని చెప్పవలసియున్నది.

గుంటూరు విద్యార్థులసమ్మె

గుంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాల విద్యార్థులసమ్మె నిన్నాళ్లు జరుగవిచ్చుటవలన విద్యార్థుల యెడలనే సానుభూతి యెక్కువగుచున్నది. విద్యాశాఖ పార్లమెంటరీ కార్యదర్శి వార్కిగారు తమ కేమాత్రమును సానుభూతి లేదనిరి. ప్రిన్సిపాలుగారు విద్యార్థులు తమ కష్టములేవో ముందు తెలియజేయకుండ సమ్మె చేసిరనిరి. అట్లనినవారు సమ్మె మాని విచారింపవలెనన్నను వారి కోర్కెలను నెరవేర్చనట్లును సమ్మె సాగుచున్నట్లును దెలియుచున్నది. ఈ పరిస్థితులు మిగుల విచారకరముగ నున్నవి. విద్యార్థులకు పరీక్షరోజులలో నిట్టివి తటస్థించుట యే మాత్రము సబబుగ లేదు. కళాశాల అధికారులు విద్యార్థుల విషయమును విశాలహృదయముతో వీక్షింపగోరెదము. వారు కోరిన యంశములందు ముఖ్యముగ పరీక్షకు విద్యార్థులను కొందరను పంపకుండుట ప్రాధాన్యమును వహించుచుండుటను గనుచున్నాము. అది యీ సమ్మెకు అవసరకారణముగ గాన్పించును. దానిని తొలగించి మిగిలిన యంశములను క్రమముగ నాలోచించెదమన్నను చాలును గదా! కళాశాలాధికారు లీవిషమపరిస్థితులలో విద్యార్థులేమి చేసెదరను భావమును వహింపక వారి యాశయములను సకారణముగ విచారించి నిరయింపగోరెదము.

జపాను అత్యాచారములపై ఆంగ్లప్రధాని ప్రకటనము

ఆంగ్లదేశము అంతర్జాతీయబాధ్యతలను మరవదు: ఆంగ్లేయులక్షేమమును వదలదు"

విదేశీయులక్షేమములను జపానువారు గమనింపవలసిన ఆవశ్యకత

హాలిఫాక్సు హిట్లరు సంభాషణలు అధికారరీత్యా జరుగలేదు.

ఆంగ్లపార్లమెంటులో విదేశాంగవ్యవహారములపై చర్చ

లండన్, డిసెంబరు 21:—

కామన్సు సభలో విదేశాంగవ్యవహారములను గూర్చి ప్రభుత్వ ప్రతినిధినాయకు డగు మేజర్ ఆట్లీగారు అభిశంసన తీర్మానమును ప్రతిపాదించుచు క్రీస్తుమహోత్సవము పుట్టిన పవిత్ర క్రిస్టమస్ సమయమున నుండవలసిన శాంతి అంతర్జాతీయ వ్యవహారములలో మృగ్యమైనందుకు చింతించెను. ఇటలీవారు వానాజాతిసమితినుండి వెడలిపోయినందుకు ఆట్లీగారు యెంతమాత్రమును దుఃఖింపలేదు. వానాజాతిసమితిలో ఇటలీ సభ్యత్వము వహించుటవలన సమితికి బలము చేకూరుటకు బదులు, దుర్బలత్వము కలిగెనని ఆయన చెప్పెను. వానాజాతి సమితినుండి మూడు గొప్ప దేశములవారు విడిపోవుటవలన ప్రపంచములో శాంతి యుండెనని యర్థమగునుండెనని ఆయన చెప్పెను. కాలనీల విషయము హిట్లర్ హాలిఫాక్సు సంభాషణలలో చర్చింపబడెనని తనకు తెలిసినట్లు ఆయన చెప్పెను. కాలనీల నొసంగినచో వానాజాతిసమితిలో నుండెదము, లేనిచో వెడలిపోయెదము అని బేరమాడరాదని తనపక్షమువారి యభిప్రాయమైనట్లు ఆట్లీగారు చెప్పిరి. (హర్షధ్వనులు) కాలనీలకై యాశపడుచున్న దేశముల విషయమై విచారించునప్పుడు పోలెండు, జెకోస్లావేకియా, ఆస్ట్రియా, స్విట్జర్లెండు దేశములకు గూడ కాలనీలకు అర్హతకలదను విషయము తాము విచారింపవలెనని ఆయన చెప్పెను.

ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకు వ్యతిరేకముగాను, వానాజాతిసమితికిని, శాంతి స్థాపనమునకును, బ్రిటిష్ సామ్రాజ్యమునకును, వ్యతిరేకముగాను కొన్ని దేశములవారు ప్రచారము చేయుచుండిరని చెప్పుచు ఆంగ్లదేశమునకు వ్యతిరేకముగా ప్రస్తుత సమయమున గావింపబడుచుండిన తీవ్రప్రచారము ముందెప్పుడు గావింపబడి యుండలేదని ఆయన చెప్పెను ఆంగ్లదేశము విషయమై చెప్పదగిన సుగుణము లేవియు లేనట్లును, చెప్పదగిన తన్నియు దుర్గుణములేయైనట్లును దక్షిణ అమెరికాయందలి దేశములలో ప్రచారము గావింపబడుచుండెనని ఆయన చెప్పెను. వార్తాహరణసంఘముద్వారా విజమైన విషయములను తాము విదేశములకు పంపుచుండినను అదేశములలో ఆంగ్లదేశమునకు వ్యతిరేకముగా వార్తలు ప్రచురింపబడుచుండెనని ఆట్లీగారు చెప్పిరి.

ప్రధానమంత్రి ప్రత్యుత్తరము

ప్రధానమంత్రియగు ఛేంబర్లిన్‌గారు చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు విదేశాంగ వ్యవహారముల విషయమై మరియొకసారి బహిరంగముగా చర్చింపవలసి వచ్చినందుకు స్వీయ సంతాపమును వెల్లడించిరి. మేలుచేయునది చెప్పుట బహుకష్టమయ్యెను, హాని కలుగజేయునది చెప్పుట బహుసులభమనియు ఆయననుడివెను. గడ్డులూడుకొనుటకు చీనా వ్యవహారము అర్హమైనది గాదని ఆయన చెప్పెను. ఇటీవల ఏరోపాఖండము నందలి రాజకీయ పరివర్తనలను గూర్చియు, వివిధరాజకీయక్షేత్రములను అన్యదేశములకిగి ఆదేశముల నాయకులతో సంప్రదించుటను గూర్చియు ఛేంబర్లిన్‌గారు ప్రస్తావించి హాలిఫాక్సు గారికిని జర్మనీదేశ నాయకులకును జరిగిన సంభాషణలు రహస్యసంభాషణములనియు, ఈ సంభాషణలు రాయబారములని చెప్పబేలులే దనియు, ఆయనచెప్పెను. ఈసంభాషణలలో సూచనలు చేయబడి యుండలేదు బేరములు జరిగియుండలేదని ఆయనచెప్పెను. ఇంగ్లండు, జర్మనీదేశముల పాలసీనిగూర్చియు, దృక్పథమును గూర్చియు వీలైనరొడల యిరువురకు పరస్పరము అనుకూలమగు మార్గము కలుగచేయుట ఆంగ్లప్రభుత్వమువారి యాశయమైయుండెనని ఆయనచెప్పెను. దూరప్రాచ్య సమస్యనుగూర్చి ప్రస్తావించుచు 'ఇదివరకు ప్రవర్తించినట్లు ముందు ప్రవర్తింపమని జపానువారు వాగ్దానము చేసి, ఆవాగ్దానములను చెల్లించుటకు మేము వేచియున్నాము' అని ఆయనచెప్పెను. 'గౌరవ ప్రదములగు అన్నిమార్గముల ద్వారా శాంతిస్థాపనకు తోడ్పడుటకు మేము ఇచ్ఛగించుచున్నాము. కాని విదేశములవారు మనకు కోపకారణమగు పనులెన్ని చేసినను ఓర్పుతో నూరకుండుటవలన అంతర్జాతీయ బాధ్యతలను మరచుచుంటిమనియు, బ్రిటిష్‌వారి యోగక్షేమములను రక్షించుట మానితిమనియు నెవ్వరును తలపకుందురు గాక యని ఛేంబర్లిన్ గారు చెప్పిరి. విదేశీయులక్షేమములను తాము గూడ మరచుట లేదనియు, తమ వాగ్దానములు, క్షమాపణలు పట్టిమాటలు కావనియు, జపానువారు నిరూపించుటకు సమయ మాసన్నమైనదని ఆయన చెప్పెను.

ఉపన్యాసమునకు ఉపోద్ఘాతముగా చెప్పిన మాటలలో ఛేంబర్లిన్‌గారిట్లు చెప్పిరి. "నిజమేమైనను, జపానుదేశస్థులు చీనాను యుద్ధములోదించినను, కొందరు జపానుదేశస్థు లనునట్లు చీనావారి దండయాత్రనుండి స్వదేశమును రక్షించుకొనుటకు జపాను యుద్ధమునకు దిగినను శాంతియుతములగు పద్ధతులవలన ఒడంబడికకు గుర్తుకొనుటకు జపానువారు ప్రయత్నించియుండలేదన్నమాటమాత్రము వాస్తవము అని ఛేంబర్లిన్ గారనిరి. బ్రసెల్సుమహాసభలో ఆల్గొన జపానువారు నిరాకరించుటనుగూర్చి ప్రధానమంత్రి ప్రస్తావించుచు బలప్రయోగముపై నాధారపడుపద్ధతులేవియూ అవభయందలి సభ్యుల యంగీకారమును పొందియుండెడివి కావని చెప్పెను. (రూటర్)



విదేశాంగమంత్రిప్రకటనము

కాలనీలుగలయితర రాజ్యములవారికి నష్టము కలిగించి కాలనీల విషయమై జర్మనీతో మాత్రము ప్రభుత్వమువారు ఒడంబడికచేసికొన దలచుచున్నారనుమాటను విదేశాంగమంత్రి ఈడెనుగారు కాదనిరి. ఇతరరాజ్యములవారికి నష్టము కలిగించు విధమున ఐరోపాఖండదేశముల యిబ్బందులను తాము పరిష్కరింపదలచుచుండిరను ఆరోపణ గూడ ఈడెనుగారు ఖండించిరి. దూరప్రాచ్య సమస్యనుగూర్చి ఈడెనుగారు ప్రస్తావించుచు లేబరుపక్షమువారు సాంక్షనులను అనులుపరుపవలెనని కోరుచుండిరనియు, సదరు సాంక్షనులను సరిగా అనులుచేయుచో యుద్ధము తిటస్థించినను తిటస్థింపవచ్చునాయనియు, తమకు విస్తారమగుఆయుధబలమున్నగాని యెవ్వరును అట్టిపనికి సాహసింపరాదనియు ఈడెనుగారు చెప్పిరి. నానాజాతిసమితిలో గొప్ప నౌకాబలము గల రాజ్యములు ఇంగ్లండు, ఫ్రాంసు మాత్రమేయనియు, యీ రెండురాష్ట్రములకు కలిసి అంత విస్తారమగు బలములేదనియు ఆయన చెప్పెను. దూరప్రాచ్య దేశముల విషయమై తాము గైకొనుచర్య ఫలప్రదము కావలసినచో లీగునందలిసభ్యులు గాని యితరదేశములవారుగూడ తోడ్పడవలెనని ఆయన చెప్పెను. చీనాలో తమకు రక్షణీయములగు ఆస్తిపాస్తులు, జనము నుండిరనియు, ఆదేశములో యితరజాతుల క్షేమమునకును తమక్షేమమునకును సంఘర్షణ మేమియు లేకుండెననియు, చీనాలో తమశ్రేయములను రక్షించుటకు తాము శక్తివంచనలేకుండ ప్రయత్నింతురనియు ఆయన చెప్పెను. ప్రస్తుతము జరుగుచున్న యుద్ధములో తాత్కాలికముగా జయ మెవ్వరికిగలిగినను దూరప్రాచ్యఖండమునందలిజాతులన్నిటికి ఆర్థికదుస్థితి కలుగకమానదని ఆయన చెప్పెను. యీయుద్ధము సందర్భమున ఆంగ్లేయు లవలంబింపదగిన వైఖరి మూడు సిద్ధాంతములపై నాధారపడి యున్నదని ఆయన చెప్పెను. (1) శాంతినెలకొల్పుటకు మతగౌరవహానిలేకుండ యెంతి చేయవీలగునో అంతయు తాము చేయవలెను. (2) ఇతరులతో కలసి అంతర్జాతీయ బాధ్యతలను నిర్వహింపదానుప్రయత్నింపవలెను. ఆంగ్లేయుల క్షేమములను, బ్రిటిషువారి రాజ్యమును రక్షించుకొనవలెను. చీనాస్థితివిషయమై బ్రిటిషు అమెరికా ప్రభుత్వములవారు ప్రతిరోజు కలసి ఆలోచించుచుండిరనియు, ఏదైన సమస్య యుత్పన్నమైనప్పుడు యిద్దరును ఒకే విధమైన చర్యగైకొనుచుండిరనియు ఆయన చెప్పెను. ఉపన్యాసమును ముగించుచు కష్టములు చాల యెక్కువగా నున్నను అధైర్యమునకు కారణము లేదనియు, ఇంతకంటె విషమపరిస్థితులలో ఆంగ్లేయులు ధైర్యోత్సాహములతో వ్యవహరించి యుండిరనియు, ఇదివరకు బ్రిటిషువారికుండిన ఉత్సాహము, పట్టుదల యిప్పుడు లేకుండెననియు తిలచుట పొరబాటనియు ఆయన చెప్పెను. తాము ఓర్పుకలిగియుండవలెను ఇతరులతో అనుకూలముగా పోవవలెను. నిరుత్సాహపడరాదు. అని ఆయన చెప్పెను. ప్రపంచములో ఆంగ్లదేశమునకు మిత్రులు లేకపోలేదనియు, ఫ్రాంసు అమెరికా సంయుక్తరాష్ట్రములు, బాల్కన్ తిలిల్ ఎంటెంటీ దేశములు(అనగా ఒడంబడిక చేసికొనిన బాల్కన్ దేశములు) తమమిత్రములై యుండెనని ఆయన చెప్పెను. బ్రిటిషు సామ్రాజ్యమునకును అమెరికా సంయుక్తరాష్ట్రములకును గల మిత్రభావము ఎన్నదగినదనిఆయనచెప్పెను. పంథులు ఒడంబడికలు నున్నవాయను ప్రశ్న అవసరములేదనియు, తమదృక్పథములు ఒక్కటిగా నుండుట చాలుననియు, శాంతి కది సాధనభూతముకాగలదయు ఆయన చెప్పెను. ప్రపంచమునందు శాంతి స్థాపించుటకు చేయుట ఆంగ్లదేశము యొక్కయు, అమెరికాయొక్కయు ఆశయమైయున్నదని ఆయన చెప్పెను. (రూటర్)

మహాత్ముని ఆరోగ్యము

దినదినాభివృద్ధి కలుగుచున్నది

బొంబాయి, డిశంబరు 22:—

మహాత్ముని ఆరోగ్యములో దినదినాభివృద్ధి కలుగుచున్నది. రెండురోజులక్రితము రక్తపు పోటు స్వల్పముగా హెచ్చినది గాని అది మరల వెంటనే తగ్గిపోయినది. (ఆ. ప్రె.)

కాం॥ కార్యసంఘసభ

1938 జనవరి 2 వ తేదీని

బొంబాయిలో జరుగును

అలహాబాదు, డిశంబరు 20:—

1938 జనవరి 2వ తేదీని బొంబాయిలో భారతకాంగ్రెసు కార్యసంఘసభజరుగును. ఆసభకు ఏడురాష్ట్రముల కాంగ్రెసు ప్రధానమంత్రులకును శరతుచంద్రబోసుగారికిగూడ ఆహ్వానములు పంపబడెను. (యు. ప్రె.)

హరిపుర కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికల వివాదలు

హరిపురకాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు సరిగా జరుగలేదని చాలమంది భారతకాంగ్రెసు కార్యాలయమునకు వ్రాయుచున్నారు. ఇట్టి వివాదలను పరిష్కరించుటకు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘములకు అధికారమున్నదిగాన యీవిషయమున అసంతృప్తివిలవెందినవారు తమ తమ రాష్ట్రములలో రాష్ట్రీయకాంగ్రెసుసంఘములకె వ్రాయగోరెదము. వీటినిగూర్చి మేము విచారణ చేయుట సాధ్యపడదు. అదిగాక వ్యవధిగూడ చాలతక్కువగానున్నది నిబంధనలకు వ్యతిరేకముగా జరిగిన ఎన్నికలను ఫలితములు ప్రకటింపబడినమ్మట నెవ్వడైనను రద్దుచేయవచ్చునని నిబంధనలలోనున్నది" అని ఆచార్య కృపాలినీ గారు ప్రకటించిరి. (ఆ. ప్రె.)

గుంటూరు విద్యార్థులసమ్మె

అధికారుల దౌర్జన్యము

విద్యార్థులపట్టుదల

గుంటూరు, డిసెంబరు 22:—

వ్యాయవాదులు నరసింహాచార్యులు, వెంకటనరసింహం గార్లు నిన్నగుంటూరు విద్యార్థులసమ్మె పరిష్కారమునకు కృషిసల్పిరి. కాని వీరిప్రయత్నము ఫలించలేదు.

దౌర్జన్యములవలన కళాశాలలోనికి వెళ్లుటకు ప్రిన్సిపాలు ప్రయత్నించిరి పైరేటులు వీరికి దారిచేసిరి ఇందులకు ఇద్దరు విద్యార్థులను కొట్టిరి. విద్యార్థులు దౌర్జన్యరాహిత్య పద్ధతిని విడువక పట్టుదలతో ఉండిరి ప్రిన్సిపాలుకు దారి చేయుట అసాధ్యమైనది.

సమ్మెసంఘమువారు అఖిలభారత విద్యార్థుల ఫెడరేషన్‌కును, పండితనెహ్రూ డాక్టరు పట్టాభి సీతారామయ్యగార్లకు, విద్యాశాఖ మంత్రికి, ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునకు విన్నపములను తంతిద్వారా పంపిరి.

(స్వ. వి. తంతి)

మదరాసు, డిశంబరు 22:—

గుంటూరు కాలేజివిద్యార్థులు సమ్మెకట్టుముగియలేదనియు, మంత్రిగారు జోక్యము కలుగజేసికొనవలెననియు మదరాసులో నున్న నడింపల్లి నరసింహరావుగారికి తంతివార్త రాగా, రావుగారు నిన్న సాయంకాలం విద్యాశాఖ మంత్రిగారిని సందర్శించిరి. సమ్మెకట్టు సంఘమువారు కోరినచో ప్రభుత్వము వారు రాజీయత్నము చేయుటకు అభ్యంతర ముండదని మంత్రిగారు ప్రత్యుత్తర మిచ్చినట్లు తెలియుచున్నది.

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ

మదరాసు, డిసెంబరు 22.—

కాంగ్రెసు శాసనసభలపార్టీ సభ్యుల జనరలు బాడీ సమావేశము నేడు 1 గం॥ అసెంబ్లీ మందిరమున జరిగెను. 1½ గంటసేపు చర్చ జరిగెను. సభ్యులందరు స్వేచ్ఛగ ఋణములచట్టము నందలి వివిధఖండాంశల గూర్చి చర్చించిరి. సభ్యుల సూచనలను మార్పులగోరు ప్రతిపాదనలను, సెలక్టుకమిటీ సభ్యులలో కాంగ్రెసువారికి చెందినవారికి సెలక్టుకమిటీ ప్రథమసారి సమావేశమగు లోపున చర్చింపవలెనని ప్రధానమంత్రిగారు సభ్యులకు సలహా లేసిరనియు, అట్లు చేయుటకు సభలో నిశ్చయింపబడిరనియు తెలియుచున్నది.

దక్షిణ చీనాపై జపాను దాడి

ఉత్తర మంగోలియా చీనాలో చేరునా?

షియాంగ్ కేషేకు కఠిన శాసనములు

ఇంగ్లండు అమెరికాలు జపాను ప్రత్యుత్తరమునకు నిరీక్షించుట

పాంగై, డిసంబరు 21 —

బ్రిటిషువారి లేడీబర్డు అను స్టీమరుపై జపాను సేనలు గురిపెట్టి కాల్చినందుకై జపానువారు సమాధాన మీయవలసియున్నారు. నేటి ఉదయము జపానువారి జవాబు వచ్చునని ఎదురు చూడబడెను. కాని రాలేదు. టోకియో నగరమందు బ్రిటిష్ రాయబారులతో జపాను ప్రభుత్వము ఇంకను ఈవిషయమై సంప్రతించు చున్నదిగనుక, ఆవిషయమై తాను తొందరపడి ఏవిధమైన ప్రకటనయైనను చేయజాలనని జపాను సేనాని యగు మేజరు జనరలు హరడా గారు చెప్పిరి. పూహూ ప్రాంతములోని జపాను సేనలకు కర్నలు హషిమోటోగారు సేనాధికారి గా నున్నారు. యాంగ్సేనదిలోనున్న ఓడలన్నింటిమీదను గురిపెట్టి కాల్చవలసినదిగా తనకు ఉత్తరవు యివ్వబడెనని హషిమోటోగారు లేడీ బర్డు నావయొక్క కప్తానుతో చెప్పియుండిరి. కాని ఆవిధముగా హషిమోటోగారికి ఉత్తరవులు యివ్వబడలేదనియు, శత్రువుల ఓడలమీదనే ఫిరంగులు కాల్చుటకు ఉత్తరవు యివ్వబడెననియు హరడాగారు స్పష్టముగా యిప్పుడు తెలియజేయు చున్నారు.

అమెరికావారి పానే అను నావను జపాను వారు ధ్వంసము చేసివేసి యుండిరి. ఆవిషయమై హరడాగారు యీ క్రింది విషయమును స్పష్టముగా తెలియజేసిరి జపానుసేనలపై పానే అనునావ ఫిరంగులను కాల్చియుండలేదు. కాని, జపాను సైనికనావలు కూడా పానేమీద ఫిరంగులను కాల్చియుండలేదు.

జపాను క్షమాపణ ఇచ్చుట

టోకియో, డిశంబరు 21.—

బ్రిటిష్‌వారి లేడీబర్డు అనునావకును అమెరికా వారి పానే అనునావకును జపానువారు కలుగజేసిన నష్టమునకు జపాను ప్రభుత్వమువారు వ్యవహారిత్యా యివ్వవలసిన ప్రత్యుత్తరములు ఒకటి రెండు దినములలో యివ్వబడునని జపాను నౌకాదళాధికారులు చెప్పుచున్నారు. జపానువారు సంగెడి ప్రత్యుత్తరములో జపానువారు ఆనష్టమునకు తామేజవాబుదారులమని ఒప్పుకొనేఎడల జపానువారు మరొకమారు క్షమాపణకోరగలరు.

నాంకింగునకు చేరిన బ్రిటిష్ నావ

హాంకో, డిసెంబరు 21.—

కేపుటవును అను యుద్ధనావ నాంకింగునకు వచ్చినది. కియాంగిసూద్ద శత్రుపక్షపు నావలు రాకుండ నిర్మింపబడిన అడ్డంకులను దాటిరావచ్చునా యని తెలిసికొనుటకై ఆనావ అచట చేచియున్నది

దక్షిణచైనాపై జపానుదండయాత్ర

పాంగై, డిసెంబరు 21:—

పాంగైనుండి 30 వేలమంది జపాను సైనికులు దక్షిణ చైనాకు గత ఆదివారమునుండియు ఇంతవరకును పంపబడిరి. ఆ పటాలములకు కావలసిన పదార్థములను తీసికొని పోవుటకు పూపంగునదిలో సుమారు 70 లేక 80 నావలు, నేచియున్నవి.

జపాను నావలమీద 1,100 మంది.

ఉత్తరమంగోలియా చీనాపక్షము చేరుట

ఉత్తర మంగోలియా తనంతతానే తన ప్రత్యేక ప్రజాస్వామ్యప్రభుత్వమును త్వరలో నడపలుకొని, జపానుతో పోరాడుటకై చీనాతో కలియునని తీవ్రమైనదంతులు ప్రబలియున్నవి.

హంకాంగులో బ్రిటిష్ అడ్మిరలుకు అస్వస్థత

హంకాంగు, డిశంబరు 21:—

హంకాంగులోనున్న బ్రిటిష్ నౌకాధ్యక్షుడు అడ్మిరలు సర్ చార్లెసులిటికిగారికి అస్వస్థతగా ఉంటున్నందున తాత్కాలికముగా వారిస్థానే పనిచేయుటకు యాంగ్సీనుండి సీనియరు ఆఫీసరు క్రాబీగారు హంకాంగు వచ్చిరి యాంగ్సీద్వారిస్థానే రియరు అడ్మిరలుహాల్టుగారు పనిచేయుదురు. హంకోకు దిగువగా శత్రువులు నావలు రాకుండ అడ్డంకులను ఏర్పరచుటవల్ల బ్రిటిష్‌వారి ఫిరంగినావలు ఎనిమిది అడ్డంకులను దాటిరాలేక అచట చిక్కువడియున్నవి.

సింగ్‌టావోలోని జపానీయుల ఆస్తి రక్షింపబడవలెను

టోకియో, డిశంబరు 21 —

సింగ్‌టావోలోను పాంటంగుజిల్లాలోని యితర ప్రాంతములందును నివసించుచుండిన జపానీయులు గత సెప్టెంబరు మాసములో ఆప్రాంతములను ఖాళీచేసి జపానుకు వెడలిపోయిరి. అచట వారితాలూకు ఆస్తులమొత్తము విలువ 170 లక్షల పౌనులవిలువగలది కలదు! ఈసొత్తును ఆస్తిని కాపాడుటకై జపానుప్రభుత్వమువారు వెంటనే తగినబందోబస్తులను చేయవలెనని ఆజపానీయులు జపానుప్రభుత్వపు విదేశాంగ కార్యాలయాధికారులకు మహజరులను పంపుకొనిరి.

జపానుతో అమెరికా కలహించునా?

రూజువెల్టుగారి ప్రత్యుత్తరము

వాషింగుటను, డిశంబరు 21.—

ఇదివరలో అమెరికా సంయుక్త రాష్ట్రముల ప్రభుత్వాధ్యక్షుపదవికి నెనుక నొకమారు అభ్యర్థిగా నుండిన లాండనుగారు యీ క్రిందిరీతిగా అమెరికా ప్రభుత్వాధ్యక్షులగు రూజువెల్టు గారికి తంతివార్త నంపిరి —

చీనా- జపాను యుద్ధ విషయములో రూజువెల్టుగారు ఏదైన నొక చర్యకు గడంగినయెడల అమెరికా సంయుక్త రాష్ట్రములలోని ప్రజలందరును పార్టీ విభేదములను పాటించక రూజువెల్టుగారికి తోడ్పడవలెను. నేనుమాత్రము మీకు పూర్తిగా తోడ్పడగలను

రూజువెల్టుగారు యీ క్రిందిరీతిగా ప్రత్యుత్తర మొసంగిరి.—

మన దేశములోని జనబాహుళ్యము శాంతినే ఎక్కువగా కోరుచున్నది. ఇతర దేశాలన్నియును కూడ శాంతముగా నుండించవలెననియే మన ప్రజలు కోరుచున్నారు. అమెరికా యనునది ప్రపంచములోని పూర్తిగా ఒకప్రత్యేక భాగమై యున్నది. ఈ విషయమును మనము మరచియుండుటకు వీలులేదు. మన అమెరికా ప్రభుత్వము తన వ్యవహార పద్ధతివల్ల యితర దేశాలకు మార్గదర్శకమై యుండి లోకమునకు నాయకత్వము వహింపవలెను. మనము లోకశాంతి సంస్థాపనమునకు మార్గదర్శులమై మెలంగవలెను.

మొత్తముమీద లాండనుగారి తంతివార్తను బట్టి, రూజువెల్టుగారి పక్షమే ప్రజలందరును అండగాఉండి వ్యవహారి పగలరనే ధైర్యము కలుగుటకు అవకాశ మేర్పడినది

"అమెరికా జపానుతో పోరాడుటకు సంసిద్ధమైయున్నది"

అమెరికాలోని వాషింగుటను పైమ్సుపత్రిక యిట్లు వ్రాయుచున్నది.—

అమెరికాప్రజలు యుద్ధమునకు దిగవలెననే కుతూహలపడుట లేదు కాని, పానే అనబడు ఒక అమెరికా యుద్ధనావను జపానువారు ముంచిన పిమ్మట వారు యిదేరీతిగా మరికొన్ని అమెరికను యుద్ధనావలను కూడా ముంచగలరనే భయము కలుగుచున్నది జపానువారు రాజ్యకాంక్షచేత దుందుడుకులకు దిగి అమెరికాను కవ్వించి నట్లయిన యెడల, ఇంగ్లాండు, ఫ్రాన్సు, హాలండు, రష్యా, అమెరికా సంయుక్త రాష్ట్రములు అను యీ అయిదు రాజ్యములును ఏకమై జపానుమీదకు దండెత్త గలవు. యీ విషయమును జపాను ప్రభుత్వమువారికి అమెరికను రాయబారి తెలియజేసెనని యూహించుచున్నాము.

(రూటరు)

సింగుటావోలోని జపానువారి బట్టల మిల్లులు కొన్ని గలవు. ఆమిల్లులు ధ్వంసముచేయబడెను. అందువల్ల ఆ మిలులలోని 57,000 కదురుల్లు నాశనమైనవి. చీనాలోనున్న జపాను ప్రత్తినూలు వ్యాపార సంఘమువారు యీకదురుల్లకు బదులుగా క్రొత్త కదురుల్లు జపానునుండి తెప్పింపబడునని యూహించుచున్నారు. జపానులో ప్రస్తుతము 80 లక్షలకదురుల్లు కొన్నిమిల్లులందు పనిలేకయున్నవి అని సింగుటావోకు రాగలుగుతుచేయబడవచ్చునని చెప్పుచున్నారు.

రాసక్రీడానిషేధము

హాంకో, డిసెంబరు 21:—

చైనాప్రభుత్వాధ్యక్షుడగు చియాంగుకైషేకుగారు యీక్రిందిరీతిగా ఉత్తరవుజారీచేసిరి

నాట్యమందిరములలో చీనా ప్రభుత్వోద్యోగులెవరైనను, అందఱత్తెలను పడుచుపిల్లలతో రాసక్రీడలు నృత్యవినోదములు పల్చుచుండినయెడల అట్టి ఉద్యోగులకు మరణదండన విధింపబడును. అట్టిఆడపడుచులతో జూదములాడకూడదు అరీతిగా ఎవరైన ఉద్యోగీయులు క్రీడావినోదములను జరుపుచున్నయెడల పట్టితెచ్చుటకై పోలీసు భటులు నాట్యశాలాన మందిరములయద్ద కాపలాయుంచబడుదురు.

చైనా ప్రభుత్వ విదేశాంగ కార్యాలయోద్యోగులు చాలమంది సోమవారమునాడు చుంకింగునకు బయలుదేరివెళ్లిరి. ప్రభుత్వమువారి డిపార్టుమెంటులన్నియును చుంకింగునకు, నూర్చబడును సైనికశాఖా కార్యాలయము మాత్రము అచటనే ఉండును.

యాంగ్సీనుండి హాంకాంగునకు పోవలసిన బ్రిటిషు నౌకాదళాధికారి విమానమునాద హాంకాంగునకు వెళ్లెను.

జపానునావలు రెండు హాంకాంగుకు సమీపమందున్నది

హాంకాంగు, డిసెంబరు 21 —

రెండు జపానునావలు బియాస్‌సముద్రమునందున్నది. ఇవి హాంకాంగునకు ఉత్తరముగా నున్నవి

చైనాలో క్రిస్మసుసెలవులకు ప్రయాణించు యూరోపియనులు

హాంకో, డిసెంబరు 21.—

హాంకోనుండి హాంకాంగునకు ఇంటర్నేషనలు క్రిస్మసు ఎక్స్‌ప్రెస్ రైలుబండిమీద 120 మంది ఆంగ్లేయులు, 110 మంది అమెరికనులు, 40 మంది జర్మనులు, ఫ్రెంచి - ఇటలీ - రష్యాపౌరులు 50 మందియును గురువారం ఉదయం 10 గంటలకు బయలుదేరిపోనున్నారు. ఈ విషయమై ముందుగా జపానుఅధికారులకు తెలియజేయబడెను. ఆప్రెయినుమీద ఆయాదేశాలపతాకములు అలంకరింపపడును. (రూటరు)

అమెరికా యుద్ధనావల ఆకస్మిక ప్రయాణము

ఎక్కడికో తెలియదు

ఎందుకో తెలియదు

సాండీగో, (కాలిఫోర్నియా)

కాలిఫోర్నియా ప్రభుత్వమువారు ఆకస్మికముగా నౌకాదళసైనికులకు ఉత్తరువులను నేటి రాత్రి జారీచేసిరి 9 అమెరికను యుద్ధనావలమీద ఆ సైనికులు ప్రయాణమై పోవలెను. వారందరును సాండీగోకు 120 మైళ్ళదూరములో నున్న సాన్పెడ్రోవద్ద హాజరుకావలెను. నాటకప్రదర్శనములకును, బయాస్కోపులకును వెళ్లియున్న సైనికులందరును హఠాత్తుగా తమ యుద్ధనావలకు చేరవలసినదిగా ఉత్తరువు చేయబడిరి. ఈప్రయాణము ఎందుకో ఎక్కడికో వారికి తెలియదు విమానదళములుకూడ యీప్రయాణమునకు ఆయత్తము కావలసినదిగా ఉత్తరువుచేయబడెన. సైనికుల ఆకస్మిక వ్యూహములకు సంసిద్ధులగుటకై ఇది యొకశిక్షణముగా యిట్టిప్రయాణము నౌకాదళాధికారులచే ఏర్పాటు చేయబడెను. మంచి సెలవుదినములలో పండుగలలో సైనికులు వినోదకలాపములయం దున్నప్పుడు ఉత్తరువుచేయగానే వారందరును వెంటనే వచ్చుటకు ఆయత్తులై యుండవలెను. అందుకొరకు ఇది పరీక్షార్థమైనశిక్షణము (రూటరు)

నూతన ఐరిష్ ప్రజాస్వామ్యము

ఆంగ్ల ప్రభుత్వమువారు అధినివేశములతో సంప్రదించుచుండుట

లండను, డిశంబరు 20 —

ఐరిష్ ఫ్రీస్టేటు డిసెంబరు 29 తారీఖునుండియు రిపబ్లికు అనగా ప్రజాస్వామ్యమగు చుండెనుగదా, అట్టిస్థితిలో బ్రిటిష్ సామ్రాజ్యమునందు ఐర్లెండు స్థానమేదియను విషయమై అధినివేశకులకార్యకర్తల అధినివేశములతో సంప్రదించుచుండెనాయని కామన్సు సభలో హాన్సన్ బీగారడుగగా ఈవిషయమును సంబంధించిన కొన్ని విషయములను గూర్చి తాను అధినివేశప్రభుత్వములవారితో సంప్రదించుచుండెననియు, అవి పూర్తియగువరకు తాను ప్రకటన చేయజాల దనియు మాల్కమ్ మాగ్డోనాల్డుగారు చెప్పిరి.

(రూటర్)

స్పెయిను ప్రభుత్వ విజయము

టెరువల్ ప్రభుత్వసేనల వశమగుట

బార్సిలోనా, డిసెంబరు 21 —

చలిలో, మంచులో ఘోరముగా యుద్ధము చేసి ప్రభుత్వసేనలు టెరువలును వశపరుచుకొనిరని అధికారరీత్యా ప్రకటింపబడు చున్నది. విద్రోహులు మూడుపార్శ్వ ప్రభుత్వ సైన్యములమీదబడి యుద్ధముచేసిరి. కాని వారిలో చాలమంది హతులైరి. తిక్కినవారు ప్రాణములను దక్కించుకొనుటకు వెనుకకు వెళ్లిరి. విద్రోహుల మొత్తముసేనలో 100 కి 40 వంతులు టెరువలులో యుద్ధముచేసిరని అంచనా వేయబడుచున్నది.

* * *

టెరువలులో ఘోరయుద్ధము

ఆరురోజులు మట్టాడియైనమీదట టెరువలు ప్రభుత్వసేనల వశ మగుసూచన లగపడుచున్నవి ప్రభుత్వమువారి మరఫిరంగులు నగరమధ్యభాగమును నాశముచేయుచున్నవి. బంధనపై నమర్చబడిన తుపాకులు నగరమును యాగ్గముగావించుచున్నవి గొప్పవెలుగు నిచ్చు దీపపుకాంతులలో యిరుపక్షములవారికిని ఘోరమగుయుద్ధము జరుగుచున్నది. విద్రోహుల ప్రయత్నములన్నియు విఫలము లయ్యెను. (రూటరు)

* * * *

అమెరికావారి పొగయోడకు అపాయము

ఆంస్టర్‌డామ్, డిశంబరు 21.—

'సిటీ ఆఫ్ హంబర్గు' అనుపొగయోడ, మనుష్యులను చేరవేయునది హాలెండుసముద్రములో బెల్జియన్ స్ట్రీమరుతో డీకొనెను. ఈ స్టీమరులో 80 మంది యుండిరి ఓడకు రెండుచిల్లులు పడి నీరు నిండెను సహాయమునకై ఓడఅధికారులు కోరగా డచ్చి, జర్మనునౌకలు సాయమునకు వెళ్లెను బెల్జియనునావకుగూడ కొంతనష్టము కలిగెను. (రూటరు)

అంతర్జాతీయ చక్కెర ఒడంబడిక

అమెరికా సెనేటువారు స్థిరపరచుట

లండన్, డిసెంబరు 21.—

మేమాసములో లండనులో సంతకములు చేయబడిన అంతర్జాతీయ చక్కెర ఒడంబడికను సెనేటువారు స్థిరపరిచిరి. (రూటరు)

ఫ్రెంచివారి వైమానిక బలము

ఫ్రెంచి సామ్రాజ్యమును రక్షించుటకు సమర్థమైనది

ఆంగ్లో-ఫ్రెంచి సహకారమునకు యత్నములు

లండన్, డిశంబరు 21 —

ఫ్రెంచి వైమానికదళములవారు పర్యటనము చేసి తిరిగి వచ్చినప్పుడొసంగినవిందులో ఫెట్జీగారు గారవప్రసంగము చేయుచు ఫ్రెంచివారి వైమానిక బలములు ఫ్రెంచి సామ్రాజ్యమునంతయు చుట్టివచ్చుట విమానచరిత్రయం దత్యంత ప్రాముఖ్యము వహించిన విషయమని చెప్పెను ఫ్రెంచివారి విమానములు ఫ్రాంకుదేశమును కాపాడగలిగియున్నవని యిందువలన వ్యక్తమయ్యెనని ఆయన చెప్పెను. మరియు కొలదిగంటలలో ఫ్రాంకనుండి ఆఫ్రికాకు బాంబులు వేయగలిగిన విమానములను పంప వీలుగననికూడ ఇందువలన వ్యక్తమయ్యెను. భూమిపైనగాని, సముద్రముపైనగాని జరుగు యుద్ధములో ఈవిమానదళములు పాల్గొనుచో ఫ్రాంకునకు తప్పక జయము చేకూరగలదనికూడ ఆయన చెప్పెను.

ఆంగ్ల-ఫ్రెంచి వైమానిక సహకారము

లండన్, డిశంబరు 21 —

ఆంగ్లదేశము లో క్రొత్తరకములగు విమానములు, ఆయుధములు యెట్టినియున్నవో కనుగొనుటకుగాను జనవరి ప్రారంభమునుండి విమానవిశ్వణులు ఆంగ్లదేశమునకు వస్తున్నారని రూటర్ రాజకీయ విలేఖరికి తెలియచున్నది రెండుదేశముల విమానదళములు కలిసి పోరాడుటకు అవకాశములు యేర్పరుపబడును. (రూటర్)

ఈజిప్టు మంత్రిపై ప్రజల ఆగ్రహము

మంత్రికారు పాడుచేయబడెను

కైయిరో, డిసెంబరు 21.—

ఆబ్దీను రాజనగరులో రాజాగారి యెడల భక్తిమాపుటకు ప్రజలు గొప్పప్రదర్శనము చేసిరి ప్రదర్శనములో ప్రజలుఆర్థిక మంత్రియగు ముక్రం పాషాగారి యెడల తమ ఆగ్రహమును వెల్లడించిరి. మంత్రిరాగానే ప్రజలు వారిని చుట్టుముట్టి బెదరించిరి. ముక్రం పాషామోటారుకారు పాడుచేయబడెను. రాజుగారి సేవకులు మంత్రికిఅపాయము కలగకుండ రాజభవనములోనికి తీసికొనిపోయిరి. ప్రజాసమూహములు మాటిమాటికి కోరగా ప్రజా మేడవసారాలోనికి 5 సార్లు వచ్చినవబడెను.

(రూటరు)

పాలస్తీనాలో అల్లరులు

మిలిటరీకిని అరబ్బులకును సంఘర్షణము

జెరుసలేము, డిసెంబరు 21.—

మిలిటరీవారికిని ఆయుధపాణులగు అరబ్బులకును యుద్ధము కలగుటచేత శుక్రవారములగాయతు కొంతమంది అరబ్బులు మరణించిరనియు, కొందరు గాయపడిరనియు తెలియుచున్నది చాల ఆయుధములు, మందుగుండుసామానుగూడ మిలిటరీవారికి చిక్కెను

డిసెంబరు 17-వ తారీఖున మరణదండనము విధింపబడిన ఖైదులకు కొన్నాళ్లవరకు దండనము ఆపియుంచబడినది. (రూటరు)

అమెరికాయుద్ధనావల అభివృద్ధి

లండను, డిసెంబరు 20:—

క్రొత్తగా యుద్ధనావలను కట్టుటకు ప్రతి సంవత్సరము 50 మిలియనులడాలర్లు ప్రత్యేకింపవలెనని నౌకాశాఖవారు కాంగ్రెసును కోరిరి. ఈద్రవ్యముతో 2 గొప్ప యుద్ధనావలు, ఒకొక్కటి 60 మిలియనుల డాలరులు చేయుననియు ఇట్టివి రెండు కట్టుటకు యిదివరకు సంకల్పింపబడెను అనికాక యిప్పుడివి కట్టబడును—రెండు తేలికపాటి యుద్ధనావలు (క్రూయిజర్లు) 8 డిస్ట్రాయిర్లు, 6 జలాంతర్గాములు (సబ్‌మెరీన్సు) కొన్ని చిన్న నావలు కట్టుటకు సలహా యివ్వబడుచున్నది. (రూటరు)

ఇండ్లు కట్టించుటకు బిల్లు

అమెరికా సెనేటులో వాయిదాపడుట

వాషింగ్టన్, డిసెంబరు 21 —

హౌసింగ్ బిల్లు అనగా ఇండ్లుకట్టుటకు ప్రభుత్వము వారిబిల్లును ఆమోదింపక పూర్వమే అమెరికా సెనేటుసభ ఆపుచేయబడెను. రూజ్‌వెల్టుగారు గావింపదలచిన గొప్ప శాసనములలో నిది యొకటి. జనవరి దాకా ఈబిల్లు వాయిదా వేయబడినది. (రూటరు)

అబిసీయాపై ఇటలీ ఆధిపత్యము

అంగీకరించుటకు నార్వే యిష్టపడకుండుట

ఆస్లో, డిసెంబరు 21.—

విదేశాంగమంత్రియగు కొహట్‌గారితో మాట్లాడగా గొప్ప పాశ్చాత్యదేశములవారు అబిసీనియాపై ఇటలీవారి ప్రభుత్వమును అంగీకరించుటకు ఆస్లోకన్వెన్షనులో సంతకము చేసినవారందరు కలిసికొనవలెనని దర్బి ప్రభుత్వమువారు గావించిన సూచన నార్వేవారికి అంగీకారము కాదని ఆయన చెప్పెను. (రూటరు)

ఫ్రాంక్ కెల్లాగ్‌గారి మరణము

న్యూయార్కు, డిశంబరు 21 —

కెల్లాగ్ పాక్టు అని ప్రసిద్ధిగాంచిన అంతర్జాతీయ సంధికి ప్రధానకారకుడైన ఫ్రాంక్ కెల్లాగ్‌గారు మరణించిరి (రూటర్)

ఫ్రాంక్ బిల్లికెల్లాగ్‌గారు అమెరికాదేశపుజాతీయవేత్త, న్యాయవాది జననము 1856. ఈయన అమెరికా సెనేటు సభ్యుడుగా పనిచేసెను. 1924 సం॥ లో ఆంగ్లదేశమునకు రాయబారిగా నియమింపబడెను 1925 సం॥ లో రాయబారి ఉద్యోగమునకు రాజీనామా నిచ్చి అమెరికాలో మంత్రియయ్యెను అమెరికాదేశమునకు ఆయన క్షేమకరములగు పనులనేకముచేసినను ఆయనను మానవకోటి జ్ఞాపకముంచుకొనదగినది కెల్లాగ్ సంధిఅని చెప్పబడుచున్న సంధి అంతర్జాతీయ వ్యవహారము నా పరిష్కరించుటయందు యుద్ధము తగిన సాధనముకాదని 15 రాజ్యములవారిచే ఆయన ఒప్పించెను. 1928 సం॥ ఆగస్టు 27 తారీఖున ప్యారిసులో ఈసంధి జరిగెను. ఈయనకు నోబెల్ శాంతి బహుమాన మొసంగబడెను ఈయన చనిపోవుటవలన ప్రపంచశాంతి యేర్పరుపప్రయత్నించిన ఒక మహామహుడు అస్తమించెను.

అమెరికా ఇంగ్లండుల వాణిజ్య ఒడంబడిక

ఆంగ్లప్రవీణులు అమెరికా వెళ్లుచుండుట

లండను, డిశంబరు 21.—

క్రొత్త ఆంగ్ల అమెరికా వ్యాపార ఒడంబడికకై రాయబారములు ప్రారంభించుటకు జనవరి ప్రారంభములో ఆంగ్ల ఆర్థిక నిపుణులు వాషింగటన్ వెళ్లెదరు. (రూటరు)

ఆంగ్లదేశములో వైమానిక ప్రమాదము

చనిపోయినవారెవ్వరో తెలియకపోవుట

లండన్, డిశంబరు 21.—

గ్లోస్టర్‌షైరు కొండ ప్రాంతమున మంచు దట్టముగా కప్పియుండుటచే దారి తెలియక ఒక విమానము క్రిందపడెను. చనిపోయినవారిలో యిద్దరి శవము లెవ్వరివో యింకను కనిపెట్టబడలేదు. ఈసంవత్సరము వైమానికప్రమాదములు 93 జరిగెను. చచ్చిపోయినవారి సంఖ్య 153

(రూటరు)

సింధు కళాశాల విద్యార్థుల సమ్మె

అధికారుల విద్యార్థుల పట్టుదల

సమాధానమునకు కాంగ్రెసునాయకుల ప్రయత్నము

కరాచీ, డిసెంబరు 20 —

సమాధానప్రయత్నము పూర్తి కానందున డి. జె. సింధు కళాశాలను జనవరి 2 తేదీవరకు మూసివేయుటకు ప్రిన్సిపాలు సమ్మతించిరి.

డాక్టరు పట్టాభి, ప్రొఫెసరు ఘనశ్యాం గార్లు (కాంగ్రెసు నాయకులు) నిన్న నేడు సమాధానమునకు కృషిసల్పు చున్నారు.

ఉదయము 10 గంటలకు కళాశాల ద్వారము దగ్గర సమ్మె విద్యార్థులు చేరి పికెటింగు ప్రారంభించిరి కళాశాలను మూసివేసితిమని ప్రిన్సిపాలు ప్రకటించినతర్వాత విద్యార్థులు పికెటింగు మానివేసిరి.

విద్యార్థి టర్ పూర్ కళాశాలలోచేరుననియు, అల్లరి జరుగకుండుటకు ఈలదు ఎట్టిపనులు చేయుమన్నను చేయుటకు సిద్ధముగా ఉన్నాడనియు ప్రిన్సిపాలు ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో చెప్పెను.

"బలోచిస్థాన్ కళాశాల నుండి వెడలి పోవలెను లేదా చివరవరకు మేము సమ్మెను సాగించెదము" అని సమ్మె విద్యార్థుల నాయకుడు ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో చెప్పెను. సమ్మె సంఘమువారు ఇదేమాదిరి ధోరణిలో విద్యార్థులకు విన్నవించుచున్నారు. తమయొక్కయు, తమ సోదరులు యొక్కయు హక్కులను నిలుపవెట్టు కొనవలెనని విద్యార్థుల పట్టుదల. (అ. ప్రె)

అస్సాము అసెంబ్లీలో ప్రతిష్టంభనము

గవర్నరు ప్రత్యేకాధికారములను నుపయోగించుట

ప్రధానమంత్రి గ్రాంటు ఉపపాదన చేయ నిరాకరించుట

షిల్లాంగు, డిశంబరు 21:—

నేను అస్సాము అసెంబ్లీసభ జరుగుచుండగా, 1-1-37 మొదలు 31-3-38 వరకును కమీషనరు కార్యాలయోద్యోగుల జీతముల నిమిత్తము 15164 రూపాయలను శాంక్షనుచేయగోరుచు తన ప్రత్యేకాధికారముక్రింద గవర్నరు పంపినసందేశము చదువబడెను.

"నెనుక బడ్జెటు సెషను జరిగినపుడు కమీషనరు ఫీసు సిబ్బందిని తీసివేయునట్లు తీర్మానింపబడెను. అపుడు ఈ సిబ్బందికి షష్టిమెంటరీ గ్రాంటు సభవారు నిరాకరించిరి. కావున యిపుడు గవర్నరుపంపిన తీర్మానము నుపపాదింపగూడదు" అని నెనుక ప్రభుత్వన్యాయశాఖా సభ్యుడుగా నుండిన రాయబహదరు సి. పి దత్తాగారు నుడివిరి.

ఈ విషయమున నాకును గవర్నరుకును అభిప్రాయభేదము కలిగినది నేను దీని నుపపాదింపను" అని ప్రధానమంత్రి సర్ మహమ్మదుసదుల్లాగారనిరి.

"ఈతీర్మానమును మంత్రులలో నొకరుపపాదింపవలెను. ఇది యీ సెషను కడపటిదనము కావున నిబంధనలప్రకారము దీనినిగూర్చి యోచించి వోటుచేయుటకు వ్యవధిలేదు కావున దీనినిగూర్చి ఆలోచింపవీలులేదు. రాయబహదరత్తాగారి ఆక్షేపణ పరియోనది" అని సభాధ్యక్షుడు బి. కె దాసుగారనిరి. (యు. ప్రెస్)

భారతీయ వర్ణాంతర వివాహము

లండనులో జరుగుట

కాయస్థ రజపుత్ర కుటుంబములవి య్యము

లండను, డిశంబరు 21:—

జయపూరు మహారాజు సోదరుడగు రాజకుమార యశ్వంతసింగుగారు లండనునందలి కోహినూర్ ఇండియన్ రెస్టురాంటు (కాఫీహోటలు) యజమాని కుమార్తె కుమారీ కాశ్మీరక్ గారిని వివాహమాడెను ఆంగ్లదేశములో జరిగిన వర్ణాంతర వివాహములలో నిది మొదటిది. వరుడు రజపుత్రుడు, వధువు కాయస్థా వివాహసమయమున సర్ పాదీలాల్, డిప్యుటీ హైకమీషనరు భార్య శ్రీమతి రామరావు మున్నగువారు సేవకులుండిరి. వివాహము హిందూపద్ధతిలో జరిగెను.

(రూటరు)

రైల్వే ఆర్థిక స్థాయిసంఘము

పదికోట్ల రూ॥ కార్యక్రమమును నిర్ణయించుట

వరదలనుండి భద్రతకై ఏర్పాటు

న్యూఢిల్లీ, డిశంబరు 21 —

రైల్వే ఆర్థికస్థాయిసంఘము ప్రభుత్వ, రైల్వే లకవచరములను నిర్మాణాదికములకై పెట్టుబడి ధనమునుండియు విలువతగ్గు నిధినుండియు వచ్చించునట్టి భారమును కార్యక్రమమును నిర్ణయించెను. అసలు మొదట ఖర్చుపెట్టుటకు నిర్ణయింపబడిన మొత్తము 12½ కోట్లు. కాని ప్రభుత్వ రయిల్వేలనుకొన్నంత ఎప్పుడును ఖర్చుపెట్టవలసట అనుభవవిద్యము. కావున ఈ12½ కోట్లలో 1½ కోటియైన ఖర్చుగాకుండ నుండగలదు స్థాయిసంఘమునకు కార్యక్రమము పంపినతరువాత ప్రభుత్వ రయిల్వేల అధికారవర్గములు కొన్నిమార్పులను సూచించెను ఆమార్పుల ఫలితము ఖర్చులో 30 లక్షలతగ్గుదల. రయిలుబండ్లు ఇప్పుడున్నవాటికే వాడుటవలన 25 లక్షలవ్యయము తగ్గును. ఒక కోటియాపాయలు అప్పు పుట్టకపోవుటచే పెట్టుబడి విలువ తగ్గునిధులనుండి ఒకకోటి వెచ్చింపనవసరముండదు. చివరకు వెచ్చింపవలసిన మొత్తము 9½ కోట్లేయగును.

ముఖ్యకార్యక్రమాశములు

కార్యక్రమాంశములలో ముఖ్యములైన ఢిల్లీలో బాబ్దానవాబ్దా ప్రాజెక్టు కొనసాగించుట ఒకటి సింధుప్రభుత్వముతో రైల్వేబోర్డు కలిసి సంప్రతించి సిడలుచేసుకొనవలెను. సంప్రతింపులు ఫలితముగా తుదకీప్రాజెక్టును కొనసాగించుట నిశ్చయమగుచో, అనుకొన్నదానికన్న 8 లక్షలెక్కువ ఖర్చుపట్టును.

వరదలనుండి సంరక్షణ

రెండవ అంశము ఏమన: సోనేపూరుఘుప్రాలకు మధ్య రైలుకట్టను ఎత్తుచేయుట, ఆవసరమనిగోచిన క్రొత్తచోట్ల వంతెనలను నిర్మించుట, వరదలు వచ్చినపుడు రైలుమార్గము పాడుగాకుండుటే ఈపనులు తలపెట్టుటకు ముఖ్యమగు కారణము. సోనేపూరుఘుప్రాలకుమధ్య డబుల్ లైను వేయబడును. సోనేఘుప్రాలమధ్య ఈ మూడుపనులు నిర్వర్తించుటకు మొత్తము 17 లక్షలుకు (ఆ. ప్రె.)

కాంగ్రెసు కిసాన్ సమస్య

"రైతుసభలను బహిష్కరింపలేదు"

బీహారు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ప్రకటనను సమర్థించుట

రాజేంద్రప్రసాదుగారి ప్రకటనము

పాట్నా, డిశంబరు 21:—

బాబు రాజేంద్రప్రసాదుగారి ప్రకటనను గా వించుచున్నారు: —

ఉత్తర బీహారులో 8 జిల్లాల కాంగ్రెసు కమిటీలు, రాష్ట్ర రైతుపక్షాధ్యక్షులను స్వామి సహజానందగారు రైతుల తరపున కొనసాగించుచున్న కార్యక్రమముతో ఎట్టి సంబంధముంచుకొనకుందుబకు నిశ్చయించెను. ఆనిశ్చయమును బీహారురాష్ట్ర కాంగ్రెసు కమిటీఅయొక్క కార్యసంఘము ఆమోదించెను. సహజానంద సరస్వతిగారు రాష్ట్ర కాంగ్రెసు కమిటీయొక్క కార్యసంఘములో సభ్యులు, అఖిల భారత కాంగ్రెసు కమిటీలోను సభ్యులు, వారిరైతు కార్యక్రమముతో సంబంధము విడగొట్టుకొనునట్లు బీహారు రాష్ట్ర కాంగ్రెసుకమిటీ తీర్మానించుటను రైతు సభవారు తీవ్రముగా ఆక్షేపించిరి. అసలు నిజముగా రాష్ట్ర కాంగ్రెసుకమిటీ తీర్మానమున కర్థమేమి?

ఆ తీర్మానము కర్థము కాంగ్రెసు రైతుసభను నిషేధించుచున్నదని గాని, దానిని బహిష్కరించుచున్నదని గాని అర్థముగాదు. ఆ రైతుసభలో పనిచేయుచున్న కాంగ్రెసు వాదులను, తన్న భాధ్యతులు ప్రస్తుతము కొనసాగించుచున్న కార్యక్రమము అహింసావిరుద్ధము గా నవారి కార్యక్రమమును మాత్రము బహిష్కరించవలెనని, పాల్గొనరాదని దాని కర్థము. రైతు సభలో కాంగ్రెసువాదులు సభ్యులుగా నుండరాదని కాదు.

రైతు సభ్యోకన యిచ్చవచ్చిన కార్యక్రమమును నడుపుకొనవచ్చును కాని, కాంగ్రెసు మూల సిద్ధాంతమగు అహింసకు విరుద్ధమగు కార్యములకు దిగుచో వాటిలో ఆసభలోని కాంగ్రెసు వాదులు పాల్గొన రాదని శాసించుటకు కాంగ్రెసుకు అధికారముగలదు. సహజానందు గారి నాయకత్వమున జరుగుచున్న ఉపన్యాసాదులు ఏవో ఒకవిధమున హింసతో కూడిన తిరుగుబాటులకు ప్రోత్సహించునవియై యున్నవి.

(అ. ప్రె)

కే. శే. టి. ఎల్. ఆర్. చంద్రను

సేలం ప్రొహిబిషను ఉద్యోగి ఆకస్మికమరణము

మదరాసు, డిశంబరు 22:—

టి. ఎల్, ఆర్. చంద్రనుగారు ఐ. సి. ఎస్. సేలంలో మద్య నిషేధముగూర్చి ప్రత్యేకముగ నియమింపబడిన ఉద్యోగి నేడుదయము ఆకస్మాత్తుగ మరణించెను.

వీరు నిన్నసాయంకాలము పెన్నిసుఆడిరాత్రి సుఖముగ నిద్రించి నేడుదయము స్నానము గదిలోనికి పోయి నుండె నిలచిపోయి ఆకస్మాత్తుగ మరణించిరి. వారి శవము మదరాసు నకు నేడు రప్పించబడెను. వారి భార్య మదరాసులో గలదు. చంద్రనుగారికి కొంతకాలమునుండి నుండె నీరసముగ నుండెను. క్రొత్తగా యింతలో యింతప్రమాదము కలుగునని ఎవ్వరు అనుకొనలేదు.

మైసూరుకాంగ్రెస్ సంఘాధ్యక్షునకు నోటీస్

కోలారు జిల్లామేజస్ట్రేటు మొదటిహెచ్చరిక నంపుట

బెంగుళూరు, డిశంబరు 21:—

"ఇచటను యితరస్థలములలోను మీ రొపంగుచున్న ఉపన్యాసములు మైసూరుదొరతనముపట్ల రాజద్రోహకరముగా నున్నవి. మీ రీధోరణిని మార్చుకొననిచో మీపై క్రిమినలకేసు చేయబడును" అని కోలారుజిల్లా మేజస్ట్రేటు పంపిన నోటీసు మైసూరుకాంగ్రెసు సంఘాధ్యక్షుడును, కోలారుజిల్లాబోర్డు అధ్యక్షుడును వెనుకమదరాసు శాసనసభ్యుడునగు కే. వెంగల్రాయరెడ్డిగారికి అందజేయబడెను. డాక్టరుపట్టాభిగారు మైసూరు సంస్థానములో సంచారము చేయుచున్నందున రెడ్డిగారుగూడ వారితో వెళ్లుచున్నారు.

(అ. ప్రె)

సాంఘిక కలహమున ఆందోళనచేసిన నేరమునకు శిక్ష

జబల్పూరు, డిసెంబరు 21:—

క్రిందటి దసరా ఉత్సవముల సందర్భమున తటస్థించిన సాంఘికకలహమున ఆందోళనచేసిన నేరమునకు అడిషనల్ జిల్లామేజస్ట్రేటు 7 గురు మహమ్మదీయులకు, 5 గురు హిందువులకు ఒక్కొక్కరికి 4 సెలలు మొదలుకొని 1 సం॥ వరకు కఠినశిక్షలు, రు 15 మొదలుకొని రు 25 వరకు జరిమానాలు విధించిరి. (అ. ప్రె. స్పె)

కాంగ్రెసు ముస్లిం ప్రచారకుల సభ

అలహాబాదు, డిసెంబరు 21:—

సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు ముస్లింప్రచారకులసభ ఆనందభవనమునజరిగెను. సభకు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారుగూడ హాజరైరి. సభవారు భావికార్యక్రమమునుగూర్చి చర్చించిరి.

(యు. ప్రె)

ఉత్తరఇండియా పీపుల్సుబ్యాంకు కేసు

ముద్దాయి గౌబాగారిని విడుదల చేయుట

లాహోరు, డిసెంబరు 22:—

ఉత్తర ఇండియా పీపుల్సుబ్యాంకు ద్రవ్యము 8 లక్షలు దుర్వినియోగపఱచిరను నేరమును కె. యల్. గౌబా యం. యల్. ఎ. రూపనారాయణ మోహి ఉద్దీన్, నందలాల్ గార్లపై ఆరోపించిరి. స్పెషల్ సెషన్సు జడ్జి హిల్టన్‌గారు ఈనేరమున నేడు తీర్పుచెప్పిరి. ఆసెషన్లు నిర్ణయముతో జడ్జి ఏకీభవించి, ముద్దాయిలు నిర్దోషులని తీర్పుచెప్పిరి.

లక్షరు, లతోకూడిన వేరొక నేరము గౌబా రూపనారాయణగార్లపై ఆరోపించియుండిరి. ఈనేరమును ఉపసంహరించుకొనిరి.

(యు. ప్రె)

ఆర్థిక మంత్రుల సభ

రాష్ట్ర ఋణకార్యక్రమమును గూర్చి చర్చ

ఆదాయపు పన్నులో పాళ్లు

క్రొత్తఢిల్లీ, డిశంబరు 21:—

రాష్ట్రములయొక్క ఆర్థిక మంత్రులు ఢిల్లీలో త్వరలో సమావేశము కానున్నారు.

రిజర్వు బ్యాంకు గవర్నరు హైలరుగారును పాల్గొందురు.

రాష్ట్రప్రభుత్వములు వివిధకార్యక్రమములకై గయికొనదలచిన ఋణమునుగురించియు, సెమియర్ నివేదిక ప్రకారము రాష్ట్రములు ఆదాయపు పన్నులో పొందవలసిన పాళ్లను గురించియు ముఖ్యముగా చర్చజరుగును. మంత్రులు కోరు ఏవిషయమైన చర్చింపబడును. గిరిగీసిన కార్యక్రమ మేమియులేదు.

(స్వ. వి)

కార్మిక శాసనములు

ఇండియాలో ప్రభుత్వచర్య, తొందరపాటును సూచింపదు

బట్లరుగారి సమాధానము

కలకత్తా, డిశంబరు 21:—

నిన్న యూరోపియను వర్తక మండలి సభలో రౌడుకే గారు ఇండియాలో ప్రభుత్వమువారు కార్మికులకు సౌకర్యములు కల్పించుటలో తొందరపాటు చూపుచున్నారు, పరిస్థితులనుబట్టి అవసరమునుపంతకన్న త్వరగా ఈ విషయమున ప్రవర్తించుచున్నారని తెలిపినదానితో ఏకీభవించుచూ అని అంతర్జాతీయ కార్మికశాఖాలయ డైరెక్టరగు, హరోల్డు బట్లరుగారు ఆ అభిప్రాయముతో తా మేకీభవించుట లేదని స్పష్టముగా చెప్పిరి. ఐతే ఆసియాఖండములో అన్ని ఇతర దేశములకన్న కార్మికులకు సౌకర్యములకల్పించు శాసనములు ఇండియాలోనే యెక్కువగా చేయబడుచున్నవని అంగీకరింతుమనిరి.

కలకత్తాలో కార్యక్రమము

బట్లరుగారును, వారితో వచ్చిన అంతర్జాతీయ కార్మికశాఖాలయ ఇండియాశాఖకు డైరెక్టరగు డాక్టరు పిళ్లై, అంతర్జాతీయ కార్మికశాఖాలయ శాస్త్రీయ శాఖా సభ్యులగు ఆర్. రావు, పి. డబ్ల్యు. మార్టిను గార్లు నేడు సాయంత్రము కలకత్తానుండి పాట్నాకు బయలుదేరెదరు.

ఇండియాప్రభుత్వమునకు చేయనున్న సిఫార్సు

కలకత్తాలో వారు చేసిన పనులలో ముఖ్యమైనది, కార్మికశాసనములు వర్తింపని చాల చిన్న ఫ్యాక్టరీలలో కార్మికుల స్థితిగతుల పరిశీలన. ఈ ఫ్యాక్టరీలలో పనిచేయు కార్మికులకు ముఖ్యముగా బాలురకు తన సౌకర్యముల నేర్పరచు కార్మికశాసనము లవసరమని ఇండియాప్రభుత్వమునకు సిఫార్సుచేయు నిమిత్తమై వీరి పరిశీలన కొనసాగించుచున్నారు.

కలకత్తాఫ్యాక్టరీల ప్రశంస

కలకత్తాలో పెద్దఫ్యాక్టరీలలో గాలి వెలుతురు పరిశుద్ధత, చాల యూరోపియను దేశములలోకన్న బాగున్నవను అభిప్రాయమును బట్లరుగారు వెలిబుచ్చిరి. చిన్నఫ్యాక్టరీలలో కార్మిక పరిస్థితులు అతికష్టముగానే యున్నవనిరి.

వీరు 24-వ తేది పాట్నానుండి అలహాబాదుకు బయలుదేరెదరు.

సహ్రూగారితో సంభాషణ

అలహాబాదులో నెహ్రూగారితోను, సంయుక్తరాష్ట్ర మంత్రియగు కట్జుగారితోను, సర్ తేజ్ బహాదూరు సప్రూగారితోను ముచ్చటింతురు. ఢిల్లీకి 27-వ తేది చేరుకొందురు. జనీవాకు జనవరి 8-వ తేది పయనమగుదురు.

(అ. ప్రె. స్పె)

మద్రాసు కార్మికసంఘము

పై సంఘయాజమాన్యమున రేపు 23 వ తేదీ సాయం 5 గం ది. బ. పి. కేశవపిళ్లపార్కులో బహిరంగసభ జరుగును. శ్రీయుతులు జి. రామాంజులనాయుడు, యస్. సత్యమూర్తిపిళ్ల, పి. యం. ఆరికేశవులు నాయకరుగార్లు ఉపన్యసింతురు.

అఖిలభారత ప్రాచ్య విజ్ఞానసభ

(5 వ పేజీ తరువాయి)

నిక శాస్త్రవిషయములను ఆధునిక భావములను సంస్కృతమునందు చక్కగా సులభముగా వెల్లడింపవీలను. డా॥ చాలంబైనుగారు యీవిషయమై కాశీలో పరిశోధించి సాధ్యమగునని తీర్మానించియుండిరి.

ఈదేశభాషలన్నియుసంస్కృతజన్యపదములతో నిండియున్నవి. ఈదేశమునందుసంస్కృత భాషాజ్ఞానము సర్వత్ర వ్యాపించినయెడల, సంస్కృతమునే ఆధారముగా గైకొని బౌద్ధమతగ్రంథము లన్నియు వ్రాయబడినందున అట్టి సంస్కృత మూలాధారముగల ఇతరదేశాలలోని మతావలంబులందరును భారతీయులకు సన్నిహితపరిచితులు కాగలరు. తూర్పు ఆసియాఖండము, మధ్యాసియాఖండముకూడ యీసన్నిహితబాంధవ్యములో చేరగలవు.

అధ్యక్షుడు పైరీతిగా ఉపన్యసించినపిమ్మట, డా. వింటరునిట్జు, డా. కే. పి. జయస్వాలు, రా. బ. ఆర్. వరసింహాచార్య, ప్రొఫెసరు ఇ. రాప్సను, ప్రొఫెసరుజాకబిగార్ల మరణములకై సభవారిసంతాపమును తెలియజేయుచు తీర్మానముచేయబడెను.

సాయంకాలము రా. బ, కే. యస్. దీక్షితు (ప్రాచ్యశిల్ప పరిశోధనా డైరెక్టరుగారు) సింధునదీతీరప్రాంత పురాతన నాగరికత యనువిషయమై ఉపన్యసించిరి.

భారతదేశపు ప్రాచ్యశిల్ప పరిశోధనాశాఖా డైరెక్టరు జనరలు డా॥ డబ్లియు, యఫ్, స్టట్లీయుగారు జావాలోని భారతీయశిల్పము అనువిషయమై యుపన్యసించిరి.

మంగళవారము నాడు యీమహాసభలోని వివిధవిషయములకు సంబంధించిన ప్రత్యేక శాఖాసభలు వేర్వేరుగా సమావేశమయ్యెను.

దక్షిణదేశభాషలనుగురించి, చర్చించుటకొక శాఖాసభ సమావేశమయ్యెను. దీనికి రా, సా, మహాకవి ఉల్లూరు యస్. పరమేశ్వరయ్యరుగారు అధ్యక్షత వహించిరి. వీరు తమ అధ్యక్షోపన్యాసమునందు యీక్రిందివిషయములను చెప్పిరి:—

దక్షిణదేశభాషలు: హిందీ ప్రచారము

దేశాభిమానియైనవాడు హిందీభాషను తృణీకరింపజాలడు. అది అఖిలభారతభాష కావలసియున్నది. హిందీభాషాప్రచారమువల్ల ఉత్తర హిందూస్థానము దక్షిణహిందూస్థానము సన్నిహితసాహచర్యసుకలవై యుండగలవు. హిందీభాషా వ్యాప్తివల్ల బెంగాలీ గుజరాతీ మరాఠీభాషలు అంతరింపవు అనేక కారణాలవల్ల ప్రతివారును తమ మాతృభాషను శ్రద్ధగా రక్షించవలెను. అన్నిటికన్న అగ్రగణ్యమైనది. ఆంగ్లభాష. ఆధునికకాలమందు ఇంగ్లీషుభాషాజ్ఞానము అత్యంతావశ్యకమై యున్నది అటువిమ్మట సంస్కృతభాష ప్రతి హిందువునకున్న పవిత్రమైయున్నది. ప్రతి హిందూవిద్యార్థికిని పాఠశాలలలోని కొన్నితరగతులయందు సంస్కృతము నిర్బంధపఠనీయముగా నిర్ణయించవలసియున్నది. ఈవిధముగా విద్యార్థులు నాలుగు భాషలను నేర్చుకొనవలెననుట ఒకవిధముగా ప్రతిబంధకమే యగును, కాని మన దేశపరిస్థితులనుబట్టి అది అనివార్యమైన యిక్కట్టుగా నున్నది. అయితే హిందీభాషను దక్షిణాత్యులు వ్యావహారిక ప్రయోగమునకు సరిపడినంత మట్టుకే నేర్చవలెను. హిందీలో ఉపన్యసింపగల్గినంతసామర్థ్యము దక్షిణాత్యులమైన మనకు చాలును.

దక్షిణదేశపు ద్రవిడభాషల పరస్పరసామ్య విచారణ చేయవలెను ఒకభాషలోని వ్యాకరణమును మరొకభాషలోకి తర్జుమా చేసి చూడవలెను. దక్షిణదేశపు విశ్వవిద్యాలయము లిట్టి భాషాపరిశోధనలకు పూనుకొనవలెను. పండితులు ఏకాగ్రచిత్తముతో ఇట్టిపరిశోధనలు చేయవలెను.

దక్షిణదేశములోని కొండజాతులవారి శబ్దవిన్యాసములను శ్రద్ధగా పరిశోధించినయెడల, మన ద్రావిడభాషాపదజాలమునకు గల వ్యుత్పత్తి బోధపడగలదు. శబ్దవివరణకు అక్కరకురాగల అనేక నూతనాంశములు తద్వారా విదితము కాగలవు.

కడపటి వార్తలు

టోకియో, డిశంబరు 22:—

జపానులోన ప్రజాపక్షమును కార్మికకర్షక సంఘములను అణచివేయవలసినదిగా జపానుప్రభుత్వపు హోంమెంబరు అడ్మిరలు సూయెట్సూగోగారు ఉత్తరవు చేసిరి. ఈనెల 15 తేదీని జపానుదేశమంతటను ప్రజాసంఘములు ప్రభుత్వమువారిపై దండెత్తి చేసిరి. అందువల్ల టోకియో నగరమందు 108 మంది తీవ్రవాదులు అరెస్టు చేయబడిరి. ఇకరనగరములయందు 262 మంది అరెస్టుచేయబడిరి. ప్రజాశాంతి సంరక్షణశాసనమును ఉల్లంఘించుచు వీరు కమ్యూనిస్టుఉద్యమములను సాగించిరని అరెస్టుచేయబడిరి. అరెస్టు చేయబడినవారిలో జపాను శాసనసభయందు ప్రజాసాంఘికవాదులకక్షపు మెంబర్లు ఇద్దరు కలరు. విశ్వవిద్యాలయములోని ప్రొఫెసర్లు కొందరు కలరు. గ్రంథప్రకాశకులు ప్రచారకులు కొందరు కలరు. శాంతిప్రియపక్షమువారు కొందరు కలరు. (రూటరు)

మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెసు సంఘము

హరిపురము కాంగ్రెసుప్రతినిధుల ఎన్నికలు

మదరాసు, డిశంబరు 20:—

మదరాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెసుసంఘపు ఎన్నికాధికారి శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారిట్లు వ్రాయుచున్నారు.

హరిపురము కాంగ్రెసుకు ప్రతినిధిగా ఎన్నుకోబడుటకు గాను పెట్టబడిన 11 దరఖాస్తులలో యీ క్రింది 5 గురి దరఖాస్తులకు క్రమముగా నున్నటుల పరిశీలనలో నిర్ణయింపబడెను.

(1) శ్రీ టి. వి. రాఘవాచారి, (2) శ్రీ సి. జగన్నాథంపంతులు, (3) గౌ॥ శ్రీ టి. ప్రకాశం, (4) గౌ॥ రామదాసుపంతులు, (5) శ్రీ బి. రంగయ్యనాయుడుగార్లు.

శ్రీయుతులు వి. వి. సుబ్బరామ, నేతి సుబ్రహ్మణ్యం, సామి వెంకటాచలంచెట్టి, సి. పద్మనాభం, యం. చిన్నహనమయ్యగార్ల దరఖాస్తులు సక్రమముగా లేకుండెను.

ఎన్నికలు డిశంబరు 23 గురువారము నాడు గిడ్డంగివీధి నెంబరు 91 గృహమునందు ఉదయము 7 గంటలనుండి సాయంకాలము 5 గంటలవరకు జరుగును.

హిందీ పట్టప్రదానోత్సవము

మదరాసు, డిసంబరు 19:—

దక్షిణ భారతీ హిందీ ప్రచార సభ తాత్కాలిక డైరెక్టరు శ్రీ కే. పంజీవకామత్‌గారిట్లు వ్రాయుచున్నారు.

రాష్ట్ర భాష విశారద పరీక్షయందు దుత్తీర్ణులైనవారికి పట్టములు నిచ్చుటకు గాను దక్షిణ భారతీ హిందీ పట్టప్రధానోత్సవము డిశంబరు 29 వ తేదీ సాయంకాలము 5 గంటలకు త్యాగరాయ నగరయందలి రంగస్వామి మెమోరియలు హాలులో జరుగును. గౌ॥ జనాబ్ యాకూబు హుసేనునేటుగారు పట్టప్రదానోపన్యాస మొసగెదరు. ఈ ఉత్సవమునకు హాజరై పట్టములను గైకొనదలచు అభ్యర్థులు, దరఖాస్తులను డిశంబరు 25 వ తేదీలోగా సభా కార్యాలయమునకు పంపవలెను.

హిందీ వక్తృత్వపోటీ:—

హిందీ పట్టప్రదానోత్సవము సమయమున సభా పట్టభద్రులు పాల్గొను వక్తృత్వపోటీ యొకటి యీ నెల 29-వ తేదీ మధ్యాహ్నం 1 గం. త్యాగరాయ నగరునందలి రంగస్వామి అయ్యంగారు స్మారక హాలులో జరుపబడును. మొదటి రెండు స్థానములు బడయు ఉత్తమ అభ్యర్థులకు బహుమతులొసగబడును. పోటీచేయు దలచువారు వెంటనే కార్యదర్శికి తెలుపవలెను.

చెన్నరాష్ట్రీయ గ్రామోద్యోగుల సమావేశము

మద్రాసు, డిసెంబరు 22:—

చెన్నరాష్ట్రీయ గ్రామోద్యోగుల 13 వ వార్షిక సమావేశము విల్లుపురం మునిసిపలు హైస్కూలునందు యీనెల 31 వ తేదీ మధ్యాహ్నం 1 గం శ్రీ ఆర్. శ్రీనివాసఅయ్యంగారు యం. యల్. సి. గారి అధ్యక్షతను జరుగును. రినివ్యూమంత్రి గౌ. టి. ప్రకాశంపంతులుగారు సమావేశప్రారంభోత్సవము జరిపెదరు. విషయనిర్ణయసభ డిశంబరు 30 వ తేది, మధ్యాహ్నం 3 గంటలకును, స్త్రీయ సంఘపర్యవేక్షణ సభ డిశంబరు 30 ఉదయము 10 గంటలకును జరుగును. సమావేశములకు ప్రతినిధులు రమనుం 2 రూపాయలగ నిర్ణయింపబడియున్నది. గ్రామోద్యోగుల వంశపారంపర్యహక్కును తొలగించ వలెనను సూచనను ప్రభుత్వము యింకను ఆలోచించు చుండుటవలన గ్రామోద్యోగులు తమహక్కులను కాపాడుకొనుటకుగాను యెట్టిప్రయత్నములను గావింపవలెను విషయము సమావేశము నిర్ణయింపవలసియున్నది. కనుక గ్రామోద్యోగులందరు తప్పక సమావేశమునకు విచ్చేయవలెనని ఆహ్వానసంఘమువారు కోరుచున్నారు. ప్రతినిధులకు బస, భోజనము ఏర్పాట్లు ఉచితముగా చేయబడును.

మద్రాసు సంగీత సమావేశము

మదరాసు, డిసెంబరు 21:—

పై సమావేశ కార్యదర్శి యిట్లు వ్రాయుచున్నారు:—శ్యామశాస్త్రి పదముల పోటీ డిశం 26 ఉద 8 గం. తిరువ్వగళ్ పోటీ డిశం 27 ఉద 8 గం. సంగీత సమావేశ పండితులలో జరుగును. క్షేత్రజ్ఞ, పురందరదాసు పదములయు, సంగీతము వృత్తిగాగలవారియు పోటీలకు తగినంత దరఖాస్తులు రానందున పోటీలు జరుగవు.

మద్రాసు విశ్వవిద్యాలయము

శ్రీరిజిస్ట్రేషను పరీక్ష ఫలితములు రాబోవు గురువారము 23 వ తేది సాయం 3 గం. విశ్వవిద్యాలయ భవనమునను, ఆరోజు పత్రికలందును ప్రకటింపబడును.

రజకుల రాయబారము

మద్రాసు, డిశంబరు 22:—

చెన్నరాష్ట్రమునందు రజకులు తమయిబ్బందులను దెలుపుకొనుటకు మద్రాసు ప్రభుత్వమంగులకడ యీనెల 28 వ తేదీ ఉద 10 గ. రాయబారము వెళ్లెదరు.

ఋణపరిష్కారపు బిల్లు

ఈ బిల్లుపై సభలను జరిపి ఆమోదమును దెల్పుచు కొన్ని సవరణలను సూచించు నీ క్రింది ఊళ్లనుండి మాకు వార్తలు వచ్చినవి. పెదగొల్లపాలెం, పుంగనూరు, పాలకొల్లు, ఆత్రేయపురం, తెర్లాం, కాపవరం, కోలచెన్ను రాజమండ్రి, గుంటూరుజిల్లా రైతుసంఘము, చిన్నమండెం, కాకినాడ, చిత్తూరు, పోరుమామిళ్ల, జమీగొల్వేపల్లి, గోపవరం, ములగపాక, అరట్లకోట, చింతపర్రు, శంఖవరం, నూజివీడు, పేరేరు, వీరవాసరం, లక్ష్మీపురము, పుండేశ్వరపురము, ఇంకొల్లు, ఈడుపుగల్లు, ఆంధ్రరాష్ట్ర వ్యవసాయక సేవక సంఘము (బెజవాడ), మాధవరము, కర్నూలు, బిసావరం, కనుపర్రు, జాగీరుమంగలం, మొగలికుదురు, పాలకొండ, తాళ్లబురిడి, తోవేరు, చెలవడం, మండపేట, ఆవూరు, కావలి, చల్లపల్లి.

ఇంకా అనేక స్థలములనుండికూడ వార్తలు వచ్చినవి. ఈ సంబంధమైన వ్యాసము లింకను వచ్చుచున్నవి. స్థలాభావముచే ప్రకటింపజాలనందుకు మన్నింప ప్రార్థన. (ఆం. ప. సం)

రాజప్రతినిధిరాక

మదరాసులో అర్ధదినం సెలవు

మద్రాసు, డిశంబరు 21:—

వైస్రాయిగారు మదరాసునకు జనవరి 10 వ తేదీ ఉదయం హార్బరులో దిగెదరు. అటనుండి ప్రభుత్వమందిరమునకు పోయెదరు. వారువచ్చు సమయమున ఆత్రోవలో రెళ్లకు, బండ్లకు రాకపోకల ఆటంకము కలిగినచో ఉద్యోగస్థులకు యిబ్బంది కలుగునని ప్రభుత్వకార్యాలయములకు ఆనాడుదయము అర్ధదినం సెలవొసంగుటకు ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారని తెలియుచున్నది. ఈసెలవు సెగోషియలులు ఇంష్టిమెంట్సు చట్టము ప్రకారము కంపెనీలకుగూడ సెలవొసంగబడును. వైస్రాయిగారి సన్మానమునందు ఎవరు పాల్గొందురో జనవరిమాసమున ప్రభుత్వప్రకటన వెలువడునని తెలియుచున్నది.

ఉద్యోగులమార్పులు

కెప్టను డబ్ల్యు హోపరుగారు ఐ. ఎం. ఎస్. మిలిటరినుండి సివిలుసర్వీసుకి మారగనే గుంటూరు జిల్లాకలెక్టరుగా సి. జె. వర్గీసుగారిస్థానే నియమింపబడిరి.

జి. పి. కృష్ణమూర్తిగారు, అసిస్టెంటు ప్రొఫెసరు, ప్రెసిడెన్సీకాలేజిలో ఫిజిక్సు అసిసనలు ప్రొఫెసరుగ నియమింపబడిరి.

ఎ. సి. హోలెలుగారు జనవరి 3 వ తేదీనుండి జిల్లాజడ్జిగ నియమింపబడిరి.

వి. ఎస్. సుబ్బనాచార్యగారు, వ్యవసాయశాఖ అసిస్టెంటుడైరెక్టరుగ జనవరి 3 నుండి నియమింపబడిరి.

ప్రభుత్వోద్యోగులు శాసనసభ్యత్వము

ప్రభుత్వప్రకటన

మదరాసు, డిశంబరు 22:—

మదరాసు ప్రభుత్వము ప్రసరణశాఖామంత్రిగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

అ భా. రైల్వేమెన్సు ఫెడరేషను ప్రధాన కార్యదర్శి, మదరాసు అసెంబ్లీలో కార్మికస్థానములకు ఎన్నుకొనబడుటకు అర్హతగల ప్రభుత్వోద్యోగులకు ఇండియాచట్టము 79 (1) ఎ సెక్షను ప్రకారముగల అంతస్తు తొలగించుటకు చట్టము చేయవలెనని కోరుచు ప్రభుత్వమువారికి వ్రాసిరి. ఈ విషయమునందు శ్రద్ధగలవారు తమ అభిప్రాయములను లేబరుకమిషనరుకి 15-2-37 తేదీలోగా పంపవలెనని ప్రభుత్వమువారు కోరుచున్నారు. అతడు దాపైతనఅభిప్రాయములతో గూడ ప్రభుత్వమువారికంపుము.

నెల్లూరు జిల్లాబోర్డులు

రెండింటికి ఒకే ఇంజనీరు

మదరాసు, డిశంబరు 22:—

నెల్లూరు జిల్లాబోర్డులు ఉత్తరము, దక్షిణము బోర్డులని రెండుగా విభజింపబడినప్పటి నుండి ఇరువురు జిల్లాబోర్డు ఇంజనీరులు నియమింపబడుచుండిరి. ఇపుడు రెండు బోర్డులకు ఒకే ఇంజనీరుండిన చాలునని కోరబడినందున ప్రభుత్వము వారందు కంగీకరించి ఉత్తరవు చేసిరని తెలియుచున్నది.

జమీందారీ విచారణసంఘం

మదరాసు పార్లమెంటరీ ఉపసంఘము జమీందారీలను గూర్చి విచారింప నియమింపబడినది. నేడుదయము 10 గం. నుండి 12 గంటలవరకు గౌ॥ టి. ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను సమావేశ మయ్యెను. ఖుద్దు వ విచారింపవలసిన సాక్షులపేర్లను నేడు నిర్ణయించిరనియు, తిరిగి విశాఖపట్నంలో యిదివరకు ప్రకటించిన కార్యక్రమము ప్రకారము సమావేశమగుటకు నిశ్చయించిరనియు తెలియుచున్నది.

పెరియమెట్టు డివిజను కాంగ్రెసు ఎన్నికలు

పెరియమెట్టుడివిజను కాంగ్రెసుసభ ఎన్నికరాబోవు 23 వ తేదీ సాయం, 6 గం. పెరంబూరు బి రెక్రియేషనుండలి, మద్రాసు కార్మిక సంఘ భవనమున జరుగును.

స్థానికవార్తలు

పెన్నపురియందు దీపాలు వెలిగించువేళ

రేపు 23 వ తేదీ సాయం. 6-18 గం.
24 వ తేదీ సాయం. 6-18 గం.

మదరాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 23 వ తేదీ సాయంకాలము 5 గంటల నుండి 7 గంటలవరకు శ్రీ ఆర్. కన్నయ్యనాయుడుగారు - దక్షిణదేశపు సంగీతము (మురళి)

రాత్రి 8-30 గంటలనుండి 10-30 గంటలవరకు క్రిస్మస్ భగవత్కీర్తనలు - ఆంగ్ల సంగీతము.

24 వ తేదీ సాయంకాలము 5 గంటల నుండి 7 గంటలవరకు మిస్ యం. యస్. మోహనాంబాళ్ గారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

రాత్రి 9 గంటలనుండి 10 గంటలవరకు క్రిస్మస్ ప్రార్థన.

తృతీయ అఖిలభారత విద్యార్థుల సమావేశము

మద్రాసు, డిశంబరు 22:—

తృతీయ అఖిలభారత విద్యార్థుల సమావేశము రాబోవు జనవరి 1, 2, 3 వేదీలందు మద్రాసులో జరుగును. వెనుక శ్రీ సుభాషుచంద్రబోసుగారు పై సమావేశ అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. శ్రీ బోస్‌గారు ప్రస్తుతము విదేశములందుండుటవలన సమావేశమున హాజరగుటకు తనకు వీలు లేనటులవారు వర్కింగు కమిటీవారికి తెలిపిరి. వారికి బదులు, ఆహ్వానసంఘమువారు శ్రీమతి సరోజినినాయుడుగారిని అధ్యక్షురాలుగ ఎన్నుకొనియున్నారు, భారతదేశమంతటనుండి వచ్చు ప్రతినిధులకు మద్రాసు విద్యార్థులు తగురీతిని ఆహ్వానమొసగి సన్మానింపవలెనని ఆహ్వానసంఘమువారు కోరుచున్నారు.

శ్రీస్వామి శ్రద్ధానంద వార్షికము

శ్రీ స్వామి శ్రద్ధానంద వార్షికోత్సవము రేపు 23 వ తేదీ సాయం 5-30 గం. ముల్లానాహేమా వీధి 67, దక్షిణ ఇండియా ఆర్యసమాజపు హాలులో జరుపబడును. మేయరు శ్రీ జే. శివమణుగం పిళ్లగారు అధ్యక్షతవహింతురు. శ్రీయుతులు యస్. యస్. రాజగోపాలన్, యం. రామాణిక్యం, యం. పి. శివజ్ఞానం, పండిత కే జ్ఞానిగార్లు ఉపన్యసింతురు.

గౌ॥ ప్రకాశంగారు

రాయలసీమ సంచారము

మదరాసు, డిసంబరు 22:—

గౌ॥ టి. ప్రకాశంపంతులు, రినెన్యూమంత్రిగారి సంచారక్రమము సి. లైనది యిట్లు ప్రకటించబడెను:—

డిశంబరు 22 రాత్రి ఘద రాసు విడచి 23 వ తేదీ ఉదయము గుత్తిలో దిగి, కారులో తుగ్గిలి, వద్దికెర, పత్తికొండ, దేవరకొండ, కరవేములు, కొడుమూరు, గూడూరు, కర్నూలు చేరి రాత్రి ఆచట మకాం.

24 వ తేది ఉదయము కర్నూలు విడచి నంద్యాలమీదుగ కోయిలకుంట్ల, అల్లగడ్డ, చాగలమర్రి చేరి సాయంకాలము భవనాశి వంతెన ప్రారంభోత్సవము జరిపి రాత్రి చాగలమర్రిలో మకాం.

25 వ తేదీ ఉదయము 8 గంటలకు ప్రొద్దుటూరు చేరుదురు జమ్మలమడుగునకు పోయి త్రోవలో గ్రామములు చూచి 11 గంటలకు ప్రొద్దుటూరు మరలి వచ్చి భోజనానంతరం, యర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం పోయెదరు. రాత్రి పులివెందల మకాం. 26వ తేదీ ఉదయం కొన్ని కరవు గ్రామములను చూచి 12 గం. వంపల్లి చేరి భోజనానంతరం 3-30 గ. కడప చేరుదురు. సిద్ధవటం చూచి, రాత్రి బద్వేలు చేరుదురు.

27 తేదీ ఉదయం 8 గం. నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు చేరి తదుపరి ఉదయగిరి మోపాడు కనిగిరి, దర్శి, పెదిలిబోయి రాత్రి అచట నుందురు.

28 తేది ఉదయం 9 గం. కందుకూరు తదుపరి శింగరాయకొండ కావలి చేరి రాత్రినెల్లూరులో మకాం చేసి 29 ఉదయం మదరాసు చేరుదురు.

వాతావరణస్థితి

పూనా, డిశంబరు 22:—

బంగాళాఖాతము దక్షిణమున యీశాన్య వర్షవాయువు చాలా ప్రబలుచున్నది. మలబారు మద్రాసు అగ్నేయమునకొంత వర్షము కురిసెను. మెర్కారా 1.1, తిరువనంతపురము 0-2, పాంబన్ 0-3, చెన్నరాజధాని, మైసూరులందు ఆకాశము కొద్దిగా మబ్బుకమ్మియున్నది. మైసూరునందు శీతోష్ణస్థితి సామాన్యముకంటె ఎక్కువగానున్నది. మద్రాసుకు దక్షిణమున కొన్నిస్థలములలో వర్షము పడును.

(ఆ. ప్రె)

కల్యాణదుర్గం తా॥ రైతుసభ

ఋణపరిష్కారచట్టమును ఆమోదించుట

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, డిసంబరు 20:—

పై సభ 18-12 37 తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కల్యాణదుర్గము గ్రామమున శ్రీయుత కె. కోటిరెడ్డి ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతను హైస్కూలులో ప్రక్కనవుండు నాటకశాలయందు జరిగెను. అధ్యక్షులును, పరిషత్తు రామాచార్యుల వారు మొదటగువారును అనంతపురము నుండి బస్సులో 1 గంటకు కల్యాణదుర్గము చేరిరి. వారిని సభాస్థలమునకు మేళతాళములతో గొంపోయిరి. సమీపగ్రామములనుండి అయిదువందలరైతులు పరిసర గ్రామములనుండి వచ్చియుండిరి. వందేమాతరగీతముతో సభ ప్రారంభమాయెను.

తర్వాత అధ్యక్షులను కోటిరెడ్డిగారు పన్యసించుచు సుమారు 1½ గంటలకాలము రైతుల కష్టము సురించియు, ఋణభారనివారణమును గురించియును, అన్నివాగ్దానములవలె ప్రకృతిపు రాంగెను మంత్రివర్గమువారు రవలంబించుచున్న పద్ధతులగురించియును, ప్రాజెక్టులు మొదలగు నీటిసౌకర్యముల గలిగించుటకు కాంగ్రెసువారు చూపుచున్న శ్రద్ధయు మొదలగు విషయములను గురించి వివరముగ ఆ దరిశిరి తెలియునట్లు చెప్పిరి. వారు మరుదినము అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీమీటింగునకు వెళ్లవలసియుండుటచే శ్రీమాన్ రామాచార్యులవారిని అధ్యక్షులుగా నుండగోరి తాము అనంతపురము మీదుగా మద్రాసుకు వెళ్లిరి.

పిమ్మట రామాచార్యులుగారు మాట్లాడుచు భారతదేశపు పూర్వపు ఔన్నత్యమును ప్రకృతిపు ఆర్థికదుస్థితిని వర్ణించి తన్నివారణకై కాంగ్రెసువారి కృషియు, పూర్ణస్వాతంత్ర్యమునకై వారు పడినకష్టములును, నేడు రాష్ట్రీయ ప్రభుత్వములు పక్షపరచుకొని రైతుశ్రేయమునకై, మద్యనిషేధము వలనను, ఋణపరిష్కార చట్టమువలనను ఖద్దరు అస్పృశ్యతా ప్రచారముల విషయమున చేయుచున్న కార్యములవల్లను వారు చేయు కృషిని శ్లాఘించుచు విపులముగ ముచ్చటించిరి. మద్యనివారణమునకు పనుల గల్పించుటయు గుత్తల తగ్గింపులుకూడ గమనింపదగినవని చెప్పిరి.

కె. రామకృష్ణమాచార్యులవారును, చల్ల నరసింహులుగారును కల్యాణదుర్గము తాలూకా పరిస్థితుల గురించి విశదముగ నుపన్యసించిరి.

ఈ క్రింది ముఖ్యతీర్మానము లామోదించిన తర్వాత సాయంకాలం ఆరు గంటలకు సభ ముగిసెను.

తీర్మానములు

1. రాజధానియంతకును మిక్కిలి దరిద్రముగ నున్నట్టి అనంతపురముమండలమున రాబోవు సంవత్సరమున మద్యనిషేధము నమలునందుంచి క్షామపీడితులను ఈ జిల్లాప్రజలకు ప్రభుత్వము వారు సాయపడవలెను.

2. రైతుఋణవిముక్తి కార్యక్రమము కొనసాగుటకు అనంతపురము, కల్యాణదుర్గం తాలూకాల కొక భూమితనఖాబ్యాంకును స్థాపించవలెను.

3. తాలూకా రైతుల సౌకర్యమునకు కల్యాణదుర్గమున నొక పశువైద్యశాలను స్థాపింపవలెను.

4. ఈ తాలూకాలోని వ్యవసాయమునకు తగు నీటివసతి గల్పించుటకు ప్రభుత్వమువారు వెంటనే పరశురాంపురం, చేరూరుగ్రామములవద్ద హగరీనదికి ఆనకట్టకట్టుటయు, భైరవుని తిప్పవద్ద ఆనకట్ట నిర్మించుటయు అత్యవసరము.

5. పశకాలమునకు వర్షము లేనందున ఫ్యామిన్ పనులు ప్రారంభించుట, శిస్తుల రెమిషన్ యిచ్చుట మొదలగు సహాయములు చేయవలయును.

6. రైతు ఋణభారానివృత్తి చట్టమును అభినందించుచు అందు వృత్తిపన్ను విషయమైన సవరణ అవసరము.

7. ప్రయాణ సౌకర్యమునకుగాను కాలవపల్లి వద్ద పినాకినీ నదికి వంతెన కట్టించవలెను.

8. ఆంధ్రము మాతృభాష గల ప్రాంతములెల్ల నొకటిగ చేర్చి, పరిపాలనాసౌకర్యమునకు త్రిబాగ ఒడంబడికను అనుసరించి ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు మదరాసు ప్రభుత్వము వారు వెంటనే చర్యతీసికొనవలెను.

(ఒక్కరు తప్ప తక్కినవారందరు ఆమోదించిరి)

9. దేశస్వాతంత్ర్య సంపాదనాదీక్షలో పని చేయుచున్న కాంగ్రెసు మంత్రివర్గమునకు చిక్కులు కలిగించు సామ్యవాద ప్రచారము విరమించి వారికి సహాయపడి, స్వాతంత్ర్య సంపాదనానంతరం యిష్టమైన ప్రభుత్వపద్ధతి నవలంబింపవచ్చు వని సామ్యవాదులకు హెచ్చరించవలెను.

"నీటిఇబ్బందులు, క్షామ సూచనలు"

"ఇవితప్ప ఇంకేమియు గానరావు"

గౌ॥ యాకూబ్ హసన్‌గారి కడపబల్లారిజిల్లాల పర్యటనము

(స్వకీయ విలేఖరి)

పొద్దుటూరు, డిసంబరు 19:—

మద్రాసుప్రభుత్వపు అభివృద్ధిశాఖామాత్యులగు గౌ॥ యాకూబ్ హసేన్‌గారి కడపజిల్లా పర్యటనమందు కొంతమార్పు కలిగినందున నిన్నటి దినము 2 గంటలకు మధ్యాహ్నము ఇచ్చటికి రావలసియుండెడు కాని వారు అనంతపురం జిల్లా సత్తిగ్రామము వదిలివచ్చుచో మార్గమధ్యమున రస్తాలు బాగులేనందున 5 గంటలవరకు రాజాలరైరి. ఇచ్చటినుండి తాలూకాకాంగ్రెసుకమిటీ యధ్యక్షులగు శ్రీ. జి. కృష్ణమూర్తిగారు మంత్రిగారిని కొండాపురంగ్రామమువద్ద కలుసుకొని రోడ్లవిషయము పైలగుస్థితివిషయము తెలియజేసిరి. సుంట్లూరు, ముద్దనూరు, యర్రగుంట్ల గ్రామములందలి రైతులు ఆహ్వానపత్రములు సమర్పించి, వారికష్టములను వివరించిరి. వారిందరికి మంత్రిగారు సమాధానమిచ్చుచు "అందరును హిందూమహమ్మదీయభేదము లేకుండ కాంగ్రెసు పక్షులై స్వతంత్రపోరాటమునకు తోడ్పడు. అచిరకాలములో మీయిక్కట్టులు తొలగగలవని" యుద్బోధించిరి.

పొద్దుటూరు

ఇచ్చటికి పరిగ 5 గంటలకు గౌ॥ యాకూబ్ హుసేన్‌గారును, వారిసెక్రటరి శ్రీ కె. ఆర్. కరంతుగారును విజయముచేసిరి. గ్రామము పెద్దగ వినిపద్ద మహమ్మదీయసోదరులనేకులువారు వచ్చినవారంటనే పుష్పమాలలతో నలంకరించిరి. ముహల్లాక్ పురప్రముఖులగు జనాబ్, పుప్పలూరు పీరాంసాహెబ్‌గారును, జమాలుద్దీన్ సాహెబ్‌గారును, యం. ఎస్. ఖాదర్ మెహిద్దిన్ సాహెబ్‌గారును, ఖాశిం సాహెబ్‌గారును ముసాఫర్ ఖంగళాకు తీసికొనివెళ్లి విందు గావించిరి అచ్చటనే శ్రీ॥ వి. వసంతరావుగారు "టీ" పార్టీ యేర్పాటు జేసియుండిరి. వెంటనే మంత్రిగారు జుమ్మామసీదుకువెళ్లి పౌరులతోడ సమాజుగావించిరి. మసీదునందు జనులయాతిథ్యమునుకూడ స్వీకరించిరి.

మంత్రిగారు సమాజుకుగాను వెళ్లియున్న సమయమందు వారి సెక్రటరీగారు శ్రీ॥ కరంతుగారు పౌరసభ కరుదెంచి యుపన్యసించిరి. "నేనును మంత్రిగారును 8-దినములుగా దత్తమండలము లందు పంచరించుచున్నాము. యెచ్చట చూచినను నీటియిబ్బందులు క్షామసూచనలు దప్ప మరేమియు కానరావు. ఈ మండలమందలి దుర్భరదారిద్ర్యమును తొలగించుటకై తుంగభద్రాప్రాజక్టువిషయమై వివరములు, స్థళనిర్ణయమునకై మేము బల్లారిజిల్లాకు వెళ్లియుంటిమి. దీనిని సాధ్యమగునంత త్వరగా నెరవేర్పగలము. ప్రభుత్వవారితరపరకు నీటిపారుదల విషయమై యీజిల్లాలకు ఎక్కువసహాయము జేయలేము. అనేక చెరువులు కృష్ణదేవరాయల కాలము నప్పటినుండియు నున్నట్లు తెలియుచున్నది. వాటికి రిపేరులు లేక ఒక్క నీటిబిందువైనను వాటియందు నిలువుట లేదు. ఇకపైన ఆచెరువులను రిపేరు చేయించి ప్రజలకు తగు నీటిసౌకర్యములు చేయనున్నా"మని "జెప్పిరి.

గౌ॥ యాకూబుహసేన్‌గారి ఉపన్యాసం

ఇంతలో మంత్రిగారును సమాజునుండి సభకు విజయముచేసి రైతులపక్షమునను కాంగ్రెసు కమిటీవారి పక్షమునను వినతిపత్రముల నంగీకరించిరి. శ్రీ॥ ఆర్కాటు పరశురామరావుగారు, సభ కూడియుండిన స్థలమును దర్మాత్మునకు-శ్రీ॥ దండికేశవు లుచితముగా కాంగ్రెసు కార్యాలయమునకై దానము చేసెననియు, నిరంతరము కాంగ్రెసుపతాకము ఎగురుచుండుటకై శ్రీ॥ రాజారంగనాథ మొకదిమ్మెను గట్టించెననియు తెలియజేసిరి. మంత్రిగారు వారిరువురును పుష్పమాలలచే గౌరవించిరి. తర్వాత శ్రీ॥ పరశురామరావుగారు మంత్రిగారిని కాంగ్రెసు పతాకము దిమ్మెపై ప్రతిష్ఠించుటకుముందు ప్రజలనుద్దేశించి యుపన్యసించిరి. మీరునాకొనరించిన సత్కారమునకు నే నెంతయు కృతజ్ఞుడను. నేను 8 గంటలాలస్యముగా వచ్చినందుకు క్షమాపణగోరుచున్నాను. ఆలస్యముగా వచ్చుటకు కడపజిల్లాయందలి పాడు రస్తాలే కారణముగాని వాలోపము లేదు. ఇచ్చటి హిందూమహమ్మదీయులత్యుత్సాహముతో తమ మనీరులందును, కన్యకాపరమేశ్వరి యాలయమందు నన్ను గౌరవించియున్నారు. ఇది యంతయు కాంగ్రెసుకు జెందినదిగాని వ్యక్తిపరమైనది గాదని నేను నమ్ముచున్నాను. కాంగ్రెసు మంత్రులు వారివారి శాఖలను నిర్వహించుచుండగా, నా శాఖపనియే గాక హిందు మహమ్మదీయుల సఖ్యమునకై నేను పాటుపడవలసియున్నది. తొలుదొల్త యియ్యది కష్టముగా నున్నను, యిప్పుడు నా పర్యటనలో స్వరాజ్య సంపాదనకై యెట్టి మతభేదములు కానరాలేదు. ఈ భేదములు కొంత కాలములో నశింపగలవు. విద్యాభివృద్ధియు కాంగ్రెసు ప్రచారములు మాత్రము అవసరము. అల్పసంఖ్యాకుల సమస్య కాంగ్రెసుద్వారానే పరిష్కారము గావలయును. ప్రజలందరూ యిప్పుడిప్పుడే యీ విషయమును గ్రహించుచున్నారు. మీ మీ విజ్ఞాపనలయందనేక విషయములు కోరియున్నారు. వీటి నన్నింటిని కడుశ్రద్ధతో విచారించి సాధ్యమగునన్ని కార్యములను జేయగలము. ఇప్పుడే నేలం జిల్లాలో మద్యపాననిషేధము ప్రవేశపెట్టియున్నాము. దానివలన ప్రభుత్వానకు ద్రవ్యలోపమేర్పడినదిగాని, ప్రజల కత్యంతోపయుక్తముగా నున్నది. ఇక ఋణపరిష్కార చట్టము రాబోవుచున్నది. మేము చేయబోవుపనులన్నియు మీ విశ్వాసము చూరగొనుటకే గాక మీకు కడుపునింపి ఆహారము, ఒంటినిండ వస్త్రము గలుగజేయవలయుననియే. శ్రీయుత పరశురామరావుగారు కాంగ్రెసుపతాకమును ప్రతిష్ఠింపగోరియున్నారు. ఈ యుత్తరము అర్థహీనమైనదిగాదు. వివిధరాజ్యములవారు, వారివారి పతాకములకై ప్రాణమును అర్థమును గోల్పోయియున్నారు. పతాకము ఆయాజాతియొక్క స్వేచ్ఛాచిహ్నము. ప్రాణమునైనను వదలవచ్చునుగాని, జాతీయచిహ్నమగు కవమానము గల్గింపరాదు. పతాకమును జూచినప్పుడెల్లను మన మనస్సులో నొకనూతనోత్సాహము స్వాతంత్ర్యమునకై పురికొల్పును. దీనిని భవనములపైనను దిమ్మెలపైనను ప్రతిష్ఠించుటకాదు. మనము మన హృదయాంతరాళమునందుప్రతిష్ఠించి స్వాతంత్ర్య పోరాటము సాగింపవలయును. ఇతరజాతుల స్వాతంత్ర్య సంగ్రామమునకును, మనస్వాతంత్ర్య సంగ్రామమునకును చాలాభేదమున్నది. అయ్యది, ఆయుధములతోడను, దౌర్జన్యముతోడను కూడుకొన్నది. మనది అహింసాసత్యాగ్రహములతో కూడుకొన్నది. హిందూదేశస్వాతంత్ర్యసంపాదన విషయమై వ్రాయునప్పుడు చరిత్రకారులు, మానవవధ లేకుండా నెత్తురు చిలుకకుండా భారతీయ

12 వ పేజి చూడుము



కాలరుపిన్నులు

మిక్కిలి శ్రేష్ఠమయినవి

క్రిమెంట్సు కాలరుపిన్నులు ప్రతివిషయములోను సాటిలేనివి. అవి శుభ్రముగానుండి యెంతో ఆకర్షణీయముగా నుండును. ఎటువంటి ఋతువులోగూడ కాంతిమాయవు. అనేకరకములు కలవు. అన్నియు 14 క్యారటు రోల్డుగోల్డు ప్లేటెడ్ కలవి.

KREMENTZ

నాణ్యమైన భూషణము ఎల్లకాలము గ్యారంటీ యివ్వబడును.

క్రిమెంట్సు కఫ్‌లింకులు, గుండీలు, రిస్టువాచీగొలుసులు కలవు.

మూలవ్యాధి, రక్తసంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘనివారిణి.

ప్రపంచమందలి అన్నివైద్యశాలలలో వాడబడుచున్నది.

HADENSA

హడెన్సా

నమ్మకమైన కొందరి వైద్యప్రముఖుల అభిప్రాయములు.

1. జర్మన్ డాక్టర్, హార్బర్టు బర్జర్:—11 మంది రోగులకు మీ హడెన్సా వాడగా మంచి గుణమిచ్చినదని నాస్వానుభవము మీద తెలుపుచున్నాను.

2. డాక్టర్ హెచ్. రోజెన్‌బుష్, మునిక్:—రక్తసంబంధమైన జబ్బులకు మీహడెన్సా బాగుగా పనిచేసినది. ఇంత అమోఘముగా గుణమివ్వగల చికిత్స మరియొకటి నాకు కనబడలేదు.

3. డాక్టర్ రూడల్ఫు, పోలండ్:—మీ హడెన్సా యిప్పటి మందు లన్నిటిలోనికి శ్రేష్ఠమయినది. దాని శీఘ్రగుణమునకు అత్యద్భుత మొందితిని.

DOCTORS TREAT Piles THIS EFFECTIVE WAY

నెత్తురుపడుట ఆపును. మూలవ్యాధిని కుదుర్చును.

పెక్కు వైద్యశాలలలో వాడబడుచున్నది. ప్రటిచోటను దొరకును.

ఇండియా, బర్మా, సీలోన్, ఏడెన్, ఫ్రెంచి అండ్ పోర్చుగీస్ యిండియాలకు సోల్ యేజంటు.

వి. యం. జాని, పో. బా. 2168, బొంబాయి.



అఖిల జాతుల స్త్రీలు తమ యిండ్లలో టెలిఫోన్ కావలెనని యడుగుచున్నారు.

** ** **

"సుశీలను రమ్మనమని కబురుచెయ్యి"

"అట్లాగే తప్పకుండా చేసేదాన్ని. ఎవరినైనా మనిషిని పంపించినప్పటికీ, వాడు సకాలంలో అక్కడికి చేరలేనంతదూరంలో ఆమె వుంటున్నది."

"ఇప్పుడు ఆమె తన యింట్లో టెలిఫోన్ పెట్టించుకుంటున్నది. ఇక యెంతో అనుకూలంగా వుంటుంది. మనిషిని పంపటానికి అవసరము వుండదు. చీటికిమాటికి ఆమెను యిక్కడికి రప్పించడం అగత్యం వుండదు."

"అవును. నీవు చెప్పింది నిజమే. ఇప్పుడు ఖర్చుగూడ అంత లెఖ్ఖలోది కాదు. గవర్నమెంటువారు టెలిఫోన్ చార్జీలను యిప్పుడు తగ్గించారు. శాశ్వతంగా టెలిఫోన్ పెట్టుకోటానికి నెలకు రు 16/-లు మాత్రం ఖర్చవుతుంది. దాని వల్ల మనకు యెంతో డబ్బు మిగులుతుంది. ముగ్గురు నలుగురు నౌకర్లను పెట్టుకో నక్కరలేకుండా పోతుంది. మనం బజారులో యేదైనా కొనుక్కోవాలన్నా మనిషిని పంప నవసరం లేదు. ఇక్కడనుంచి దుకాణదారుకు టెలిఫోన్ చేస్తే చాలు. నిమిషంలో మనకు కావలసినవస్తువులు యింట్లో వచ్చిపడతవి."

"నిజమే. ఎంతో వీలుగా వుంటుంది. మావారు ఆఫీసుకు పోయినప్పుడు, నేను టెలిఫోన్ మీదనే పొద్దుపుచ్చుతాను. ఒక్కొకప్పుడు నీతో మాట్లాడుతుంటాను. ఒక్కొకసారి చంద్రకాంతను పిలుస్తుంటాను. కొన్నికొన్నివేళల్లో ఆఫీసువందున్న మావారిని పిలిచి టెలిఫోన్‌ద్వారా మాట్లాడుతుంటాను. ఈ సౌకర్యాలన్నీ కొద్దిఖర్చుకే లభిస్తున్నవి."

"ఇంకెందుకు? నేను ఒక్కమాట చెపుతా విను. నా బంధువులు, స్నేహితులు, వగైరా యావన్మందిగూడ వాళ్ల యిళ్లలో టెలిఫోన్ పెట్టించేవరకు నేను నిద్రపోను. ఇవ్వాళనుంచే మొదలుపెడదాం. మనకు కావలసినప్పుడెల్లా అందరం గూడ టెలిఫోన్‌ద్వారానైనా కలుసుకొని మాట్లాడుకుంటూవుందాం."

** ** **

టెలిఫోన్ కనెక్షనుకు కనీసపు ఖర్చు—

నెలకు రు 16 లు మొదలు రు 18 ల వరకు
సంవత్సరమునకు రు 168 లు ,, రు 192 ల వరకు

కనీసపు కాలపరిమితి 2½ మొదలు 3½ మాసములు—

అమర్చుట కగు చార్జీలు రు 10 లు



Indian Posts & Telegraphs Department.

నేషనల్ యిన్సూరెన్సు కంపెని లిమిటెడ్.,

